

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

2-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 2 పేజీలు: 10+4 వెల: 6.50


వ్యవసాయానికి
రూ.1.27 లక్షల కోట్లు 5లో

58 నిమిషాల్లోనే ప్రసంగం
ముగించిన నిర్మలమ్మ

సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం మధ్యంతర బడ్జెట్‌ను పార్లమెంటుకు సమర్పించారు. ఈ పద్దులు స్వల్ప కాలానికే పరిమితమైనా రక్షణ శాఖకు భారీగా రూ. 6.2 లక్షల కోట్లు కేటాయించడం విశేషం. సామాన్యులకు ఊరటనిస్తూ పన్ను మినహాయింపును రూ. 7 లక్షలకు పెంచడం మరో విశేషం. వికసిత భారత్‌కు మూల స్తంభాలైన పేదలు, యువత, మహిళలకు కొత్త స్ఫూర్తినిచ్చే పలు పథకలను కూడా నిర్మలాసీతారామన్ ప్రతిపాదించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించడానికి ఇది బాటలు వేస్తుందని చెప్పవచ్చు.



## వికసిత్ భారత్‌కు స్ఫూర్తి!

### ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశాభివృద్ధి కొనసాగింపు కోసం ఈ బడ్జెట్ మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. వికసిత్‌భారత్‌కు మూలస్తంభాలైన పేదలు,యువత మహిళలు, అన్నదాతల సాధికారతకు ఈ బడ్జెట్ కృషిచేస్తుందని, >>2

# సంక్షేమ.. వికాస పద్దు

## లోక్‌సభలో 2024 మధ్యంతర బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్



లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఆర్థిక మంత్రి నిర్మలమ్మ. చిత్రంలో ప్రధాని మోడీ. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్, అమిత్‌షా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** సార్వత్రిక ఎన్నికలకు ముందు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 47.65 లక్షలకోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను పార్లమెంటులోప్రవేశపెట్టారు. రాబడులు, వ్యయాలరూపంలో కూడా సమతుల్యతను పాటించిన >>2

- మొత్తం ఓటాన్ అకౌంట్ : రూ. 47,65 లక్షల కోట్లు
- కేంద్రానికి ఆదాయం రూ. 30,80 లక్షల కోట్లు
- యువత కోసం లక్ష కోట్ల కార్పస్ ఫండ్
- కార్పొరేట్ పన్ను 30 నుంచి 22 శాతానికి తగ్గింపు
- ప్రత్యక్ష, పరోక్ష పన్ను విధానంలో మార్పులు లేవు
- పిల్లల ఆరోగ్య రక్షణకు 'ఇంద్రధనస్సు'
- వందేభారత్, నమో భారత్‌తో రైల్వే బలోపేతం
- బియ్యం ధరల నియంత్రణకు చర్యలు
- 2030 నాటికి 5 లక్షలకోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థ

### ఏశాఖకు ఎంత?

- రక్షణరంగం: 6.2 లక్షల కోట్లు
- ఉపరితల రవాణా, జాతీయ రహదారులు: రూ.2.78 లక్షల కోట్లు
- రైల్వేలకు: రూ.2.55 లక్షల కోట్లు
- వినియోగదారుల వ్యవహారాలు ఆహారం ప్రజాపంపిణీ వ్యవస్థలు: రూ.2.13 లక్షల కోట్లు
- హోంశాఖ: రూ.2.03 లక్షలకోట్లు
- గ్రామీణాభివృద్ధి: రూ.1.77 లక్షల కోట్లు
- రసాయనాలు, ఎరువులు: రూ.1.68 లక్షల కోట్లు
- కమ్యూనికేషన్లు: రూ.1.37 లక్షలకోట్లు
- వ్యవసాయం రైతు సంక్షేమం: రూ.1.27 లక్షలకోట్లు
- గ్రామీణ ఉపాధి హామీ: రూ.86 వేలకోట్లు
- ఆయుష్మాన్‌భారత్: రూ.7500 కోట్లు
- పారిశ్రామికప్రోత్సాహకాలకు: రూ.6200 కోట్లు
- సెమీకండక్టర్స్, డిస్‌ప్లే ఎకో వ్యవస్థల తయారీకి: రూ.6903 కోట్లు
- సోలార్ విద్యుత్‌గ్రిడ్: రూ.8500 కోట్లు
- గ్రీన్ హైడ్రోజెన్ మిషన్: రూ.600 కోట్లు

పన్ను మినహాయింపు
## రూ. 7 లక్షలు

### ఆదాయపన్ను శ్లాబు యధాతథం

### పన్ను చెల్లింపులు మరింత సులభతరం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన కొత్త బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితిని భారీగా పెంచారు. గతంలో 2.50 లక్షలవరకూ పన్ను మినహాయింపు ఉండేది. ఇపుడు ఏడులక్షలవరకూ పన్ను మినహాయింపును చూపిస్తున్నారు. గతంలో 2.50 లక్షలనుంచి ఐదు లక్షలవరకూ ఐదు శాతం, ఐదు లక్షలనుంచి పదిలక్షలవరకూ 20శాతం, పదిలక్షలు ఆపైన ఉన్న మొత్తం 30శాతం వరకూ >>2



బడ్జెట్ సమర్పణకు ముందు రాష్ట్రపతి భవన్‌లో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు మిఠాయి తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము

వచ్చే ఐదేళ్లలో మరింత ప్రగతి: నిర్మలాసీతారామన్ 5లో



# తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధికి భారీ కేటాయింపులు

### తెలంగాణకు రూ.5071 కోట్లు

### ఎపికి రూ. 9138 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధికి భారీగా కేటాయింపులు జరిపింది. గురువారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో రైల్వే అభివృద్ధి పనులకు గాను తెలంగాణకు రూ.5071, ఏపీకి రూ.9138 కోట్లు కేటాయించారు. ఈ మేరకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రైల్వేపై తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయన్నారు. రాష్ట్రంలో విద్యుదీకరణ పనులు వంద శాతం పూర్తయ్యాయన్నారు. గత పదేళ్లలో వివిధ చోట్ల 414 పై ఓవర్లు, అండర్ పాజేజ్‌లు నిర్మించినట్లు వెల్లడించారు. గతంలో ప్రధాన నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ పనులు వేగంగా జరుగుతున్నాయనీ, ఆ పనులు వివిధ దశల్లో ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో 2099 14లో ఏటా 70 కి.మీ.ల ట్రాక్ మాత్రమే వేయడం జరిగిందనీ, కానీ ప్రస్తుతం ప్రతీ సంవత్సరం 142 కి.మీ.ల మేర రైల్వే ట్రాక్‌ను వేయడం జరుగుతోందన్నారు. గత పదేళ్లలో 414 ఆర్వోబీలు, ఆర్యూబీలు నిర్మించామనీ తెలిపారు. కాగా ఏపీలో రైల్వే అభివృద్ధి పనులకు రూ.9138 కోట్లు కేటాయించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. బీజేపీ అధికారంలోకి రాకముందు 2009 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీలో రైల్వే అభివృద్ధికి కేవలం రూ.886 కోట్ల నిధులు మాత్రమే ఇవ్వగా, ప్రస్తుత బడ్జెట్‌లో ఒక్క ఏపీకే రూ.9138 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఆంధ్రాలో ఏడాదికి 240 కి.మీ.ల మేర నూతన ట్రాక్ పనులు జరుగుతున్నాయనీ, 98 శాతం లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయినట్లు చెప్పారు. విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటుకు 53 ఎకరాల భూమిని కేటాయించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఇప్పటికే అడిగామన్నారు. అయితే, ఆ భూమిని ప్రభుత్వం ఇంకా అప్పగించలేదనీ, జోన్ ఏర్పాటుకు డీపీఆర్ సిద్ధమైందనీ, భూమి ఇస్తే పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.



గురువారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశానికి హాజరైన కృష్ణా యాజమాన్య బోర్డు అధికారులు

## కెఆర్ఎంబికి శ్రీశైలం
# ఎన్ఎస్‌పి అప్పగింత

### ఒప్పుకున్న ఎపి, తెలంగాణ

### నిర్వహణ నియమావళి బాధ్యత త్రిసభ్యకమిటికి

### బోర్డు నిర్వహణ కోసం 40:45శాతం సిబ్బంది కేటాయింపు

**హైదరాబాద్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నిర్వహణ బాధ్యతను కెఆర్ఎంబికి అప్పగించడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అంగీకరించాయి. గురువారం హైదరాబాద్‌లో కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం జరిగింది. కేంద్ర జలవనరుల శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో జనవరి 17న జరిగిన సమావేశంకు కొనసాగింపుగా ఈ సమావేశం జరిగింది. నీటి వాటాలను పంపకం కోసం త్రిసభ్య కమిటిని ఏర్పాటు చేయబోతున్నారు. నీటి కేటాయింపులపై >>2

# ఇన్‌చార్జిల మార్పుపై ఇంకా కసరత్తు

## మైలవరం నుంచి తలశిల రంగంలోకి

## ఆరో జాబితాలోనూ కీలక మార్పులు




**విజయవాడ ఫిబ్రవరి1,ప్రభాతవార్త ప్రతినిధి :** వైఎస్సార్సీ అభ్యర్థుల ఎంపిక అంశంపై సిఎం జగన్ అత్యంత చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆయన కీలక సంస్థలతో పాటు,తాను వ్యక్తిగత యంత్రాంగంతో చేయించిన సర్వేనివేదికలను అనుసరించి నిర్ణయం తీసుకుంటున్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జీలను మార్చిన ప్రాంతాలతో సీఎంవో, కొన్ని సంస్థలద్వారా నేరుగా ప్రజల నుంచి నూతన అభ్యర్థులను గురించి ఆరా తీస్తున్నారంటున్నారు. ఈ క్రమంలో వైఎస్సార్సీ అధిష్టానం ఏడుగురిపేర్లతో అయిదవ జాబితాను నిన్న రాత్రి ప్రకటించింది ఈ జాబితాలో మూడు అసెంబ్లీ నాలుగు లోక్‌సభ నియోజకర్గాలున్నారు.. ఇప్పటికే ప్రకటించిన రెండు స్థానాల్లో ప్రజాభిప్రాయంను అనుసరించి మార్పులు చేసారు. ఇప్పటికే ప్రకటించిన అరకు ఇన్‌ఛార్జ్ గొట్టేటి మాధవిని తొలగించి. ఆమె స్థానంలో రేగం మత్స్యలింగానికి బాధ్యతలు అప్పగించారు. సత్యవేడులోనూ మరోసారి మార్పు జరిగింది. మూడో జాబితాలో సత్యవేడు ఇన్‌ఛార్జ్‌గా అపాయింటైన ఎంపి గురుమూర్తిని తిరిగి తిరుపతి పార్లమెంట్ స్థానానికి పంపారు. దాంతో సత్యవేడు కొత్త ఇన్‌ఛార్జ్‌గా నూకతోటి రాజేష్‌ను ప్రకటించారు. అవనిగడ్డ సిట్టింగ్ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుకు మచిలీపట్నం పార్లమెంట్ బాధ్యతలు అప్పగించడంతో అక్కడ కొత్త ఇన్‌ఛార్జ్‌గా సింహాద్రి చంద్రశేఖర్‌రావును నియమించారు. ఇక నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా నెల్లూరు సిటీ సిట్టింగ్ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్‌ను, కాకినాడ ఎంపీ అభ్యర్థిగా చలమలశెట్టి సునీల్‌ను ప్రకటించింది. వైఎస్సార్సీ ఇప్పటి వరకు 74 మందిని ప్రకటించింది వైఎస్సార్సీ తొలి జాబితాలో 11 మందిని, రెండో జాబితాలో 27 మందిని, మూడో జాబితాలో 21 మందిని, నాలుగో జాబితాలో 8మందిని, ఐదో జాబితాలో ఏడుగురు ఇన్‌ఛార్జ్‌లను మార్చింది.

ఆరో జాబితాలోనూ భారీగా మార్పులు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రకటించిన ఇన్‌ఛార్జ్‌ల్లో కొందరిని మార్చుతారని ప్రచారం జరుగుతోంది. కాకినాడ, అమలాపురం ఎంపీ అభ్యర్థులపై సస్పెన్స్ వీడటం లేదు. గుంటూరు బాపట్ల ఎంపీ అభ్య >>2

# సలహాదారులపై ఖర్చు రూ. 680 కోట్లు

## వైఎస్సార్సీ పాలనలో ప్రజాధనం సలహాదారుల పాలు: నాదెండ్ల



**అమరావతి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ప్రభుత్వం సలహాదారులకు పెట్టిన ఖర్చు అక్షరాలా రూ.690 కోట్లు అని, ఇందులో ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కోసం పెట్టిన ఖర్చే రూ.140 కోట్లు అరి జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఇంత భారీగా ప్రజాధనాన్ని వెచ్చించి ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వ సలహదారులు ఈ ప్రభుత్వానికి ఇచ్చిన సలహాలు ఏంటో? ఆ సలహాలు వల్ల తీసుకున్న నిర్ణయాలు, వాటి వల్ల అందిన అభివృద్ధి ఫలాలు, అసలు ఎవరికి ఎంత మొత్తం ఖర్చు చేశారో ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో సమాధానం చెప్పాలని మనోహర్ డిమాండ్ చేశారు.

సుమారుగా 89 మంది సలహాదారులు ఉన్నారని, ఇసిఎంకు తన ప్రభుత్వంలో సలహాదారులు ఎంత మంది ఉన్నారో, వారి పేర్లేమిటో సిఎంకు కూడ తెలియదన్నారు. అసలు ఈ సలహాదారుల వివరాలను ప్రభుత్వం అత్యంత రహస్యంగా ఎందుకు ఉంచుతుందో కూడ బయటపెట్టాలని ఆయన కోరారు. గురువారం ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయంలో మనోహర్ మీడియాతో మాట్లాడారు. ఇబ్బడి ముబ్బడిగా, ఏ అర్హత లేకున్నా, వైకాపా ప్రభుత్వం నియమించిన సలహాదారుల విషయంలో ప్రభుత్వం మొదట్లోనే కేసును ఎదుర్కొందని అన్నారు. సలహాదారుల సంఖ్య చూసి జిల్లా కలెక్టర్లకు కూడా సలహదారులను నియమిస్తారేమో అని గౌరవ హైకోర్టు ఆశ్చర్యపో >>2

### సీతానగరం శిరోముండనం కేసులో

## క్వాష్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి1, ప్రభాతవార్తప్రతినిధి:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం పిఎస్ పరిధిలోని శిరోముండనం కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఉన్నత న్యాయస్థానం తీర్పును గురువారం వెలువరించింది. గతంలో విచారణపై ఇచ్చినస్టేను ఎత్తివేసింది. ఇసుక రవాణాను అడ్డుకున్నాడంటూ ప్రసాద్ అనే వ్యక్తికి ప్రత్యర్థులు శిరోముండనం చేసారు. నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసారు. దీనిపై నిందితులు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు. ఆరోపణ నిరాధరమైనందున కేసునుకొట్టివేయాలని కోరారు. కేసు విచారణను చేపట్టిన ఉన్నత న్యాయస్థానం శిరోముండనం ఫిర్యాదును తీవ్రంగానే పరిగణించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. కేసును కొట్టివేయడం సాధ్యం కాదని తెల్చిచెప్పింది, విచారణ జరుగవలసివుందని స్పష్టం చేసింది. నిందితులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసింది. గతంలో విచారణపై ఇచ్చిన స్టేను ఎత్తివేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.



గురువారం న్యూఢిల్లీలో బడ్జెట్ ప్రతులను పార్లమెంటుకు తరలిస్తున్న సిబ్బంది





గురువారం వర్షంలోనే పార్లమెంటుకు చేరుకున్న నిర్మలాసీతారామన్‌కు గొడుగు పడుతున్న సిబ్బంది



వర్షంలోనే పార్లమెంటు వద్ద పహారా కాస్తున్న భద్రతాదళాలు

# సంక్షేమ వికాస పద్దు

>> ఆర్థిక మంత్రి మూలధన వ్యయం మాత్రం 11.11 లక్షలకోట్లకు పెంచారు. గత బడ్జెట్‌లలో 7.5 లక్షలుమాత్రమే ఉన్న మూలధన వ్యయాన్ని ఈసారి 11.11 లక్షలకోట్లకు పెంచారు. అంటే స్థూల దేశీయోతనపత్తిలో 3.4శాతంగా కేటాయింపులు జరిపారు. మౌలికవనరుల వృద్ధి కారణంగా నిరుద్యోగం తగ్గుతుందన్న బలమైన విశ్వాసం ఆర్థిక మంత్రి వ్యక్తంచేసారు. అదేవిధంగా ఆర్థికలోటును 5.1శాతంగా ఉందని,. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లోటు 4.5శాతానికి తీసుకురావాలన్న ధృఢసంకల్పంతో పనిచేస్తున్నట్లుమంత్రి చెప్పారు. ప్రస్తుత సంవత్సరంలో ఆర్థికలోటు స్థూల దేశీయోత్పత్తిలో 5.8శాతంగా ఉంది. ఆర్థికరంగంలో తెచ్చిన సంస్కరణలు వృద్ధికారకం అవుతాయని మంత్రి తన బడ్జెట్‌ప్రసంగంలో పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లపాటు అనుకోనివిధంగా అభివృద్ధి సాధ్యం అవుతుందని, భారత్‌కు ఇవి సువర్ణ క్షణాలని పేర్కొన్న మంత్రి భావితరం సంస్కరణలన్నింటినీ రాష్ట్రప్రభుత్వాలను సంప్రదించి చేస్తామన్నారు. భారత్ వాస్తవ జీడీపీ వృద్ధిపరంగాచూస్తే 2024-25లో ఏడుశాతానికి చేరుతుందని 2030నాటికి భారత్ ఏడుశాతం వృద్ధిని అధిగమిస్తుందని, ఆర్థికవ్యవస్థ ఐదులక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థగా మారగలదని ఆమె ధీమా వ్యక్తంచేసారు. ఇక కార్పొరేట్‌రంగానికి ప్రస్తుతం ఉన్న 30శాతం పన్ను చెల్లింపులను 22శాతానికి తగ్గించారు. అలాగే కొత్తగా ఏర్పాటుచేసిన పరిశ్రమలకు 15శాతం వరకూ పన్నురాయితీలను కూడాప్రకటించారు. ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని తెలిపారు. పరోక్షపన్నులపరంగా జీఎస్టీ రాబడులు డిసెంబరునెలలోనే 1.65 లక్షలకోట్లకు పెరిగాయని, వరుసగా ఏడునెలలు 1.6 లక్షలకోట్లు దాటాయన్నారు. మొత్తం రుణాలు కాకుండా రాబడులు 2024-25 సంవత్సరంలో 47.66 లక్షలకోట్లుగా ఉంటాయని,వ్యయాలు 30.70 లక్షలకోట్లుగా ఉండవచ్చని అంచనావేసారు. పన్నురాబడులే ఈ మొత్తం 26.02 లక్షలకోట్లుగా ఉన్నాయి. 2025-26 సంవత్సరానికి ఆర్థికలోటు 4.5శాతంగా అంచనావేసారు. ప్రస్తుతం 5.1శాతంగా ఉంది. ఇక మార్కెట్లనుంచి సెక్యూరిటీలద్వారా ఈ సంవత్సరంలో 14.13 లక్షలకోట్లు, 11.75 లక్షలకోట్లు రాగలవని అంచనావేసారు. సవరించిన అంచనాల్లో రాబడులు 27.56 లక్షలకోట్లు అయితే వీటిలోపన్ను రాబడులే 23.24 లక్షలకోట్లుగా ఉన్నాయి. మొత్తం వ్యయాలపరంగా 44.90 లక్షలకోట్లుగా ఉన్నాయి. రెవెన్యూ రాబడులు 30.03 లక్షలకోట్లుగా ఉన్నాయి. బడ్జెట్ అంచనాలకంటే ఎక్కువగా ఉన్నాయి. 2047 నాటికి భారత్‌ను వికసిత్‌భారత్ అంటే అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దే కృషిలో భాగంగానే కేటాయింపులు, వ్యయాలమధ్య సమతుల్యతను పాటిస్తున్నట్లు చెప్పారు. అన్నింటికంటే ఏడుదశాబ్దాలనుంచి పన్నురిజిస్టర్లలో బకాయిలుగా ఉన్నవాటిని రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. ఇలాంటి వివాదాస్పద పన్ను డిమాండ్లవల్ల నిజాయితీగా పన్నులుచెల్లించేవారు ఆందోళన చెందుతున్నందున బకాయిలు 2009-10 నాటికి 25 వేల వరకూ ఉన్న బకాయిలు, 2010-11 నుంచి 2014-15వరకూ ఉన్న వాటికి 10 వేల రూపాయలు బకాయిలు రద్దవుతాయి. వీటివల్ల కోటిమందికిపైగా పన్ను చెల్లింపుదారులకు లబ్దిచేకూరుతుంది.

భారత్‌లోని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులప్రవాహం 2014-23 వరకూ 596 బిలియన్ డాలర్లు వచ్చాయన్నారు. 2005-14 వరకూ వచ్చిన పెట్టుబడులతోపోలిస్తే రెండురెట్లు పెరిగాయన్నారు. నిరుపేదలు, మహిళలు, యువశక్తి, అన్నదాతలను దృష్టిలోపెట్టుకుని బడ్జెట్ రూపకల్పనచేసినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. యువత స్వయం ఉపాధికోసం లక్షకోట్లను కేటాయించామని, 50 ఏళ్లపాటు వడ్డీరహిత రుణాన్ని యువతకు అందించేలక్ష్యంగాపెట్టుకున్నట్లు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రాలకు అయ్యే మూలధన వ్యయం కొనసాగుతుందని, మొత్తం ఈ ఏడాది కూడా కేటాయింపులు జరుగుతాయని, 1.3 లక్షలకోట్లవరకూ కేటాయింపులు జరిపినట్లు తెలిపారు.కాగా బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులు కూడాపెరిగాయి. కేంద్ర తాత్కాలిక బడ్జెట్‌లో తాజాగా రక్షణరంగానికి సింహభాగం కేటాయింపులు జరిపారు. ఈరంగానికి 6.2 లక్షలకోట్లు కేటాయింపులుజరిపారు. సరిహద్దుల్లోభద్రత, ఆయుధ సంపత్తిని పెంచుకుని దేశభద్రతను దృష్టిలో ఉంచుకుని కేటాయింపులు పెంచారు.మౌలికవనరులరంగపరంగా పరితల రవాణాకు 2.78 లక్షలకోట్లు, రైల్వేలకు 2.55 లక్షలకోట్లు, వినియోగదారుల వ్యవహారాలు ఆహారం ప్రజాపంపిణీలకు 2.13 లక్షలకోట్లు, హోంశాఖకు 2.03 లక్షలకోట్లు, గ్రామీణాభివృద్ధికి 1.77 లక్షలకోట్లు, రసాయనాలు ఎరువులు 1.68 లక్షలకోట్లు,కమూనయనికేషన్లకు 1.37 లక్షలకోట్లు, వ్యవసాయం రైతు సంక్షేమానికి 1.27 లక్షలకోట్లుచొప్పున కేటాయింపులు జరిపారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:01/02/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 641347
2nd Prize Rs.7000/- 94131
3rd Prize Rs.3500/-
02971 05843 06347 10033 16967
21817 41121 50700 66955 77059
4th Prize Rs.200/-
0314 1146 1437 2038 2578 2652 3017
4079 6261 6262
5th Prize Rs.100/-
0751 2531 3335 3725 4115 7071 7306
9069 9376 9532
6th Prize Rs.50/-
0045 2301 3521 4381 6542 7497 8813
0135 2339 3668 4634 6572 7516 9319
0307 2415 3870 4692 6616 7638 9352
0368 2609 3928 4993 6826 7750 9413
0374 2673 3929 5009 6849 7903 9443
0495 2686 3954 5024 7058 8011 9486
0617 2792 4002 5394 7068 8022 9523
0893 2908 4195 5509 7088 8050 9583
1078 2940 4235 5839 7272 8278 9718
1093 2976 4262 5870 7291 8431 9881
1183 3026 4270 5904 7308 8442
1467 3100 4324 5924 7327 8449
1657 3111 4333 6118 7363 8482
1889 3227 4342 6301 7413 8574
2114 3240 4350 6402 7492 8605

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 964614
2nd Prize Rs.7000/- 72407
3rd Prize Rs.3500/-
01451 08770 13557 28453 33314
39867 41963 44415 77330 87918
4th Prize Rs.200/-
1934 2294 3607 3699 4323 5373 5455
7387 7439 9603
5th Prize Rs.100/-
0643 1483 2058 3204 4104 4620 5320
7258 8279 9310
6th Prize Rs.50/-
0306 1356 3042 5211 6590 8262 9064
0417 1410 3163 5258 6666 8278 9150
0422 1427 3270 5329 6692 8285 9164
0460 1540 3273 5338 6728 8305 9353
0491 1563 3593 5347 6729 8345 9490
0566 1591 3671 5658 7085 8440 9575
0701 1769 3703 5781 7285 8446 9623
0822 1804 3810 5923 7407 8648 9670
0893 1828 3826 5996 7470 8747 9738
0897 1887 4013 6005 7479 8852 9892
1000 2023 4248 6080 7715 8913
1090 2417 4311 6423 7886 8917
1207 2471 4525 6556 8079 8970
1209 2925 4549 6563 8087 9037
1248 3004 4995 6586 8160 9040

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:01/02/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 396485
2nd Prize Rs.7000/- 45925
3rd Prize Rs.3500/-
19360 23886 32431 37674 41992
45340 60748 67809 69688 79543
4th Prize Rs.200/-
1602 1617 3727 3982 4757 5743 5781
6656 9234 9606
5th Prize Rs.100/-
0362 1131 1394 2229 4514 5246 7437
7487 8407 9657
6th Prize Rs.50/-
0061 1123 2500 4497 6284 8204 9311
0086 1258 2658 4600 6326 8282 9416
0097 1503 2706 4811 6433 8362 9432
0101 1515 2809 4961 6468 8475 9505
0145 1633 2893 5106 6879 8481 9574
0225 1662 2923 5138 7147 8559 9704
0546 1842 3098 5247 7248 8578 9746
0599 1905 3421 5263 7410 8668 9749
0604 1948 3559 5329 7722 8812 9765
0738 2038 3652 5416 7731 8837 9861
0800 2288 3653 5443 7735 8873
0836 2331 3766 5512 7896 9085
0944 2347 4254 5565 7953 9167
1020 2360 4293 5790 7982 9213
1071 2374 4322 6076 8020 9283

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 285698
2nd Prize Rs.7000/- 70431
3rd Prize Rs.3500/-
00177 01295 32228 33101 45321
64115 70973 71643 75978 93784
4th Prize Rs.200/-
0872 2471 3956 6197 6592 6830 7370
7551 9427 9519
5th Prize Rs.100/-
0186 1145 1239 2777 3102 3749 6508
6650 9289 9929
6th Prize Rs.50/-
0105 1683 3069 4815 6755 7982 9242
0126 1808 3160 5013 6780 8091 9274
0178 1865 3426 5039 6795 8132 9296
0333 1965 3536 5073 6811 8169 9346
0342 2075 3750 5288 6851 8276 9601
0460 2222 3754 5398 6947 8280 9624
0681 2327 3861 5700 7039 8405 9793
0773 2360 4100 5719 7132 8468 9843
0799 2545 4223 5834 7165 8485 9866
0955 2613 4335 5920 7342 8754 9940
1049 2672 4565 6139 7421 9134
1200 2947 4589 6279 7624 9146
1451 2949 4629 6323 7790 9160
1514 2976 4699 6348 7847 9233
1678 3056 4706 6637 7927 9240

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:01/02/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 155283
2nd Prize Rs.7000/- 48270
3rd Prize Rs.3500/-
02919 09387 35833 43845 58275
59448 68537 68551 77664 86360
4th Prize Rs.200/-
2123 2346 3657 3804 3922 4698 4782
7166 8613 9335
5th Prize Rs.100/-
0444 1013 1399 2074 3220 4136 4915
7170 7813 9890
6th Prize Rs.50/-
0059 1991 3345 4403 5706 7085 8885
0175 2121 3406 4493 5722 7359 8898
0363 2145 3473 4512 5781 7480 9304
0496 2153 3479 4517 5817 7502 9326
0638 2273 3507 4540 5847 7528 9380
0670 2319 3559 4688 5882 7654 9572
0732 2341 3619 4784 5911 7693 9686
1017 2401 3666 4785 6238 7802 9737
1252 2453 3674 4914 6479 7810 9846
1393 2815 3817 5049 6517 8089 9999
1397 2871 3933 5076 6609 8221
1538 2986 4153 5300 6733 8424
1543 3135 4315 5301 6737 8459
1574 3262 4347 5480 6750 8787
1857 3288 4374 5513 6915 8804

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 742259
2nd Prize Rs.7000/- 45669
3rd Prize Rs.3500/-
00614 04940 09406 20726 22351
26055 50564 54875 76045 90450
4th Prize Rs.200/-
0175 0421 0530 0566 1859 5708 6132
7555 7595 8711
5th Prize Rs.100/-
0205 0876 3204 3235 3742 4660 5520
7225 8001 8371
6th Prize Rs.50/-
0030 1628 3098 4118 5835 6824 8991
0042 1662 3102 4195 5846 6893 9006
0092 1670 3136 4427 5986 6999 9255
0177 1794 3210 4453 6032 7104 9266
0258 1876 3299 4726 6137 7227 9287
0495 1919 3479 4793 6150 7327 9631
0757 2020 3609 4838 6170 7705 9656
0860 2285 3656 5048 6229 7763 9657
0998 2348 3736 5072 6234 8035 9903
1042 2404 3770 5128 6281 8157 9974
1049 2425 3877 5357 6327 8223
1139 2464 3879 5658 6363 8600
1414 2608 3904 5698 6402 8837
1415 2682 3981 5765 6748 8872
1512 2688 4091 5808 6796 8973

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:01/02/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 822272
2nd Prize Rs.7000/- 45861
3rd Prize Rs.3500/-
00413 22953 64356 69601 71711
74654 75798 80222 81025 95111
4th Prize Rs.200/-
0698 1622 1905 2146 2967 6559 7873
7916 8125 8694
5th Prize Rs.100/-
1382 1408 2853 3142 4122 5368 6970
8548 8598 8939
6th Prize Rs.50/-
0016 1811 3206 4688 5955 7456 8877
0068 1958 3284 4734 5999 7582 8908
0093 2035 3450 4964 6042 7599 8934
0288 2121 3478 4971 6407 7637 9046
0317 2357 3518 5113 6503 7726 9164
0511 2364 3525 5160 6521 7730 9354
0718 2576 3584 5231 6719 7849 9366
0780 2577 3673 5476 6759 7890 9395
1097 2582 3859 5488 6825 8004 9779
1332 2633 3874 5575 6892 8099 9924
1373 2643 3943 5597 6977 8379
1525 2864 3952 5601 7006 8434
1572 2980 3960 5708 7184 8577
1644 2992 4136 5747 7208 8582
1660 3146 4641 5938 7235 8695

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 564453
2nd Prize Rs.7000/- 27349
3rd Prize Rs.3500/-
04907 12677 33485 36402 37036
70999 72225 87789 92569 97175
4th Prize Rs.200/-
1760 3350 3394 4509 7470 7741 7819
8362 8882 9504
5th Prize Rs.100/-
0091 0874 2437 3330 3376 4289 4387
4917 8859 9257
6th Prize Rs.50/-
0127 1360 3131 4227 5700 7050 9153
0138 1449 3232 4269 5811 7144 9214
0190 1711 3311 4314 5846 7398 9268
0237 1741 3322 4500 5909 7528 9295
0264 1782 3366 4526 5964 7603 9425
0409 1880 3372 4580 6315 7618 9444
0528 2159 3458 4644 6422 7803 9495
0546 2313 3486 4800 6459 8379 9603
0748 2565 3493 4878 6469 8402 9799
0789 2669 3639 5104 6516 8568 9809
0883 2716 3806 5105 6580 8609
0932 2945 3838 5272 6604 8746
0958 3007 4100 5322 6644 8898
0990 3042 4142 5533 6959 8973
1272 3126 4175 5681 7030 9058

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:01/02/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 433641
2nd Prize Rs.7000/- 24166
3rd Prize Rs.3500/-
02245 05255 11134 24755 25041
39470 53707 75621 84807 87729
4th Prize Rs.200/-
0311 0651 1425 1838 2638 4872 6298
6465 7226 7682
5th Prize Rs.100/-
0320 2140 2400 2614 3073 3333 6769
7797 7848 7934
6th Prize Rs.50/-
0096 1561 3518 5032 6217 7166 8679
0192 1569 3703 5080 6374 7169 8776
0207 1650 3724 5127 6379 7213 8800
0209 1713 3823 5287 6382 7288 8836
0386 1890 3964 5302 6463 7339 8863
0440 1926 4107 5476 6489 7348 8983
0552 2039 4210 5643 6496 7433 9061
0646 2252 4224 5717 6559 7690 9367
0674 2254 4286 5718 6593 7776 9890
0789 2825 4386 5740 6683 7961 9987
0950 2959 4490 5770 6716 7985
0988 3159 4614 5788 6746 8149
1030 3312 4677 5867 6788 8216
1064 3370 4953 5925 6866 8309
1525 3376 4992 6174 6941 8337

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 938358
2nd Prize Rs.7000/- 63297
3rd Prize Rs.3500/-
08981 11752 20152 20382 63356
73069 87227 89849 92434 95351
4th Prize Rs.200/-
1593 2092 2290 4589 4712 5257 6201
6351 8359 8702
5th Prize Rs.100/-
0129 1423 1790 2864 5599 6824 7053
7107 8290 9747
6th Prize Rs.50/-
0102 1260 3355 4896 5648 7674 8835
0117 1486 3532 4905 5665 7717 8940
0217 1673 3705 4944 5804 7800 9284
0239 1771 3762 4956 5927 7821 9298
0267 1874 3780 4992 5949 7927 9314
0291 1923 3791 5044 6166 8043 9454
0339 1971 4164 5076 6281 8227 9481
0350 2078 4397 5078 6350 8282 9795
0440 2128 4552 5211 6391 8309 9936
0500 2249 4605 5212 6548 8356 9986
0607 3056 4615 5305 6701 8471
0841 3092 4640 5337 7209 8515
0881 3133 4675 5344 7306 8538
0984 3188 4769 5583 7330 8681
1166 3351 4787 5610 7333 8718

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:01/02/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 532969
2nd Prize Rs.7000/- 54715
3rd Prize Rs.3500/-
19321 21572 32324 43830 65402
65760 76985 87710 98563 98895
4th Prize Rs.200/-
0236 0638 0831 3632 4235 5146 5265
5338 6166 6729
5th Prize Rs.100/-
1149 1583 2162 3813 4745 4864 6095
7658 7769 8523
6th Prize Rs.50/-
0213 1615 2737 3749 5456 7162 8831
0400 1636 2775 3750 5475 7255 9132
0430 1651 2876 3799 5637 7394 9354
0596 1733 3060 3857 5766 7590 9428
0649 1785 3097 4035 5803 7596 9609
0662 1848 3288 4145 6000 7796 9853
0683 2049 3296 4410 6037 7835 9904
0791 2171 3398 4627 6272 8176 9935
0839 2172 3410 4807 6324 8243 9947
0892 2315 3459 4939 6325 8456 9965
1028 2336 3554 4995 6447 8461
1256 2558 3575 5011 6746 8577
1408 2575 3692 5081 6789 8580
1420 2591 3706 5138 6809 8615
1564 2708 3732 5352 6972 8727

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 929942
2nd Prize Rs.7000/- 64970
3rd Prize Rs.3500/-
18964 29199 31253 42186 53663
64432 75129 86319 97270 97846
4th Prize Rs.200/-
1068 2851 3339 4154 4631 6671 6947
7378 9179 9415
5th Prize Rs.100/-
1801 3755 3819 4697 5116 5175 5892
6310 6612 6695
6th Prize Rs.50/-
0208 2076 3296 5414 6528 7913 9424
0605 2118 3413 5471 6561 7945 9490
0860 2250 3422 5539 6705 7949 9639
0941 2359 3457 5658 6738 7968 9695
0964 2363 4181 5696 6805 7996 9697
1147 2439 4372 5907 7060 8006 9716
1247 2611 4505 5946 7241 8073 9817
1277 2678 4508 5977 7294 8344 9856
1465 2726 4564 6039 7318 8601 9929
1664 2752 4596 6131 7510 8609 9988
1757 2801 4702 6185 7650 8716
1822 2859 4978 6198 7652 8738
1835 2862 5011 6253 7724 8920
1965 2992 5339 6416 7839 8958
2053 3010 5374 6422 7882 9286

# వికసిత్ భారత్‌కు స్ఫూర్తి!

>> 2047 నాటికి అభివృద్ధిచెందిన దేశంగా భారత్ అవతరించేందుకు ఈ బడ్జెట్ ఒక గ్యారంటీ అని ప్రధానిమోడీ అన్నారు. అభివృద్ధి ఆధారిత బడ్జెట్ అని గ్రామీణమధనయతరగతి ప్రజల ఆకాంక్షలకు ఈ బడ్జెటటన అద్దం పట్టిందన్నారు. ఈ బడ్జెట్‌లోరైతులు మేలుకోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆదాయపు పన్ను రిమిషన్ స్కీమ్‌తో మధ్యతరగతికి చెందిన కోటిమందికి భారీ ఊరట లభిస్తుందని చెప్పారు. అన్ని రకాలుగా మౌలిక వనరులను, సదుపాయాలను రికార్డుసమయంలోనే కల్పిస్తున్నట్లు తెలిపారు.

భారత అభివృద్ధిలో అన్ని ప్రాంతాలు భాగస్వామనయం అవుతున్నాయని, వన్‌నేషన్ వన్ మార్కెట్‌వల్లద్రవ్యోల్బణం అదుపులోకి వచినచందని, ఉన్నత విద్యాభివృద్ధిలో మహిళల సంఖ్య పెరిగిందని, 25కోట్లమందిని పేదరికంనుంచి విముక్తికల్పించినట్లు ప్రధాని అన్నారు. ఈ బడ్జెట్ యువభారత ఆకాంక్షలకు ప్రతిబింబం అని సాంకేతిక రంగంలో పరిశోధన, సృజనాత్మకతకోసం లక్షకోట్లనిధిని ఏర్పాటుచేసామని, అలాగే బడ్జెట్‌లో చెప్పిన మూలధన వ్యయంతోమౌలిక సదుపాయాలకల్పనతోపాటుయువకు ఉద్యోగ సృష్టికూడా జరుగుతుందని మోడీ అన్నారు. పీఎం ఆవాస్‌యోజనకింద ఐదేళ్లలో రెండుకోట్ల ఇళ్లనిర్మాణం జరుగుతుందని, మహిళలను లక్షాదికారుల్నిచేసేపథకం మూడు కోట్లమందికి విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఆయుష్మాన్‌భారత్‌పరిధిలోకి ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలను చేరుస్తున్నట్లు తెలిపారు. సామాన్యపౌరులపై భారం పడకుండా జీవనశైలిని మరింత సులభతరంచేయడం ఈ బడ్జెట్‌ముఖ్య ఉద్దేశ్యమని ప్రధాని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో భారీగా తహసీల్దార్ల బదలీ

## జోనులు వారిగా సుమారు 600ల మంది బదలీ

**విజయవాడ,ఫిబ్రవరి 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సార్వత్రికఎన్నికల పూర్వనేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 600లమంది తహసీల్దార్‌లను బదిలీ చేస్తున్నారు.వీరి బదిలీని ధృవీకరిస్తూ భూపరిపాలన ప్రధాన కమీషనర్ ఉత్తర్వులు జారీ చేసారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఈ బదిలీలను చేపట్టారు. ఈ బదలీలు జోనులు వారిగా జరుగుతున్నాయి.జోన్-1లో 137మంది, జోన్-2లో 170మంది, జోన్-3లో 154 మంది.జోన్-4లో 249 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తున్నారు.మూడేళ్లలకు మించి ఒక ప్రాంతంలో ఉన్న తహసీల్దార్లుతో పాటు,ఇతర నిబంధనలను అనుసరించి పలువురు తహసీల్దార్లును బదిలీ చేసారు.

# ఖర్చు రూ. 680 కోట్లు

>> యిందని మనోహర్ గుర్తుచేశారు.. సలహాదారులు కూడ ప్రజాసేవకు నియమితులైనవారే అని, అంతా తగిన అర్హతలు ఉన్నవారినే నియమించామని కూడ ప్రభుత్వం తెలియజేసిందన్నారు. ప్రభుత్వం ఆయా శాఖల వారీగా ఏ నిర్ణయం తీసుకున్నా , సలహాదారులను అడిగే తీసుకుంటున్నామని తెలిపిందని, ప్రభుత్వం వారివివరాలను మాత్రం బయటపెట్టటం లేదన్నారు.

సలహాదారులు సైతం సిఎంను, ప్రభుత్వ అధికారులను కలవలేని దౌర్భాగ్య పరిస్థితి ఉందన్నారు. దీంతోనే వైకాపా నియమించిన సలహాదారుల్లో కొందరు రాజీడపలేని వ్యక్తులు ఉన్నారని, వారు రాజీనామా చేసి వెళ్లిపోయారని తెలిపారు. సుభాష్‌గార్గ్, రామచంద్రమూర్తి, జుల్ఫీవ వంటివారు ఈ ప్రభుత్వం తమ సలహాలు ఎవరూ వినేవారే లేరని తెలుసుకుని వెళ్లిపోయారని అన్నారు. అయితే వైకాపా ప్రభుత్వంలో 'తమ' అనుకున్న వారి కోసం వేతనాలు, వారి ఖర్చులు, ఇతర సిబ్బంది ఖర్చుల కోసం రూ.680 కోట్లు వెచ్చించారని అన్నారు. వీరి ఇచ్చిన సలహాలు ఏంటి? దానివల్ల తీసుకున్న పాలసీలు ఏంటో? ప్రజలకు తెలియజేయాలని అన్నారు.

అసలు ఇప్పటికీ ఎంత మంది సలహాదారులున్నారు? వారికి నెలవారీ అవుతున్న ఖర్చులు, వారిచ్చిన సలహాలు, సూచనలపై ప్రజలకు ప్రభుత్వం శాసన సభ వేదికగా సమాధానం చెప్పాలన్నారు. 89 మంది సలహాదారుల్లో సిఎంకు ఎంత మంది తెలుసోకూడా చెప్పాలన్నారు. హైకోర్టు కూడ ఇది అనవసర ఖర్చు, అనవసర హంగామా అని ప్రభుత్వ తీరుని తప్పుపట్టిందని మనోహర్ గుర్తుచేశారు. సమాంతర పాలన తీసుకొచ్చేందుకు రూ.680 కోట్లు దానికి వెచ్చించటం అంటే మాటలు కాదన్నారు.

# ఎన్‌ఎస్‌పి అప్పగింత

>>తుది నిర్ణయం త్రిసభ్యకమిటీదే ఉండబోతుంది. తెలంగాణ ఇఎన్‌సి మురళిధర్‌రావు సమావేశం అనంతరం మాట్లాడుతూ కృష్ణా నది జలాలలో 50శాతం వాటాను తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ ఇప్పటికీ చేస్తున్నామని ప్రకటించారు. సమావేశంలో నీటి వాటాలపై నిర్ణయాలు జరగలేదని ఏమైనా ఇబ్బందులు వుంటే చర్చిండానికి ఢిల్లీవేదిక ఉందని ఆయన పేర్కొన్నారు. నీటి ఔట్‌లెట్‌లు అప్ప గించడానికి రెండు రాష్ట్రాలు ఆమోదించాయి.జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నిర్వహణపై చర్చ జరగలేదు.నీటి విడుదల బాధ్యతనుకూడా త్రిసభ్యకమిటికి అప్పగించామని ఆయన వెల్లడించారు. తెలంగాణ డిమాండ్లపై కేంద్రానికి లేఖను కూడా రాశామని ఆయన గుర్తుచేశారు. ఇప్పటి వరకు తెలంగాణ ఎన్‌ఎస్‌పి ప్రాజెక్టుపై అజమాయిషీ ఉండేందని శ్రీశైలంపై ఆంధ్రప్రదేశ్ అజమాయిషీ ఉండేదని ఇక నుంచి కృష్ణానది యాజమాన్య బోర్డు పరిధిలో ఈ రెండు జలాశయాలు ఉండబోతున్నాయి. కృష్ణాబోర్డు ఆధ్వర్యంలో ప్రాజెక్టు భద్రత కూడా సిఆర్‌పిఎఫ్ పహారాతో చేపట్టనున్నారు.కెఆర్‌ఎంబి పరిధిలో ఉన్న 15 ప్రాజెక్టులు కూడా బోర్డు పరిధిలోకి వెళ్తాయి. తెలంంగాణ పరిధిలో 9 ఔట్‌లెట్‌లు, ఏపి పరిధిలో ఆరు ఔట్‌లెట్‌లు ఉన్నాయి. బోర్డు పాలన అంశాలు సజావుగా సాగేందుకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 40:45శాతంలో సిబ్బందిని కూడా కేటాయించాల్సి వుంటుంది.

**ఎపికి మార్చిలో ఐదు టిఎంసిలు ఏప్రిల్‌లో ఐదు టిఎంసిలు నీటి విడుదల : ఎపి ఇఎన్‌సి నారాయణరెడ్డి**

ఆంధ్రప్రదేశ్‌కు మార్చిలో ఎడమ కాలువద్వారా రెండు టిఎంసిలు, కుడికాల్వ ద్వారా మూడు టిఎంసిలు నీటి విడుదలకు ఒప్పుకున్నారని ఎపి ఇఎన్‌సి నారాయణరెడ్డి తెలిపారు. ఏప్రిల్‌లో ఐదు టిఎంసిలు ముందుగానే ఏపికి కేటాయింపులు ఉన్నాయని దీనికి తెలంగాణ ఒప్పుకొందని ఆయన తెలిపారు. త్రిసభ్యకమిటి ప్రోటోకాల్ మేనేజ్‌మెంట్ చూసుకుంటుందని అది కూడా కాలమాన పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన వివరించారు. కృష్ణాబోర్డు యాజమాన్యంకు అప్పగించడం మాకు ఏలాంటి అభ్యంతరం లేదని ఆయన తెలిపారు. వరదతో వచ్చే కృష్ణా జలాలపై చివరి కింది రాష్ట్రంకు హక్కులు సహజంగానే ఉంటాయని 50శాతం నీటి వాటా తెలంగాణ అడుగనులేదు బోర్డు సమ్మతిచెప్పను లేదని ఆయన కొట్టిపారేశారు.

# ఇన్‌చార్జిల మార్పుపై ఇంకా కసరత్తు

>> ర్థులపైనా ఉత్కంఠ కొనసాగుతోంది. బాపట్లకు రావెల కిశోర్‌బాబును ప్రకటిస్తారని టాక్ నడుస్తోంది. గుంటూరు అభ్యర్థిగా పరిశీలనలో ఉమ్మారెడ్డి వెంకటరమణ పేరు పరిశీలనలో ఉంది అంటున్నారు. ఆరో జాబితాలో ఎలాంటి సంచలనాలు ఉండబోతున్నాయ్? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కాకినాడ (ఎంపీ) - చలమలశెట్టి సునీల్, మచిలీపట్నం (ఎంపీ) - సింహాద్రి రమేష్‌బాబు, తిరుపతి(ఎంపీ)- మద్దెల గురుమూర్తి, అవనిగడ్డ - సింహాద్రి చంద్రశేఖర్‌రావు, సత్యవేడు(ఎస్సీ) - నూకతోటి రాజేష్, అరుకు వేలి (ఎస్టీ) - రేగం మత్స్య లింగం, నర్సారావుపేట (ఎంపీ) - పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ అయిదవ జాబితాలో ఇన్‌చార్జీలుండగా.ఆరవ జాబితాలో మరో11మంది ఇన్‌చార్జీలను చేర్చి వచ్చే సోమవారం విడుదల చేసారు.ఈ నెల 3వ తేదిన సిద్ధం దెందులూరు సభ జరుగుతున్న నేపథ్యంలో మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ హైదారాబాద్ వెళ్ళిపోయారు.ఆయన వ్యక్తిగత పనుల కారణంగా ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నట్లు చెబుతుండటంతో,అక్కడ ఎంపీ కేశినేని నాని నేరుగా ఏర్పాట్లు చూస్తున్నారు.అనుకున్నట్లు వసంత టీడీపీలో చేరితే ఇక్కడ రంగంలోకి సీఎం వ్యక్తిగత వ్యవహారాల ఇన్‌చార్జీ తలశిలరఘురామ్‌ను తీసుకుని వచ్చే అవకాశం ఉంది.ఆశించినట్లు జోగికి మైలవరం సీటు దక్కకపోవచ్చు.

# రూ. 7 లక్షలు

>> పన్నులు చెల్లించాల్సి వచ్చేంది. ఇపుడు 2023-24 సంవత్సరంలోను, 2024-25 సంవత్సరంలో కొత్తపన్ను విధానంఎంచుకునే వారికి న్ను మినహాయింపు 2.5 లక్షలనుంచి మూడు లక్షలకు పెంచారు. ఇది పాత బడ్జెట్‌లో పొందుపరిచినదే. సెక్షన్ 87(ఎ)ప్రకారం ఏడు లక్షలవరకూ ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అధిక ఆదాయం కలిగిన వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలకు సర్‌ఛార్జిని తగ్గించారు. రూ.ఐదు కోట్లకు మించి ఆదాయం ఉన్నవారికి 37శాతం సర్‌ఛార్జి వస్తిస్తుండగా 25శాతానికి తగ్గించారు. పన్నుచెల్లింపుదారులు కొత్తపన్ను, లేదా పాతపన్ను విదానంలో ఏదో ఒకదానిని మాత్రమే ఎంచుకునే వీలుంది. పన్ను రిటర్నులు దాఖలుచేసే సమయంలో వెబ్‌సైట్‌లో కొత్తపన్నువిధానమే డిఫాల్ట్‌గా వస్తుంది. పాతపన్నుల విధానంలో 50వేలవరకూ ప్రామాణికతగ్గింపును అనుమతించారు. ఇపుడు కొత్త పన్ను విధానంఎంచుకున్న వారికి కూడా ఇదే పన్ను మినహాయింపు వర్తిస్తుంది. ప్రతిపాదిత కొత్తపన్న విధానంలో మూడు లక్షలవరకూ పన్నుల్లేవు. మూడునుంచి ఆరులక్షలవరక ఐదు, 6 నుంచి 9 లక్షలవరకూ పదిశాతం, 9నుంచి 12 లక్షలు 15, 12 నుంచి 15 లక్షలవరకూ 20శాతం ఆపై ఆదాయం ఉన్నవారికి 30శాతంగా నిర్ణయించినట్లు బడ్జెట్ వివరాలు పేర్కొంటున్నాయి. అయితే ఆదాయపు పన్ను కొత్త పద్దతిలో ఉన్నవారికి మాత్రమే ఏడు లక్షలవరకూ ఎటువంటి పన్ను ఉండదని స్పష్టంచేసారు. ప్రస్తుతం దేశంలోని ప్రజల సగటు వాస్తవిక ఆదాయం 50శాతం పెరిగిందని అన్నారు.పన్నువివాదాల్లో చిక్కుకుని సుదీర్ఘకాలంగా ఉన్న స్వల్పమొత్తాల బకాయిలను రద్దుచేస్తున్నారు. 2009-10 మధ్య రూ.25 వేలవరకూ ఉన్న డిమాండ్‌నోటీసులు విత్‌డ్రా చేసారు. 2010-11 నుంచి 2014 వరకూ 15 ఆర్థికసంవత్సరాలమధ్య రూ.10వేలవరకూ ఉన్న డిమాండ్‌నోటీసులను రద్దుచేసారు.

## వారం - వర్జ్యం

తేది : 02-02-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
సప్తమి సా.4.03, స్వాతి తె.5.56
వ.ఉ.9.54-11.39,దు.ఉ.9.04-9.49
2) మ.12.52-1.37, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.6.00-7.00
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యులను కలుసుకుంటారు. రుణాలు చేస్తారు

**వృషభం :** మీరు అనుకున్న ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**మిథునం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు

**కర్కాటకం :** మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారు. నూతన అవకాశాలు లాభిస్తాయి.

**సింహం :** సన్నిహితుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఋణాలు వసూలు అవుతాయి.

**కన్య :** ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. నూతన ప్రయత్నాలలో పురోగతి సాధిస్తారు.

**తుల :** పెద్దల సలహాలు తీసుకుంటారు. ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం :** వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**ధనుస్సు :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మకరం :** వాహనయోగం పొందుతారు. నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తారు. దైవదర్శనం.

**కుంభం :** బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**మీనం :** తీర్థయాత్రలు,ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వస్తులాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# ప్రమాదవశాత్తు బావిలో పడ్డ కారు - ఇద్దరు ఢిల్లీ వ్యాపారులు మృతి



**పులివెందుల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం ఇప్పట్ల గ్రామం సమీపంలోని లీలావతి వృద్ధాశ్రమంలో బుధవారం రాత్రి అదుపుతప్పి కారు బావిలో పడిన సంఘటనలో అరటి వ్యాపారులైన ఢిల్లీకి చెందిన సుశీల్‌కుమార్ ఖిల్వాని (54), మహారాష్ట్రకు చెందిన డ్రైవరు ప్రకాష్ బురా ఠాకూర్(60)లు మృతిచెందారు. ఢిల్లీ గుర్గావ్‌కు చెందిన సుశీల్‌కుమార్ ఖిల్వాని అరటి వ్యాపార నిమిత్తం పులివెందుల పట్టణానికి నెలన్నర క్రితం వచ్చి రూము అద్దెకు తీసుకుని పట్టణ పరిసర ప్రాంతాలలో అరటితోటల వద్ద, రైతుల వద్ద అరటి కాయలు కొనుగోలు చేసి ఢిల్లీ, హర్యానా, తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నారు. బుధవారం అనంతపురం జిల్లా నార్పల గడ్డవాగెపల్లె వద్ద అరటికాయలు లోడ్‌చేసి పంపించి డ్రైవరు ప్రకాష్ బురా ఠాకూర్‌తో కలిసి పులివెందులకు తిరుగు ప్రయాణం అయ్యారు. మార్గమధ్యలో రాత్రి 9.00గంటల సమయంలో రూములో ఉన్న సహచరులకు ఫోన్ చేసి మేము పులివెందులకు చేరువలో ఉన్నాము.. నాకు చపాతి చేయండి అని సమాచారం అందించారు. సుశీల్‌కుమార్ ఖిల్వాని ఎంత సమయం అవుతున్నా రూమ్‌కు రాకపోవడంతో అనుమానం వచ్చిన సహచరులు గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపు చర్యల అనంతరం ఇప్పట్ల సమీపంలోని లీలావతి వృద్ధాశ్రమం సమీపాన బావికి ఏర్పాటు చేసిన ప్రొటెక్షన్ వాల్ పగిలి ఉండడాన్ని గమనించారు. అక్కడ ఏదో ఢీకొట్టినట్లు ఉందని గమనించి పరిశీలించగా కారుకు సంబంధించి ఒక వస్తువు అక్కడే ఉండడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు పరిశీలించి గురువారం తెల్లవారుజామున కారు బావిలో పడినట్లు గుర్తించారు. అనంతరం క్రెయిన్ సాయంతో గజ ఈతగాళ్లను బావిలోకి దింపి కారును పైకి లాగి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు
## - భక్తి పారవశ్యంలో భక్తులు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురుదక్షిణా మూర్తికి షోడషాభిషేకాలు,పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు,పారాయణం చేస్తూ భక్తితో మొక్కుకున్నారు.ఈ నేపథ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసి పోయారు. ఇక్కడ అనాథలకు వితరణలు చేసారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మ వార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:**

ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురు సంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.



రంపచోడవరంలో ఐటిడిఏ పిఓకు విధుల్లోకి చేరుతున్నట్లు పత్రాలను ఇస్తున్న వెలుగు ఉద్యోగులు

# సమ్మె విరమించిన వెలుగు ఉద్యోగులు

**రంపచోడవరం రాజవొమ్మంగి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటిడిఏ ఎదురుగా సమస్యలను పరిష్కరించాలంటూ నిరసన దీక్షలు చేపట్టిన వెలుగు (సెర్ప్) ఉద్యోగులుగురువారం నుండి సమ్మెను విరమించి విధుల్లోకి చేరుతున్నట్లు రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్‌గనోరేకు వినతిపత్రం ఇచ్చారు. శుక్రవారం నుండి విధులకు యదావిధిగా హాజరవుతారని ఏపిడి శ్రీనివాసరావును ప్రభాతవార్త పోన్‌లో వివరణ కోరగా తెలిపారు. రంపచోడవరం, చింతూరు ఐటిడిఏల పరిధిలోగల 70 మంది సిసి, ఏపియంలు, కార్యాలయసిబ్బంది కలిపి 92 మంది సమ్మెలో ఆరు రోజులు పాటు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కారుణ్య నియామకాలు అమలు చేయాలని, పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని దీక్షలను చేసారు. రాష్ట్రస్థాయి కమిటీతో మంత్రులు జరిపిన చర్చలు నేపథ్యంలో సమ్మె నుండి ప్రస్తుతం వైదొలగడటం జరిగింది, 92 మంది ఉద్యోగులు విధుల్లోకి చేరారని ఏపిడి అన్నారు.

# వైఎస్సార్సీ రెబల్ ఎమ్మెల్యేలకు మళ్లీ నోటీసులు పంపిన శాసనసభ కార్యాలయం

**విజయవాడ.ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:**వైకాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంఎల్ఏలకు మళ్ళీ నోటీసులు పంపిన శాసనసభ కార్యాలయం నోటీసులు పంపింది,ఈ నోటీసులపై ఫిబ్రవరి 5 లోపుగా లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని ఈ నోటీసుల్లో ఆదేశించారు.నలుగురు రెబల్ ఎంఎల్ఏలు ఫిబ్రవరి8న స్పీకరు ముందు విచారణ హాజరు కావాలని నోటీసుల్లో స్పష్టం చేసారు.???రెబల్ ఎంఎల్ఏలు ఉండవల్లి శ్రీదేవి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రాంనారాయణరెడ్డి,మేకపాటి చంద్రశేఖరరెడ్డికి శాసనసభ అధికారులు బుధవారం జారీ చేసిన నోటీసుల్లో అంతకు ముందు విచారణలో మీరు పెన్‌డ్రైవ్‌లు,సీడీలు ఓపెన్ కాలేదని తెలిపారు.మీకు జారీ చేసిన నోటీసులతో పాటు మళ్ళీ పెన్‌డ్రైవ్‌లు,సీడీలు పంపుతున్నామని స్పీకరు కార్యాలయంలో వివరించింది,ఈ నెల 29న రెబల్ ఎంఎల్ఎలను స్పీకరు తమ్మినేని సీతారామ్ వారిని విచారించారు.తాజాగా వారిని ఫిబ్రవరి8న ఒకే సారి ?ఏపీ స్పీకరు తమ్మినేని సీతారామ్ విచారించనున్నారు.వీరిపై ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు ఫిర్యాదు చేసారు.

# 5న తెలుగుభాషా సేవారత్న పురస్కారాలు నాగార్జున వర్సిటీలో ప్రదానం

**విజయవాడ పిబ్రవరి1 ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి ఆశయాలకు అనుగుణంగా పాత్రికేయులకు తెలుగుభాసా రత్న,సాఫల్య. తెలుగు భాషా సేవారత్న పురస్కారాలను అందిస్తోన్నట్లు ఆంధ్రప్రేదశ్ అధికార భాషా సంఘ అధ్యక్షులు పి విజయ్ బాబు తెలిపారు.తెలుగు భాష జౌనతి.ప్రాధాన్యతను గౌరవిస్తూ.విశేష ప్రచారం చేస్తున్న పాత్రికేయులకు ఈ పురస్కారాలను అందిస్తున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రవాస తెలుగు సంఘం, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంల సౌజన్యంతో అధికారభాషా సంఘం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. గతంలో . టీవీ యాంకర్లకు గళ ప్రతిభా పురస్కారాలు అందించామని, అదేవిధంగా తెలుగు భాష మీద మంచి పట్టు ఉన్న మీడియా రంగ రచయితలకు పురస్కారాలు ప్రదానం చేయాలనే వినూత్న ఆలోచనకు ఆంధ్రప్రదేశ్ అధికారి భాషా సంఘం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంల సౌజన్యంతో ఫిబ్రవరి 5న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆవరణలోని డైక్ మెన్ హాల్‌లో తెలుగు భాష సేవారత్న పురస్కారాలు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు పాత్రికేయరంగంలో తెలుగు భాష సేవారత్న పురస్కారాల్లో భాగంగా 20 మందిని, తెలుగు భాషారత్న జీవన సాఫల్య పురస్కారాలతో సత్కరించనున్నామని ఆంధ్రప్రదేశ్ అధికారి భాషా సంఘ అధ్యక్షులు పి విజయ్ బాబు వివరించారు.

# రైల్వే ధర్మవరం గేటు వంతెన ఎత్తు పెంచండి
## - డిఆర్‌ఎం వినీత్ సింగ్‌కు వినతి

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రంలోని ధర్మవరం లెవెల్ క్రాసింగ్ గేట్ స్థానంలో కొత్తగా నిర్మిస్తున్న రోడ్ అండర్ బ్రిడ్జి ఎత్తును పెంచాలని కోరుతూ సిపిఐ రాష్ట్రకార్యదర్శి సభ్యులు సమర్పించారు. గుంతకల్లు పట్టనంలోఉన్న ధర్మవరం గేటు వద్ద నిత్యం పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని లేదా ఆర్‌యుబిలను నిర్మించాలని గత కొన్నేళ్లుగా ప్రజలు కోరుతున్నారు. ఇందుకు స్పందించిన రైల్వే, ఆర్‌యుబి నిర్మాణానికి ఈ నెల 09న టెండర్లు పిలిచారు. కొత్తగా నిర్మించనున్న ఆర్‌యుబి ఎత్తును కావున వెంతెన ఎత్తును 5.5 ° రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ అధ్యక్ష, కార్యదర్శిలు గోవిందు, వీరభద్రస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి గో పినాథ్, సంయుక్త కార్యదర్శి యస్‌ఎండి గౌస్, మండల కార్యదర్శి రాము, రాయల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ం పాల్గొన్నారు.

# విశాఖలో 10న ఆడుదాం ఆంధ్రా ముగింపు కార్యక్రమాలకు సిఎం జగన్

**విజయవాడ.ఫిబ్రవరి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల10 విశాఖలో పర్యటించనున్నారు. అక్కడ జరిగే ఆడుదాం ఆంధ్రా ఫైనల్స్ పోటీల్లో విజేతలకు ఆయన బహుమతులు అందిస్తారు.ఈ నెల 6నుంచి విశాఖనగరరంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆడుదాం- ఆంధ్రా రాష్ట్రస్థాయి టోర్నమెంట్ జరుగుతుంది.10న వైఎస్సార్ క్రికెట్ స్టేడియంలో నిర్వహించనున్న ముగింపు కార్యక్రమానికి సీఎంజగన్ హాజరవుతారు.

ఈ పోటీలకు ఏపీలోని 26 జిల్లాల నుంచి ఆటగాళ్ళు,క్రీడాకారులు హాజరవుతారు.ఒక్కో జిల్లా నుంచి కనీసం 130 మంది చొప్పున ఆటగాళ్ళు ,క్రీడాకారులు పాల్గొంటారు.ఈ కార్యక్రమంతో పాటు సీఎం జగన్ జీవీఎంసీ,వీఎంఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో రూ.1500కోట్లుతో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉంది

**రేపు దెందులూరుకు సిఎం జగన్**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ నెల 3వ తేదిన వైకాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా ఏలూరు జిల్లా దెందులూరులో జరిగే సిద్ధం సభలో పాల్గొననున్నారు .విజయవాడ(తాడేపల్లి) నుంచి మధ్యాహ్నం రెండు గంటల నుంచి బయలుదేరి దెందులూరు చేరుకుంటారు.అక్కడ మూడు జిల్లాలపార్టీ కీలక శ్రేణులు పాల్గొనే సిద్ధం సభలో ఆయన పాల్గొంటారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నారా లోకేష్ దంపతులు

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి01,ప్రభాతవార్త** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను గురువారంనాడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్,ఆయన సతీమణి నారా బ్రహ్మని,కుమారుడు నారా దేవాన్స్ కుటుంబ సమేతంగా వారు ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో హైదరబాద్ నుంచి సుండిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.హెలిప్యాడ్ వద్ద శ్రీశైలం మాజీ ఏమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి,ఉమ్మడి జిల్లాల టిడిపి నేతలు భూమా బ్రహ్మనందరెడ్డి,భష్రా ఖజల ప్రియ,పరూక్,మాద్ర శివనందరెడ్డి,బిసి జనార ్దన్‌రెడ్డి,ఎ.వి.సుబ్బారెడ్డి,తదితర నాయకులు పుష్ప గుచ్చాలతో సాదర స్వాగతం పలికారు.అదే విధంగా సుండిపెంట స్థానిక పార్టి నాయకులు,కార్యకర్తలు పూల వర్షం కురిపించారు.తదుపరి సుండిపెంట హెలిప్యాడ్ గ్రౌండు నుండి శ్రీశైలంకు రోడ్డు మార్గంలో వాహనంలో బయలు దేరారు.ముందుగా సాక్షిగణపతి దేవాలయంకు చేరుకోని దర్శించుకున్నారు.అక్కడ నుండి శ్రీశైలంకు చేరుకున్నా ఆయన దేవస్థానం భ్రమరాంబా అతిది గృహం వద్దకు చేరుకున్నారు.అక్కడ పార్టి కార్యకర్తలతో కోద్దిసేపు ముచ్చటించారు. అనంతరం శ్రీశైల మల్లన్న దర ్శనార్థమై కుటుంబ సమేతంగా ఆలయం వద్దకు చేరుకు న్నారు.ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా ఆలయ ఏఈఓ హరిదాసు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీ స్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించు కోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి అశీర్వచన ప్రాకార మండపంలో వేదపండితులు వేదాశీర్వాచనాలు వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదాలను అందించారు.తదుపరి వారికి ఆలయ ఏఈఓ హరిదాసు,మోహన్‌లు శేష వస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలు అందించారు.

అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

# వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్‌లో ప్రతిష్టాత్మక అవార్డులను సొంతం చేసుకున్న రాష్ట్రం

**విజయవాడ ఫబ్రవరి ప్రభాతవార్త ప్రతినిధి :** ఒక జిల్లా ఒక ఉత్పత్తి(వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ - ఓడీఓపీ)లో ఆరు ప్రతిష్టాత్మక అవార్డులను ఆంధ్రప్రదేశ్ కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో అధికారులను సీఎం జగన్ అభినందించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ - ఓడీఓపీలో ఒక్క ఏపీకే 6 అవార్డులు రావడం గమనార్హం. ఉప్పాడ జామ్దాని చీరలు, అరకు కాఫీకి బంగారు పతకాలు రాగా పొందూరు కాటన్, కోడుమూరు గద్వాల్ చీరలకు కాంస్య పతకాలు లభించాయి. మదనపల్లె పట్టు, మంగళగిరి చేనేత చీరలకు ప్రత్యేక జ్యూరీ అవార్డులు లభించాయి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
నిట్ నెం.281/ఎటిఓ/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన తేది: 30.01.2024
ఏలూరు జిల్లాలోని MPLADS గ్రాంట్‌లో మంజూరు కాబడిన ఒక పనికి అంచనా విలువ: రూ.25.00 లక్షలతో చేపట్టుటకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ డాక్యుమెంట్ల లభ్యత: 03.02.2024 నుండి. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో పొందవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, పి.ఆర్, పి.ఐ.యు డివిజన్, ఏలూరు
DIPR.No.12726/CL/Advt/1/1/2022-23, తేది: 01.02.2024


CSB Bank
Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 13th February 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 30-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 201 | AKIVIDU | PODILAPU MANASA REKHA | 4662867 | 1 | 144869.03 | 29.5 |
| 202 | AKIVIDU | DHARAKONDA VENKATESH | 4664822 | 1 | 43881.97 | 9 |
| 203 | AKIVIDU | TOTA SIVAKUMAR | 4665671 | 2 | 199168.85 | 47.1 |
| 204 | AKIVIDU | SUNKARA PRABHUDAS | 4672346 | 2 | 314119.98 | 64.6 |
| 205 | AKIVIDU | VANTAAKULA SUBBA RAO | 4676731 | 1 | 164974.91 | 34 |
| 206 | AKIVIDU | KOTTU VEERA BHDARA RAO | 7269053 | 1 | 124879.92 | 25.1 |
| 207 | AKIVIDU | IRRINKI NAGAMANI | 7355712 | 1 | 44168.21 | 11 |
| 208 | AKIVIDU | VARADA KONDALARAO | 7370888 | 1 | 58630.95 | 11.8 |
| 209 | AKIVIDU | GORLA MUTHYALU | 7385090 | 2 | 323191.98 | 66.1 |
| 210 | AKIVIDU | ATLURI RANGARAO | 7392225 | 1 | 881310.69 | 178.2 |
| 211 | AKIVIDU | BALE NARENDRA KUMAR | 7396353 | 1 | 338333.89 | 84 |
| 212 | AKIVIDU | MUDDE SUNIL KUMAR | 7410486 | 1 | 76579.09 | 15.5 |
| 213 | AKIVIDU | MUDDE AMALA KUMARI | 7410575 | 2 | 1690463.39 | 341.9 |
| 214 | AKIVIDU | MUDDE DURGA VARA PRASAD | 7413832 | 4 | 1342568.08 | 271.7 |
| 215 | AKIVIDU | KARRI VEERABABU | 7419839 | 1 | 288667.88 | 58.7 |
| 216 | AKIVIDU | NANGEDDA SRIKANTH | 7429063 | 1 | 609105.08 | 122.3 |
| 217 | AKIVIDU | TATIPARTHI ESSAKUBABU | 7434288 | 1 | 189806.16 | 45.4 |
| 218 | AKIVIDU | GANDRETI POLA RAJU | 7445400 | 3 | 360309.39 | 74.1 |
| 219 | AKIVIDU | GUDIVAKA VARALAKSHMI | 7448226 | 1 | 396315.18 | 80.6 |
| 220 | AKIVIDU | SEELAM RAMESH | 7459569 | 1 | 215141.44 | 44.3 |
| 221 | AKIVIDU | PUTTI MANJULA DEVI | 7472549 | 1 | 709701.83 | 144.8 |
| 222 | AKIVIDU | VEGESNA GAYATHRI DEVI | 7487250 | 1 | 95297.68 | 19.4 |
| 223 | AKIVIDU | BONDA RAVI | 7561436 | 1 | 163940.97 | 39 |
| 224 | AKIVIDU | KATIKITALA MOSHE RAJU | 7561726 | 1 | 304261.88 | 61.9 |
| 225 | AKIVIDU | MANTENA SITARAMA RAJU | 7563993 | 1 | 445541.94 | 106.1 |
| 226 | AKIVIDU | BHUSHARAPU POTHURAJU | 7578264 | 1 | 624283.93 | 128.3 |
| 227 | AKIVIDU | KUTADA DURGA PRASAD | 7581033 | 1 | 54384.41 | 15 |
| 228 | AKIVIDU | PODILAPU SURESH | 7581798 | 2 | 487575.24 | 100 |
| 229 | AKIVIDU | NUKALA NAGENDRABABU | 7609206 | 4 | 547901.88 | 110.4 |
| 230 | AKIVIDU | GANTA MANIKANTA | 7611231 | 1 | 28742.27 | 7.4 |
| 231 | AKIVIDU | DASARI SURYA NARAYANA | 7617832 | 1 | 333176.55 | 83.5 |
| 232 | AKIVIDU | BONGU APPANNA | 7634293 | 2 | 414273.69 | 84.6 |
| 233 | AKIVIDU | VARRI NAGENDRA BABU | 7637720 | 1 | 228305.6 | 54.7 |
| 234 | AKIVIDU | UPPULA SRINIVASU | 7647075 | 1 | 418733.38 | 85.5 |
| 235 | AKIVIDU | YALALA SUVARTHA | 7676137 | 1 | 506022.73 | 102.5 |
| 236 | AKIVIDU | SAMBANGI MOULI MANOHAR | 7690350 | 1 | 89558.21 | 18 |
| 237 | AKIVIDU | JAKKAMPUDI SATYA SAI SIVA TEJA | 7691080 | 1 | 491927.69 | 103 |
| 238 | AKIVIDU | LAVETI NAGARAJU | 7706807 | 1 | 116934.34 | 24.1 |
| 239 | AKIVIDU | CHABATHINA RANJITH KUMAR | 7707202 | 1 | 494615.13 | 100.6 |
| 240 | AKIVIDU | JAMI BHARAT | 7721352 | 2 | 547335.35 | 111.9 |
| 241 | AKIVIDU | KANDAPU VAJRAM | 7725268 | 1 | 104379.07 | 21 |
| 242 | AKIVIDU | BETHALA RATNAVALLI | 7725878 | 2 | 230494.21 | 46.4 |
| 243 | AKIVIDU | PAILA SATYANARAYANA | 7728857 | 1 | 248834.07 | 50.2 |
| 244 | AKIVIDU | BUDDARAJU BHANU MAHENDRA VARMA | 7732296 | 2 | 253972.14 | 51.2 |
| 245 | AKIVIDU | BETHALA MANI | 7735513 | 1 | 113538.16 | 27 |
| 246 | AKIVIDU | KORASIKHA KEDARI | 7736670 | 1 | 279800.16 | 57.1 |
| 247 | AKIVIDU | KORASIKHA RANGAIAH | 7736802 | 1 | 276196.91 | 68.1 |
| 248 | AKIVIDU | TAMMISETTI SINDU | 7738735 | 1 | 154753.8 | 31.3 |
| 249 | AKIVIDU | UNNAMATLA SUHASINI | 7741671 | 1 | 409288.3 | 83 |
| 250 | AKIVIDU | YALLA YESEBU | 7742379 | 2 | 48058.65 | 10.2 |
| 251 | AKIVIDU | KANDUKURI IMMANIYELU | 7745677 | 1 | 819306.44 | 166.9 |
| 252 | AKIVIDU | ERI BHAGYARAJU | 7746282 | 3 | 640378.86 | 130.3 |
| 253 | AKIVIDU | ERI MAHESH | 7747090 | 3 | 485435.81 | 99.6 |
| 254 | AKIVIDU | JENU SRINU | 7754033 | 2 | 477840.18 | 112.3 |
| 255 | AKIVIDU | VANTAKULA ABHIRAM | 7754707 | 4 | 619810.4 | 127.5 |
| 256 | TANUKU | VEDANGI JAYARAJU | 7400012 | 1 | 50264.85 | 10.1 |
| 257 | TANUKU | MARLAPUDI VIJAYA LAKSHMI | 7473801 | 2 | 640008.79 | 129.2 |
| 258 | TANUKU | RUDRU PAVITRA | 7478613 | 1 | 198773.43 | 40.1 |
| 259 | TANUKU | RUDRU VENKATESWARA RAO | 7478678 | 1 | 99344.72 | 20.2 |
| 260 | TANUKU | GIRADA DURGA VENKATA PRASAD | 7478838 | 1 | 37530.07 | 7.8 |
| 261 | TANUKU | VADLURI VENKATA SATYA RAGHAVENDRA KUMAR | 7480671 | 1 | 36952.67 | 7.6 |
| 262 | TANUKU | MENDI THARUN | 7486060 | 1 | 27742.32 | 5.6 |
| 263 | TANUKU | MAKIREDDY PAVAN KARTHIK | 7489435 | 1 | 457692.89 | 92.4 |
| 264 | TANUKU | MOKA VIJAY KUMAR | 7493222 | 1 | 260651.21 | 53 |
| 265 | TANUKU | TAPPETLA RAMESH KUMAR | 7494130 | 2 | 164056.74 | 33.7 |
| 266 | TANUKU | DAGGU SRI HARI KIRAN | 7496480 | 1 | 118258.52 | 24 |
| 267 | TANUKU | RUDRA MOHAN BABU | 7497327 | 1 | 44351.44 | 8.9 |
| 268 | TANUKU | MUTCHERLA MANIKANTA | 7498360 | 2 | 295853.15 | 59.7 |
| 269 | TANUKU | ANUMOLU VENKATA NAGA VARA PRASAD | 7500799 | 1 | 121938.77 | 24.6 |
| 270 | TANUKU | MAMIDISETTI LAKSHMI | 7503631 | 1 | 61232.1 | 12.5 |
| 271 | TANUKU | PANDRANKI RAMESH | 7504248 | 1 | 54524.36 | 11.2 |
| 272 | TANUKU | CHETTI KISHORE | 7504628 | 1 | 268534.09 | 54 |
| 273 | TANUKU | BANDARU RAMANJANEYULU | 7508567 | 1 | 999476.27 | 206.1 |
| 274 | TANUKU | TADISETTI NAGA RAJA KIRAN | 7512956 | 2 | 213753.5 | 43 |
| 275 | TANUKU | GOLTHI HEMALAKSHMI | 7515008 | 1 | 103788.29 | 29 |
| 276 | TANUKU | PALUCHURI SIVA SANKAR | 7519510 | 1 | 146940.97 | 30 |
| 277 | TANUKU | ATTILI KRISHNARAO | 7521812 | 1 | 265976.59 | 53.8 |
| 278 | TANUKU | PANUGANTI SATYA SYAMALA VENKATA SIVA RAM | 7531724 | 1 | 663986.69 | 134 |
| 279 | TANUKU | RYALI SRINIVASA RAO | 7532389 | 1 | 532997.95 | 107.3 |
| 280 | TANUKU | UNDRAJAVARAPU RAVINDRA NATH MURTHY | 7533067 | 1 | 267414.24 | 54.1 |
| 281 | TANUKU | SANABOYINA JANARDHAN | 7533578 | 1 | 171250.8 | 34.5 |
| 282 | TANUKU | AJJARAPU BHARATA REDDI | 7533655 | 1 | 183596.75 | 37.5 |
| 283 | TANUKU | NAGARAJU CHEVURI | 7541411 | 2 | 486834.59 | 98.1 |
| 284 | TANUKU | SARIDE PALESWARA RAO | 7551698 | 1 | 35583.52 | 7.2 |
| 285 | TANUKU | CHEVURI LAKSHMI SARITHA DEVI | 7552246 | 1 | 229346.61 | 46.8 |
| 286 | TANUKU | AKKINENI SRINIVASARAO | 7556197 | 1 | 37484.67 | 7.6 |
| 287 | TANUKU | KOMMIREDDY VENKATA KISHORE | 7556775 | 1 | 607016.23 | 122.9 |
| 288 | TANUKU | PINISETTI CHAKRADHAR | 7557317 | 1 | 804797.51 | 163.3 |
| 289 | TANUKU | PINISETTI BALA TRIPURA SUNDARI | 7557326 | 1 | 808707.92 | 164.1 |
| 290 | TANUKU | KASHIEF AHMAD MOHAMMAD | 7569254 | 1 | 114308.98 | 23 |
| 291 | TANUKU | UCHULA NIRMALA | 7570220 | 1 | 134471.34 | 28.4 |
| 292 | TANUKU | GUTTA SRINIVAS | 7571005 | 1 | 273746.39 | 55.7 |
| 293 | TANUKU | TADI SATISH KUMAR | 7576396 | 1 | 277116.87 | 56.4 |
| 294 | TANUKU | SUMALATHA GUMMALLA | 7576727 | 1 | 1012672.28 | 206 |
| 295 | TANUKU | BHIMAVARAPU DILEEP | 7578106 | 1 | 108562.07 | 22 |
| 296 | TANUKU | RUDRA SUJATHA | 7578300 | 2 | 136783.05 | 27.5 |
| 297 | TANUKU | KARUTURI KUSUMALATHA | 7581426 | 1 | 131291.98 | 26.5 |
| 298 | TANUKU | MUDDALA RAVIKANTH | 7581647 | 1 | 484924.59 | 98.1 |
| 299 | TANUKU | TIKKIREDDY MAHESH REDDY | 7581747 | 1 | 312356.04 | 64.3 |
| 300 | TANUKU | BEERA RECHAL JYOTHI | 7581884 | 1 | 91631.81 | 18.7 |
| 301 | TANUKU | PANCHADARLA ESWAR KUMAR | 7595082 | 1 | 33008.53 | 7.7 |
| 302 | TANUKU | ASHA KIRAN PANDRAKA | 7598742 | 2 | 246991.07 | 50 |
| 303 | TANUKU | SHARADHA VELAGAPALLI | 7599178 | 1 | 87147.23 | 17.8 |
| 304 | TANUKU | THUMU BHASKARA SIVA KUMAR | 7600459 | 1 | 144452.79 | 29.1 |
| 305 | TANUKU | PATAKOKILA VIJAYA CHANDRA BABU | 7601856 | 1 | 347946.68 | 70 |
| 306 | TANUKU | SHAIK ZARINA | 7609943 | 1 | 202857.13 | 41.7 |
| 307 | TANUKU | TAMARAPU SRINIVAS | 7611679 | 1 | 230070.64 | 46.3 |
| 308 | TANUKU | NAIDU DEVI PRIYA | 7611781 | 2 | 468005.31 | 94.4 |
| 309 | TANUKU | MIRLYALA GOWRI | 7614465 | 1 | 119592.29 | 24.2 |
| 310 | TANUKU | BALLANKI MAHESH | 7616489 | 1 | 48784.97 | 10 |
| 311 | TANUKU | VEGI DURGAVENKATA GANESH | 7616843 | 1 | 126890.26 | 25.6 |
| 312 | TANUKU | SAI KRISHNA SAMANA | 7619946 | 2 | 368719.46 | 74.4 |
| 313 | TANUKU | MUPPIDI RAJENDRA BABU | 7620732 | 1 | 134738.61 | 27.7 |
| 314 | TANUKU | YADLAPALLI RAJESH | 7623789 | 1 | 160349.02 | 33 |
| 315 | TANUKU | MALAKA SUDHEER | 7624168 | 1 | 208909.25 | 42.5 |
| 316 | TANUKU | TAPPETLA SUBBARAYUDU | 7625373 | 1 | 1220553.85 | 246.8 |
| 317 | TANUKU | KOTHA NAGESWARA RAO | 7626605 | 2 | 1332310.81 | 269.9 |
| 318 | TANUKU | KATRAGADDA SWAMIJI ALIYAS RAJABABU | 7628255 | 1 | 179061.63 | 36 |
| 319 | TANUKU | BANDA NARENDRA KUMAR | 7628928 | 1 | 1804394.35 | 370.1 |
| 320 | TANUKU | BANDA SATYA SUSHMA | 7629036 | 1 | 2691095.82 | 552.5 |
| 321 | TANUKU | MODHUKURI ASHOK KUMAR | 7630192 | 2 | 1592079.6 | 324.5 |
| 322 | TANUKU | RATNA MALIKA NIMMALAPUDI | 7630888 | 2 | 2508197.25 | 508.6 |
| 323 | TANUKU | GODITHI HEMANTH KRISHNA | 7639010 | 1 | 1649510.46 | 341.3 |
| 324 | TANUKU | NAIDU NAGAVENKATA DURGA SURYAPRAKASH | 7641582 | 3 | 617663.71 | 125.6 |
| 325 | TANUKU | KODURI NAGESWARARAO | 7646758 | 1 | 1084721.44 | 219.4 |
| 326 | TANUKU | S S L D PRASAD HOTA | 7650671 | 1 | 378366.86 | 77.8 |
| 327 | TANUKU | VAKALAPUDI SREERAMACHANDRAMURTHY | 7655722 | 1 | 1065597.33 | 216 |
| 328 | TANUKU | MADDALA YESWANTH KUMAR | 7657479 | 1 | 150910.29 | 30.5 |
| 329 | TANUKU | KAYALA NAGA VENKATA BHUSHANAM | 7658982 | 1 | 307708.62 | 62.3 |
| 330 | TANUKU | KATARI NAGA VENKATA SITARAM | 7663962 | 1 | 224433.18 | 45.2 |
| 331 | TANUKU | VASARLA SRINIVAS | 7665167 | 1 | 76637.7 | 15.6 |
| 332 | TANUKU | YEDLAPALLI RAMBABU | 7672797 | 1 | 208402.24 | 42.3 |
| 333 | TANUKU | VEDULA RAMACHANDRA KAMESWARA SARAN | 7673514 | 1 | 2332097.94 | 472.2 |
| 334 | TANUKU | VEDULA VENKATA SIRISHA | 7673571 | 2 | 2723674.93 | 550.4 |
| 335 | TANUKU | IMMANDI KRISHNA BABU | 7674231 | 1 | 1128398.09 | 228.3 |
| 336 | TANUKU | KAMBHAMPATI MONISHA DEVI | 7686318 | 1 | 14351.83 | 2.9 |
| 337 | TANUKU | PYDI KRISHNA MOHAN | 7686943 | 2 | 2366605.13 | 479.1 |
| 338 | TANUKU | BOBBA SRINIVASU | 7694104 | 3 | 456206.35 | 92.6 |
| 339 | TANUKU | PERIKELA VISHNU SAI | 7696690 | 1 | 155147.91 | 32 |
| 340 | TANUKU | JUTTIGA HARICHANDRA PRASAD | 7698783 | 2 | 180248.94 | 37.2 |
| 341 | TANUKU | BONTHA JAYARAJU | 7699900 | 1 | 22402.65 | 4.5 |
| 342 | TANUKU | MUTYALA ASEERVAD | 7701123 | 2 | 62963.05 | 12.7 |
| 343 | TANUKU | TAADI SURESH | 7704760 | 3 | 249847.66 | 51.1 |
| 344 | TANUKU | KONDURI GANGADHARA RAGHAVENDRA SATYA SIVA KUMAR | 7718740 | 1 | 1283594.27 | 265 |
| 345 | TANUKU | JALADI SUDHAKARA RAO | 7721770 | 1 | 320297.58 | 64.5 |
| 346 | TANUKU | GALINKI SAI KUMAR | 7723985 | 1 | 213790.06 | 43 |
| 347 | TANUKU | MUDUNDI SATYANARAYANA RAJU | 7724014 | 1 | 1308387.5 | 266.7 |
| 348 | TANUKU | KAKARLA RAMA DEVI | 7727016 | 1 | 189937.44 | 39.1 |
| 349 | TANUKU | RAMAYANAM MURALI KRISHNA | 7727037 | 2 | 416876.8 | 85.9 |
| 350 | TANUKU | MANDELA SURYA KUMARI | 7727152 | 2 | 359962.75 | 73.3 |
| 351 | TANUKU | KATTA BHAVANI | 7727201 | 1 | 135878.6 | 27.4 |
| 352 | TANUKU | THUMMAGANTI POSAMMA | 7727358 | 1 | 48137.23 | 9.7 |
| 353 | TANUKU | PASUPULETI NARASIMHA SWAMY | 7727866 | 3 | 265426.84 | 54 |
| 354 | TANUKU | BORUSU LAKSHMI | 7730638 | 1 | 209808.14 | 42.2 |
| 355 | TANUKU | MARISETTI GOWTHAM | 7731290 | 4 | 705396.34 | 142.4 |
| 356 | TANUKU | ADDALA NAGESWARARAO | 7731390 | 1 | 276269.27 | 55.6 |
| 357 | TANUKU | BARLA PAVAN KUMAR | 7731455 | 1 | 186866.35 | 37.6 |
| 358 | TANUKU | DRONAMRAJU RAGHAVENDRA RAO | 7731473 | 1 | 28813.18 | 5.8 |
| 359 | TANUKU | ASHA SHAIK | 7731611 | 4 | 737318.32 | 148.9 |
| 360 | TANUKU | DENDULURI LAKSHMI | 7732995 | 1 | 314996.04 | 63.5 |
| 361 | TANUKU | PALLETI MADANA GOPALA SWAMI | 7733048 | 2 | 80882.98 | 16.3 |
| 362 | TANUKU | KONATHALA RAJA REDDY | 7733311 | 1 | 219562.97 | 61.6 |
| 363 | TANUKU | PILLI DURGA PRASAD KUMAR | 7736124 | 5 | 503411.48 | 102.7 |
| 364 | TANUKU | YANDRA MURALI | 7739296 | 2 | 78521.31 | 15.9 |
| 365 | TANUKU | PENNINTI NAGARAJU | 7739960 | 1 | 205410.6 | 41.6 |
| 366 | TANUKU | KONALA VIJAY KUMAR REDDY | 7741752 | 1 | 591695.74 | 120 |
| 367 | TANUKU | PASUPULETI RAMA KRISHNA | 7742198 | 1 | 185386.98 | 37.6 |
| 368 | TANUKU | BANDA RAMANADH SURENDRA KUMAR | 7742637 | 1 | 2701677.26 | 554.7 |
| 369 | TANUKU | PENUMARTHI YELLARAO | 7742977 | 1 | 113392.55 | 23 |
| 370 | TANUKU | NINDHRAPATI ANGAMURTHY | 7745272 | 1 | 120129.45 | 24.4 |
| 371 | TANUKU | BANDARI NAGARAJU | 7746078 | 1 | 126074.35 | 25.6 |
| 372 | TANUKU | GUNA KONDALA RAO | 7747866 | 3 | 282764.26 | 57.6 |
| 373 | TANUKU | POTHABATTULA GANGADRI | 7748773 | 2 | 272646.46 | 55.6 |
| 374 | TANUKU | KANDURI NAGASRI | 7749657 | 1 | 2700156.51 | 554.6 |
| 375 | TANUKU | PAPPAPPULLA CHINNI BABU | 7750101 | 1 | 602756.56 | 123.5 |
| 376 | TANUKU | BELLAPUKONDA NAGA RAMAKRISHNA | 7750193 | 1 | 118035.95 | 29.1 |
| 377 | TANUKU | VANACHARLA KUMARI | 7750685 | 1 | 252749.03 | 51.6 |
| 378 | TANUKU | KATTA ALIVELU MANGA | 7750716 | 2 | 901090.12 | 183.8 |
| 379 | TANUKU | BODA NARESH | 7751164 | 1 | 150550.09 | 30.7 |
| 380 | TANUKU | AVAMTSA SATYANARAYANA RAO | 7751966 | 1 | 78967.18 | 16.1 |
| 381 | TANUKU | MANDULA SUBHAKALADHAR | 7754802 | 1 | 57021.78 | 11.7 |
| 382 | DEVARAPALLI | PALLIBHATLA KRISHNABABU | 4503607 | 1 | 236131.17 | 49 |
| 383 | DEVARAPALLI | ELIGE NAGA SRINU | 4531509 | 2 | 160760.15 | 32.5 |
| 384 | DEVARAPALLI | PEDAPATI DIVYA | 4629038 | 1 | 186475.25 | 40.5 |
| 385 | DEVARAPALLI | KONDUBOINNA SRINIVASU | 4643649 | 1 | 18329.75 | 3.7 |
| 386 | DEVARAPALLI | ANIL KUMAR PAKA | 4644441 | 2 | 65385.59 | 13.3 |
| 387 | DEVARAPALLI | KATIKI RAJEEV KUMAR | 4645696 | 2 | 55120.88 | 11.2 |
| 388 | DEVARAPALLI | SHAKE RAZAK | 4646570 | 2 | 98435.08 | 19.9 |
| 389 | DEVARAPALLI | KAVALA NAGALAKSHMI | 4654795 | 2 | 346990.24 | 70.2 |
| 390 | DEVARAPALLI | CHITLA VINAY KRISHNA | 4659734 | 1 | 165659.46 | 33.6 |
| 391 | DEVARAPALLI | BADAMPUDI SURESH | 4667880 | 1 | 16510.07 | 4.4 |
| 392 | DEVARAPALLI | PONNADA NAGESWARARAO | 7528238 | 3 | 823824.88 | 166.4 |
| 393 | DEVARAPALLI | KUDIPUDI DURGA PRASAD | 7530513 | 1 | 30365.63 | 6.2 |
| 394 | DEVARAPALLI | JAGAPATHI NAGENDRA | 7533490 | 2 | 371972.82 | 75.1 |
| 395 | DEVARAPALLI | VEMANA PAPAYAMMA | 7534957 | 2 | 387357.04 | 79.2 |
| 396 | DEVARAPALLI | PEDAPATI GANGADHAR GANGADHAR | 7538907 | 1 | 122631.18 | 25.2 |
| 397 | DEVARAPALLI | TANGELLA VENKATARAMANA | 7543634 | 1 | 54732.39 | 15.6 |
| 398 | DEVARAPALLI | MOGAPARTHI SOMBABU | 7544194 | 1 | 2478959.6 | 502.6 |
| 399 | DEVARAPALLI | MOGAPARTHI VIJAYA SRI | 7546149 | 1 | 2659457.15 | 539 |
| 400 | DEVARAPALLI | PEKETI POORNA VENKATA CHANDRA SEKHAR | 7547103 | 1 | 374176.94 | 76.4 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

WEST GODAVARI | 02 February 2024

# మెగా డిఎస్సీ కాదు.. దగా డిఎస్సీ
## -50,892 పోస్టులు ఖాళీలుంటే 6,100కు నోటిఫికేషన్ ఏమిటి?
### టిడిపి అధికార ప్రతినిధి దాసరి శ్యామచంద్ర శేషు



**అమరావతి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం విడుదల చేసింది మెగా డిఎస్సీ నోటిఫికేషన్ కాదని, దగా డిఎస్సీ అని ఇది నిరుద్యోగులను వంచించటమే అని టిడిపి అధికారప్రతినిధి దాసరి శ్యామచంద్ర శేషు దుయ్యబట్టారు. కేవలం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జగన్‌రెడ్డి నిరుద్యోగుల్ని మరోసారి వంచించటానికి సిద్ధమయ్యారన్నారు. గురువారం ఆయన టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.కాగా రాష్ట్రంలో 50,892 ఉపాధ్యా పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం .. చెబితే జగన్‌రెడ్డి ప్రభుత్వం కేవలం 6,100 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వటం నిరుద్యోగులను వంచించటం కాదా? అని ప్రశ్నించారు.. రాష్ర్టనంటంలో 717 ఉపాధ్యాయ పోస్టులుమాత్రమే ఖాళీగా ఉన్నాయని ఒక సందర్భంలో మంత్రి బొత్స అబద్ధం చెప్పటం , నిరుద్యోగుల ఆశల్ని ఆవిరి చేయటమే అని అన్నారు. ఏటా మెగా డిఎస్సీ, జాబ్ క్యాలెండర్., 2.32 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయో జగన్ నిరుద్యోగులక సమాధానం చెప్పాలన్నారు. సిఎం నిర్వాకం వల్ల దేశవ్యాప్తంగా 11 శాతం నిరుద్యోగతా శాతం ఉంటే, ఎపిలో 24శాతం ఉందన్నారు.. యువతను వంచించి రాష్ట్రాన్ని నిరుద్యోగాంధ్రప్రదేశ్, మద్యాంధ్రప్రదేశ్, గంజాయాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పించలేని జగన్‌రెడ్డి చేతగానితనంతో రాష్ట్ర వ్యాప్తంగా 1745 మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోఉంటే గంజాయి, కల్తీ మద్యం తాగి సైకోలు అవుతామన్న భయంతోనే యువత ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలు వలసపోతోందని అన్నారు.

వార్త

చికిత్సకు అందని రోగం ఏదైనా ఉన్నదంటే అది అహంభావం మాత్రమే.

- వివేకానంద

# నిర్మలమ్మ పద్దుపై పెదవి విరుపు!

పార్లమెంటులోఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తాత్కాలిక బడ్జెట్ మాత్రమే కావడంతో పెద్దగా ఎవ్వరూ ఆశలు పెంచుకోలేదు. నాలుగునెలల కాలం తర్వాత మళ్లీ కొత్తప్రభుత్వం సమగ్ర బడ్జెట్‌కు రూపకల్పన జరిగే అవకాశం ఉండటంతో ఆదిశగానే అన్ని వర్గాలూ ఆలోచించాయి. 47.65 లక్షలకోట్లతోప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కొత్త తాయిలాలు ఎక్కడా కనిపించలేదు. అయితే కేటాయింపులు మాత్రం ఘనంగానే కనిపిస్తున్నాయి. అత్యవసరమైన కీలక శాఖలకు సంక్షేమ పథకాలకు ఎక్కడా అంతరాయం లేకుండా మాత్రం చూసుకున్న ఆర్థిక మంత్రి ఈసారి బడ్జెట్‌లో పిఎం కిసాన్‌నిధిని పెంచుతారని అందరూ ఆశించారు అదేమీ కనిపించకపోవడం పట్ల రైతాంగం కొంత నిరాశకు లోనయింది. రైతు సంక్షేమానికి 1.27 లక్షలకోట్లు కేటాయించారు. రసాయనాలు ఎరువులకు 1.68 లక్షలకోట్లు కేటాయింపులు జరిగాయి. ఇక సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఆశించే ప్రజాపంపిణీ, ఆహారం విభాగానికి మాత్రం 2.13 లక్షలకోట్లు కేటాయింపులు జరిపారు. సహజంగానే ఎన్నికలకు ముందుప్రవేశపెట్టిన బడ్జెట్ కావడంతో తాత్కాలిక బడ్జెట్ అయినా ఎంతో కొంత కేటాయింపులు ఉంటాయని అందరూ ఆశించారు. పన్నుశ్లాబ్‌లను మాత్రం యధాతథంగానే కొనసాగించారు. ఏడు లక్షలవరకూ ఎలాంటి పన్నులుండవని వేతన జీవులకు ఊరటనిచ్చారు. అలాగే పన్ను శ్లాబుల పరంగా కార్పొరేట్ పన్నుల్లో 30శాతం వరకూ ఇప్పటివరకూ ప్రత్యక్ష పన్నుల్లో వసూళ్లు ఉండేవి. ఇపుడు ఆ 30 శాతాన్ని 22శాతానికి తగ్గిస్తున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఇక ఎగుమతులు, దిగుమతులపై ఇచ్చే ప్రోత్సాహకాల పట్ల ప్రస్తావన రాలేదు. రవాణారంగానికి ఇచ్చే ప్రాధాన్యత కూడా కొంతపెరిగింది. ఎక్కువ మూలధన వ్యయం కేటాయింపులు పెంచడంవల్ల వనరులు పెరిగి అభివృద్ధికి ఊతం ఇస్తుంది. వీటితో పాటు నిరుద్యోగం కూడా కొంత మేర తగ్గుతుందని అంచనావేసిన కేంద్రం 11.11 లక్షల కోట్లను మూలధన వ్యయం కింద కేటాయించారు. మౌలికవనరుల వృద్ధి ఉంటేనే జాతీయ వనరుల అభివృద్ధిజరుగుతుందని భావిస్తున్న ప్రభుత్వం అందుకు సంబంధించి భారీ కేటాయింపులే చేసింది. అదేవిధంగా ఆర్థికలోటును 4.5శాతానికి తీసుకురావాలి. అప్పుడే నిధుల వినియో గంలో సమ తుల్యత పెరుగుతుంది. గత ఏడాది బడ్జెట్‌లో మూలధన వ్యయం 10 లక్షల కోట్లుగా ఉంది. అదే ఈ ఏడాది బడ్జెట్‌లో 11.11 లక్షల కోట్లకు పెంచింది. అలాగే రవాణా రంగం వృద్ధికోసం రైల్వేలకు సైతం సముచితప్రాధాన్యం ఇచ్చినట్లు కనిపిస్తోంది. మూడు కారిడార్లుగా వృద్ధిచేయ నున్నామని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. సరకు రవాణాకు ఎలాంటి అంతరాయం లేకుండా వివిధ విభాగాలకు ప్రత్యేకకారిడార్లు ఏర్పాటు చేయడంద్వారా రవాణా రంగాన్ని మరింత వృద్ధిచేయ వచ్చన్న భావనతో మూడు కారిడార్లు పనిచేస్తాయని అంచనా. వీటిలో పారిశ్రామిక రంగం, ఓడరేవుల కనెక్టివిటి, హైట్రాఫిక్ డెన్సిటీ కారిడార్లను ఏర్పాటు చేయాలనినిర్ణయించారు. అంతేకాకుండా 40 వేలవరకూ ప్రస్తుతం కొనసాగుతున్న సాధారణ బోగీలను వందే భారత్ స్థాయి బోగీలకు తీసుకు రావాలని నిర్ణయించి నట్లు కేంద్ర బడ్జెట్ స్పష్టంచేస్తోంది. అన్నింటి కంటే ఆరోగ్యరంగానికి సముచిత ప్రాధాన్యం లభించింది. కొత్తగా సర్వైకల్ క్యాన్సర్‌కు వ్యాక్సినేషన్ చేయడంతో పాటు మరిన్ని వైద్యకళాశాలలను కూడా ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. అంతేకాకుండా సామాన్యునికిసైతం కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండాలని ప్రవేశపెట్టిన ఆయుష్మాన్‌భారత్‌కు 7500 కోట్లు కేటాయించడం పట్ల కొంత హర్షం వ్యక్తం అవుతోంది. 9-14 ఏళ్ల బాలికలే ఎక్కువగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడుతున్నారన్న సర్వేలకు అనుగుణంగా ఈసారి అదనపు నిధులు కేటాయించారు. పిల్లల్లో రోగనిరోధకశక్తిని పెంచేందుకు తెచ్చిన యువిన్ ప్లాట్‌ఫామ్‌ను దేశవ్యాప్తంగా చేయాలని నిర్ణయించింది. టెక్నాలజీతోపాటు కొత్త ఆవిష్కరణలు, పరిశోధనలకు లక్షకోట్ల నిధులు కేటాయింపులు జరిపారు. మిషన్ టెక్‌కింద ఈరంగం పరిశ్రమలకు 50 ఏళ్లపాటు వడ్డీలేని రుణాలను అందిస్తారు. గత ఏడాది రెండుకోట్ల ఇళ్ల నిర్మాణం చేసామని, ఈ ఏడాది కూడా పీఎం ఆవాస్ యోజన కింద రెండుకోట్ల ఇళ్ల నిర్మాణంజరుగుతుందని ప్రకటించారు. సామాన్య మధ్యతరగతి ప్రజలకోసమే ఈసారి హౌసింగ్ స్కీమ్ కేటాయింపులు పెరిగాయి. కొత్త గృహపథకం కూడా ప్రకటించారు. కోటి ఇళ్లకు రూఫ్ టాప్ సోలార్‌పవర్‌ను ప్రకటించడంతో పాటు కొత్తగా రెండుకోట్ల ఇళ్లనిర్మాణం చేపడతామని ప్రకటించారు. మూడు కోట్ల ఇళ్లనిర్మాణ లక్ష్యం ఉందని, కోటి ఇళ్లకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌కూడా అందించాలని చెప్పిన నిర్మలమ్మ తన ప్రసంగంలో దిగువస్థాయి వర్గాలను సంతృప్తిపరచాలని ప్రయత్నించారు. పర్యాటక రంగానికిమాత్రం బడ్జెట్‌లో ప్రాధాన్యత పెరుగుతోంది. యుపిలోప్రారంభించిన అయోధ్య రామమందిరం నుంచి లక్షద్వీప్ ఇతరత్రా కీలక ప్రాంతాలను అభివృద్ధిచేయడంతోపాటు ఈశాన్య పర్యాటకరంగాన్ని వృద్ధిచేయాలన్న లక్ష్యం కనిపిస్తోంది. ఇక పెట్టుబడులప్రోత్సాహకాలకు సంబంధించి ప్రత్యేకప్రస్తావనలు లేకపోయినా గత ఏడాది బడ్జెట్‌లో ఉన్న కేటాయింపులు యధావిధిగానే కొనసాగుతాయన్న ఆశలతో కార్పొరేట్‌రంగం ఉంది. మొత్తంగాచూస్తే కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఎన్నిలకు ముందుప్రవేశపెట్టే తాత్కాలిక బడ్జెట్‌గానే ఉందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు.

తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.



శామ్యూల్ జాన్సన్

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.



జాన్‌స్టువర్ట్‌మిల్

## ప్రజావాక్కు



### దుష్ప్రభావాలకు దూరంగా..

స్మార్ట్‌ఫోన్ల ద్వారా పిల్లలు వయసుకు తగని విషయాలను తెలుసుకుంటున్నారు. పరిచయాలను పెంచుకుంటున్నారు.దీంతో చదువులు దెబ్బతింటున్నాయి. ఏకాగ్రత కోల్పోతున్న పిల్లలు ఒత్తిడి, గందరగోళానికి గురై తల్లిదండ్రులకు సమస్యగా మారుతున్నారు. ఫీజులు వసూలు, మార్కుల సాధనే తమ బాధ్యతగా పాఠశాలలు, కళాశాలలు వ్యవహరిస్తున్నాయి.మనోవైజ్ఞానిక నిపుణులతో ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలి. ఇంటా బయటా పాఠశాలల్లో నిరంతరం కనిపెడుతుండాలి.

-తూలుగు రమణారావు, అక్కారపల్లి

### నోటిఫికేషన్ విడుదల చేయాలి

గత ప్రభుత్వం జారీచేసిన 5089 టీచర్ పోస్టులకు ఖాళీగా ఉన్న మిగతా 15వేల పోస్టులు జత చేసి 20 వేల టీచర్ పోస్టులకు మెగా డీయస్సీ అనుబంధ నోటిఫికేషన్ జారీ చేసి షెడ్యూల్ ఇవ్వాలి. లక్షలాది మంది అభ్యర్థులు గత ఏడు సంవత్సరాలుగా టీచర్ పోస్టుల భర్తీ కోసం ఎదురు చూస్తున్నారు. కొత్త ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకొని లోక్‌సభ ఎన్నికల కోడ్ వచ్చేలోపే డి.యస్సీ అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలి. ఇప్పటికే 1.77 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. అనుబంధ నోటిఫికేషన్ జారీ చేసిగతంలో అప్లయ్‌చేయని అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలి. ఒకవేళ ప్రభుత్వం టీచర్లబదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ చేపట్టాలి అనుకుంటే డీ.యస్సీ షెడ్యూల్ ఇచ్చి పరీక్షలకు నాలుగు లేదా ఐదునెలల సమయం ఇచ్చి ఆలోపు టీచర్ల బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### పెరుగుతున్న అసమానతలు

ఉజ్వల, ప్రధానమంత్రి అన్న యోజన, ప్రధాన మంత్రి జన్‌దన్ యోజన లాంటి పథకాలు ఫలించి భారత్ నేడు పేదరిక రేఖలో మెరుగుపడింది. కానీ భారతదేశంలో మూడుశాతం జనాభా చేతిలో 60 శాతం సంపద పోగుపడడం వల్ల పేదరిక అసమానతలు పెరిగిపోతున్నాయి. అందువల్లనే భారత్ ఇంకా అమృతకాలంలోను మధ్యస్థ స్థాయి ఆదాయ దేశంగా ఉన్నది. కాబట్టి సుస్థిర సమ్మిళిత ఆదాయ దేశంగా పరిణమించాలి అంటే ఆదాయం వికేంద్రీకృతం కావాలి..

-భారత అవినాష్, జనగామ

### పెరుగుతున్న అసమానతలు

ఉజ్వల, ప్రధానమంత్రి అన్న యోజన, ప్రధాన మంత్రి జన్ దన్ యోజన లాంటి పథకాలు ఫలించి భారత్ నేడు పేదరిక రేఖలో మెరుగుపడింది. కానీ భారతదేశంలో మూడుశాతం జనాభా చేతిలో 60 శాతం సంపద పోగుపడడం వల్ల పేదరిక అసమానతలు పెరిగిపోతున్నాయి. అందువల్లనే భారత్ ఇంకా అమృతకాలంలోను మధ్యస్థస్థాయి ఆదాయ దేశంగా ఉన్నది. కాబట్టి సుస్థిర సమ్మిళిత ఆదాయ దేశంగా పరిణమించాలి అంటే ఆదాయం వికేంద్రీకృతం కావాలి.

-భారత అవినాష్, జనగామ

### ప్రభుత్వ బడుల్లో ఐబి సిలబస్

ఎపిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ ఐబి సిలబస్ ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం హర్షణీయం. ఈ మేరకు విద్యాశాఖ, ఐబి అధికారుల మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందం జరిగింది.ఈ ఒప్పందం ప్రకారం వచ్చే విద్యా సంవత్సరంలో ఐబి బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. 2025 జూన్ నుంచి ఒకటో తరగతిలో ఐబి సిలబస్ బోధన ప్రారంభమవుతుంది. ఏటా ఒక్కో తరగతికి సిలబస్ విస్తరిస్తారు. రాబోవు తరాలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఈ ఒప్పందం ఎంతగానో ఉపకరిస్తుంది. ఆటపాటల బోధనతో ప్రారంభమయ్యే ఐబి విధానంలో గణితం,సైన్స్, ఆర్ట్స్‌లతోపాటు మాతృభాషలు, విదేశీ భాషలు నేర్చుకోవడానికి పిల్లలకు శిక్షణ ఇస్తారు. ఈ విధానం అమలయితే విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రీడర్స్ కమిటీ ఏర్పాటు చేయాలి

గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం. అవి నేడు విజ్ఞాన కేంద్రాలుగా విరజిల్లుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రంథాలయంలో పాఠకుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. గ్రంథాలయాల అభివృద్ధికి గాను మౌలిక వసతులకు గాను దినపత్రికలు, వారపత్రికలు మ్యాగ్జిన్ పోటీ పరీక్షలకు సంబంధించిన విలువైన పుస్తకాలను ప్రభుత్వం ద్వారా పొందడం కోసం గతంలో వలె రీడర్స్ కమిటీలను నియమించాలి. రాష్ట్రంలో ఉన్న జిల్లా గ్రంథాలయాల పాలక మండలిలను ఏర్పాటు చేయాలి. గ్రంథాలయాలు సమయపాలన పాటించే విధంగా పర్యవేక్షణ అవసరం.గ్రంథాలయాలకు విద్యార్థులు యువకులు వచ్చే విధంగా ప్రోత్సహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# పదవీ కాలం ముగిసినా.. పరిష్కారం లేదా?

*గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వాలు ఇలా స్థానిక సంస్థల పాలనను నిర్వీర్యం చేస్తున్నాయి. మళ్లీ ప్రత్యేక అధికారుల పాలనలోకి పోతున్నవేళ ఎన్నో ఆశలతో ఎన్నుకున్న ఈ ప్రభుత్వమైనా పెండింగ్ బిల్లులను ఇచ్చి సర్పంచులను, స్థానిక సంస్థలను కాపాడవలసిన బాధ్యత ఉందని గమనించండి. పదవీ కాలం ముగుస్తున్నవేళ మానవతా దృక్పథంలో ఈ నిధులను విడుదల చేయాలని రాజకీయ విశ్లేషకులు, బాధిత సర్పంచులు స్థానిక సంస్థల ప్రజలు భావిస్తున్నారు. ఇక పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత నూతన ప్రభుత్వం పైనే ఉంది. వాస్తవంగా ఆయా సంస్థల పదవీకాలంలోనే నిధులు మంజూరు చేసే విధానం అమలు చేసి, సరికొత్త చరిత్రకు ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి.*



మేకిరి దామోదరం

మన దేశంలో పరిపాలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు,స్థానిక సంస్థల ద్వారా కొనసాగుతుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు క్రమం తప్పకుండా ఎన్నికలు జరుగుతుంటాయి. కానీ దేశానికి పట్టుకొమ్మలైన పల్లెలు చిన్న, మధ్యరకమైన పట్టణాల్లో స్థానిక సంస్థల పాలన సజావుగా సాగితేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనా విధానాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగి అభివృద్ధికి మార్గం సుగమవుతుంది. కానీ అనేక కారణాలతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, నిధుల విడుదల, అధికారాలు, స్థానిక సంస్థల హక్కుల రక్షణలో ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నాయి. స్థానిక సంస్థల స్వతంత్రతను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయి. అంతేకాదు స్థానిక సంస్థల పదవీకాలం ముగిసినా ఎన్నికల నిర్వహణ అనేక కారణాలతో వాయిదాలు వేస్తూ, ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగడం చూస్తున్నాం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మారినప్పుడల్లా నిధుల విడుదలలో జాప్యం జరుగుతుంది. దీని మూలంగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, వ్యక్తిగత ప్రతిష్టకుపోయి అప్పులు తెచ్చి పనులు చేస్తే నిధులు రాకపోవడం జరుగుతుంది. రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానాలతో చాలా మంది పంచాయితీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.'పల్లెలో ఈ దేశానికి పట్టు కొమ్మలన్న' గాంధీజీ మాటలు గంగలో కలిసిపోతున్నాయి. ఇలా మన తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గడిచిన పది సంవత్సరాలుగా స్థానిక సంస్థల పంచాయతీలకు సకాలంలో నిధులు ఇవ్వలేకపోయింది. మళ్లీ ప్రభుత్వం రావాలని అనేక హామీలను గుప్పించిన పంచాయతీ సర్పంచులచే పనులు చేయించి నిధులు రాకపోవడంతో 20మంది దాకా సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న వైనం చూసాం. మరోవైపు పంచాయతీల పదవీకాలం 2,ఫిబ్రవరి-2024తో ముగిసిపోవడంతో పనులు చేసిన బిల్లులు రాక నిధులు లేక సర్పంచ్‌ల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కొత్త సర్కారు ఆదుకుంటుందని సర్పంచులు ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నారు. పంచాయతీల పదవీ కాలం దగ్గర పడ్డా ఇంకా పెండింగ్‌లోనే బిల్లులున్నాయి. 14 నెలలుగా అందని ఎస్ఎఫ్‌సి నిధుల కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ 20మంది దాకా సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ప్రభుత్వాలు మారినందున పార్టీలకు అతీతంగా మా పదవీకాలం ముగిసిపోతున్నందున మేము చేసిన పనులకు బిల్లులు చెల్లించండని ఏ సర్పంచును తట్టినా మనోవేదనను వెళ్లబోస్తున్నారు. పేరుకే ఊరుకు సర్పంచనే పెద్దరికం,అప్పుల గురించి ఎవరికీచెప్పుకోలేని దౌర్భాగ్యం అన్నట్లుంది సర్పంచుల పరిస్థితి. పెండింగ్ బిల్లులు అన్నింటినీ విడుదల చేసేదాకానైనా తమ పదవీ కాలాన్ని పెంచాలని వేడుకోలు! ఫిబ్రవరి రెండో తేదీ నుంచి ప్రత్యేక అధికారుల పాలన రాబోతోంది? అంతే కాదు."ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహకాలు" ఇవ్వలేదు. మరి ఈ ప్రభుత్వమైనా గత ప్రభుత్వ హామీలను అమలు



చేస్తుందా! బిల్లులు మంజూరు చేస్తుందా? అనే ప్రశ్నకు సమాధానం పాలకుల విజ్ఞతపైనే ఆధారపడి ఉంటుంది. గ్రామ పంచాయతీ కార్యాలయాలు, స్మశాన వాటికలు, పల్లె ప్రగతి, పల్లె ప్రకృతి వనాలు,డంపింగ్ యార్డులు,సిసిరోడ్లు, డ్రైనేజీ పనులు ఇలా అనేక అభివృద్ధి పనులను సర్పంచ్‌లు చేశారు. ప్రభుత్వం నిధులు ఇస్తుందనే ధీమాతో అప్పులు చేసి మరీ చేపట్టిన పనులకు బిల్లులు రాక "కక్కలేక మింగలేక వెక్కి వెక్కి" ఏడుస్తున్నారు. రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలకు అందాల్సిన పెండింగ్ బిల్లులన్నీ కలిపితే రూ.10వేల కోట్ల దాకా ఉంటాయని సర్పంచులు గోడు వెళ్లబోసుకుంటున్నారు. స్మశాన వాటికలకు సంబంధించిన బిల్లుల్లో 10శాతం చెల్లించాల్సి ఉంది. క్రీడా ప్రాంగణాలకు కూడా బిల్లులు అందలేదు. కొత్త పంచాయతీల్లో కార్యాలయాలు లేని గ్రామాల్లో కొత్త గ్రామ పంచాయతీ కార్యాలయాలు కట్టేందుకు రాష్ట్ర సర్కారు వీరికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోయినా చేతుల నుంచి పెట్టుకొని కొందరు, అప్పులు చేసి మరికొందరు సర్పంచులు తమ హయాంలో ఊర్లో పంచాయతీ కార్యాలయం కట్టినపేరు వస్తుందనే ఉత్సుకతతో ముందడుగు వేసి పనులు పూర్తిచేయించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన జిపిల నిర్వహణలకు ఇప్పుడు బిల్లులు రాక తలలు పట్టుకుంటున్నారు. మాది చిన్న పంచాయతీ 1400 జనాభా ఉంటుంది. మా ఊర్లో ఎన్ఆర్ఈ జిఎస్ నిధులు కింద గ్రామ పంచాయితీ కార్యాలయాలు కట్టిస్తున్నాం స్లాబ్ పడింది. గోడలు అయిపోయినాయి పనులు చివరిదశలో ఉన్నాయి అంటూ ఇట్లా ఒక్కొక్క సర్పంచ్ ఒక్కొక్క రకమైన గోడును వెళ్లబోసుకుంటున్నారు. ఇటు ప్రభుత్వాల బిల్లులు ఇవ్వని పోకడలతో, మరోవైపు ప్రజల ముందు పని చేయలేదనే ఒత్తిడితో గ్రామాల్లోని వార్డుల్లో వివిధ రకాల కింద సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టిన బిల్లులు ఇవ్వని దుస్థితి.15 ఫైనాన్స్ కమిషన్ నుంచి నిధులు వస్తున్నా గ్రామపంచాయితీ మెయింటేనెన్స్,సిబ్బంది జీతాలు, కరెంటు బిల్లుల చెల్లింపు, ఇతరత్రా ఖర్చులు ఈ ఎమ్ఐల చెల్లింపులు కూడా సరిపోనిపరిస్థితి నెలకొంది. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కూడా అందట్లేదు. 20లక్షల నుంచి 25 లక్షల వరకు జిపిలకు ఇస్తామనిప్రకటించిన నిధులు గతప్రభుత్వం ఇవ్వలేదు. ఆ ఫండు వస్తుందని ఆశతో పనులు చేయించిన సర్పంచులు ఇప్పుడు బిల్లులు రాక నానాతిప్పలు పడుతున్నారు.పంచాయతీ ఎన్నికల వేళ" ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహకాలు" ఇస్తామని ఇవ్వలేదు. సర్పంచులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామాల అభివృద్ధికి రూ.10 లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. మంత్రులు, ఎమ్మెల్యేలు ముందడుగువేసి తమ నిధుల నుంచి అదనంగా మరో 10 లక్షల వరకు ఇస్తామని గొప్పలు చెప్పారు. తమ ఊర్లు మరింత అభివృద్ధి చెందుతాయని ఆశతో చాలా ఊర్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇలాంటి గ్రామ పంచాయతీలు 2,000కు పైగా ఉన్నాయి. సర్పంచ్‌ల పదవీకాలం ఫిబ్రవరి రెండో తేదీతో ముగుస్తున్నప్పటికీ రూ.10 లక్షల ప్రోత్సాహకాలు ఇప్పటి దాకా ఆ గ్రామాలకు అందలేదు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీ నీటిమీద రాతలుగానే మిగిలిపోయాయి. గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వాలు ఇలా స్థానిక సంస్థల పాలనను నిర్వీర్యం చేస్తున్నాయి. మళ్లీ ప్రత్యేక అధికారుల పాలనలోకి పోతున్న వేళ ఎన్నో ఆశలతో ఎన్నుకున్న ఈ ప్రభుత్వమైనా పెండింగ్ బిల్లులను ఇచ్చి సర్పంచులను, స్థానిక సంస్థలను కాపాడవలసిన బాధ్యత ఉందని గమనించండి. పదవీ కాలం ముగుస్తున్నవేళ మానవతా దృక్పథంలో ఈ నిధులను విడుదల చేయాలని రాజకీయ విశ్లేషకులు, బాధిత సర్పంచులు స్థానిక సంస్థల ప్రజలు భావిస్తున్నారు. ఇక పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత నూతన ప్రభుత్వం పైనే ఉంది. వాస్తవంగా ఆయా సంస్థల పదవీకాలంలోనే నిధులు మం జూరు చేసే విధానం అమలు చేసి, సరికొత్త చరిత్రకు ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి. ●

# అధికారం 'హస్త'గతానికి త్యాగాలు తప్పనిసరి!

మహమ్మద్ ఆరిఫ్

పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ అప్పుడో, ఇప్పుడో అన్న చర్చ నడుస్తున్న సందర్భంలోనే 'ఇండియా' కూటమిలో విభేదాలు బయటపడ్డాయి. పశ్చిమబెంగాల్‌లో ఒంటరిగానే పోటీ చేస్తామని టిఎంసి చీఫ్ మమతాబెనర్జీ బహిరంగంగానే ప్రకటించారు. కూటమితో సంబంధం లేకుండానే పంజాబ్‌లో తాముసైతం ఒంటరిగానే ముందుకు వెళ్తామని ఆమ్ ఆద్మీ పార్టీ నిర్ణయం తీసుకున్నది. కాంగ్రెస్ అధిష్టానంతోపాటు ఆ పార్టీ రాష్ట్రనేతల వ్యవహారశైలి వల్లే పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల్లోని అధికార పార్టీలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. గత నవంబర్‌లో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క తెలంగాణలో మాత్రమే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అప్పటివరకు అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రతిపక్షానికి పరిమితమైంది. అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్న మధ్యప్రదేశ్‌లోనూ సత్తా చాటలేకపోయింది. మిజోరంలో ఒక్క సీటుకు మాత్రమే పరిమితమైపోయింది. ఇందుకు కాంగ్రెస్ అవలంబిస్తున్న ఏకపక్ష ధోరణియే కారణమని స్పష్టంగా తెలుస్తున్నది. పొత్తులపై సరైన నిర్ణయం తీసుకోకపోవడం, త్యాగాలు చేయడానికి సిద్ధం కాకపోవడంతోనే హిందీరాష్ట్రాల్లో కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చింది. మధ్యప్రదేశ్‌లో సమాజ్ వాది పార్టీతో పొత్తు పెట్టుకునేందుకు కాంగ్రెస్ ససేమిరా అన్నది. అఖిలేష్ యాదవ్ ఎంత మొత్తుకున్నా పది సీట్లు కూడా ఇచ్చేందుకు అంగీకరించలేదు. దీంతో సమాజ్ వాది పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగింది. ఈ పరిణామం ఓట్లను చీల్చి బిజెపికి లాభాన్ని చేకూర్చింది. రాజస్థాన్‌లోనూ బిఎస్పీతో పొత్తు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఫలితాలపై ప్రభావం పడింది. ఛత్తీస్‌గఢ్‌లో ఓవర్ కాన్ఫిడెన్స్‌తో కాంగ్రెస్ బోల్తాపడింది. ఇంకా అనేక రాష్ట్రాల్లో ఇండియా కూటమిలోని పార్టీల మధ్య విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ ఔదార్యం ప్రదర్శించకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తున్నది. మహారాష్ట్రలో ఇండియా కూటమి, మహా వికాస్ అఘాడీలో భాగమైన కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన, మధ్య సీట్ల పంపకంపై ఏకాభిప్రాయం



కుదరడం లేదు. శివసేన, ఎన్సీపీలో చీలికల తర్వాత ఆ పార్టీలు బలహీనపడిపోయాయని, అందుకే ఎక్కువ సీట్లు ఇవ్వమని మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించడం ఆ పార్టీలకు ఆగ్రహం తెప్పించింది. మరోవైపు బీహార్‌లోనూ ఆర్జేడీ, కాంగ్రెస్, జేడీయూ మధ్య కూడా సీట్ల కేటాయింపు విషయంలో విభేదాలు వస్తున్నాయని చర్చ జరుగుతున్నది. అంతేకాకుండా 'ఇండియా' కూటమి ఛైర్మన్‌గా మల్లిఖార్జున్ ఖర్గేను ఎన్నుకోవడంతో కూటమి ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన బీహార్ సిఎం జనతాదళ్(యూ) అధ్యక్షుడు నితీష్ కుమార్ అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఆయన ఈ విషయాన్ని ఖండించినా నితీష్ వ్యవహార శైలిలో వచ్చిన మార్పు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియచేస్తున్నది. కమ్యూనిస్టుపార్టీలతో జాతీయస్థాయిలో కలిసివెళ్లామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నా కేరళలో అధికారంలో ఉన్న కమ్యూనిస్టు నేతలు అక్కడ కాంగ్రెస్‌కుసీట్లు ఇవ్వడానికి సిద్ధపడే అవకాశాలు లేవు. కాస్త బలమున్న పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి నడిచినా, మమతాబెనర్జీ లేకుంటే మళ్లీఓట్లు చీలి బిజెపి లాభపడే అవకాశముంది. ఇండియా కూటమిలో ఐక్యత లేకపోవడం, కాంగ్రెస్ వ్యవహారశైలిపై ఇప్పటికే జమ్ముకాశ్మీర్ మాజీ సిఎం ఒమర్‌అబ్దుల్లా సైతం అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ఒక్కఎమ్మెల్యే కూడా లేదు. అక్కడ అధికారవైసీపీ,ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలో ఇండియా కూటమిలోచేరేందుకు నిరాసక్తత కనబరుస్తున్నాయి.'ఇండియా' లో చేరేందుకు ఒడిశాలోని అధికారపార్టీ బిజెడి కూడా ముందుకు రావడంలేదు. ఉత్తరప్రదేశ్‌లోని బిఎస్పీ కూడా అంటీముట్టనట్లుగానే ఉంటున్నది.తమిళనాడులో డిఎంకె కాస్త పాజిటివ్‌గా కనిపిస్తున్నా సీట్ల పంపకంపై కాంగ్రెస్ ఇంకా ఎలాంటి చర్చలు ప్రారంభించలేదు. కూటమిలో ఉన్న ఐయూఎంఎల్, జెఎంఎం కాస్త ప్రభావం చూపగలిగే పార్టీలు.పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, బీహార్‌తోపాటు మధ్యప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్‌లలో ఓటమిని సాకుగా చూపి, ప్రాంతీయ పార్టీలు 'ఇండియా' కూటమిలో ఆధిపత్య ధోరణిని ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తున్నాయి. అనేక అంశాలపై టిఎంసి, జేడియూ,ఆర్జేడి, ఎస్పీ, ఆమ్ ఆద్మీపార్టీలు అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నాయి. ఇలాంటి సమస్యలను కాంగ్రెస్ చాకచక్యంగా పరిష్కరించి ముందుకు సాగాల్సిన అవసరమున్నది. పార్లమెంట్‌లోని మొత్తం 543 సీట్లలో 272సీట్లలో నెగ్గితేనే అధికారాన్ని సాధించవచ్చు.ఈ టార్గెట్‌ను చేరుకోవాలంటే ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు తమ పరిమితులను గుర్తుంచుకోవాల్సిన అవసరమున్నది. ●

# అభివృద్ధి పథంలో ఉన్నత విద్య!

డాక్టర్ కోలాహం రామ్‌కిశోర్

విద్యార్థులకు తగిన సంఖ్యలో కళాశాలలు అందుబాటులోఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ప్రతి పది లక్షల జనాభాకు 52 కాలేజీలతో దేశంలోనే తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. 66 కాలేజీలతో కర్ణాటక మొదటిస్థానంలో నిలిచింది. ఇక జిల్లాల పరంగా చూస్తే హైదరాబాద్‌లో 491 కాలేజీలతో దేశంలోనే మూడో స్థానంలో ఉంది. రంగారెడ్డి జిల్లా 369 కాలేజీలతో 6వ స్థానంలో నిలిచింది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన ఆల్ ఇండియా సర్వే ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎ.ఐ.ఎస్.మెచ్.ఈ 2021-22) నివేదిక వెల్లడించింది. రాష్ట్రాల వారీగా దేశంలోనే దాదాపు 24 కోట్లతో అత్యధిక జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో అధిక సంఖ్యలో 8,375 కాలేజీలు ఉన్నాయి. యూపి తర్వాత స్థానంలో మహారాష్ట్ర, కర్ణాటక, రాష్ట్రాలు ఉన్నాయని తెలిపింది.యూపిలో ఎక్కువ కాలేజీలు ఉన్నప్పటికీ ఆ రాష్ట్ర జనాభాను బట్టి చూస్తేప్రతి పది లక్షల మందికి కేవలం 30కళాశాలలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ప్రధాన మంత్రి మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో ప్రతి పది లక్షల మందికి కేవలం 29 కాలేజీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇదే సమయంలో కేవలం నాలుగు కోట్ల జనాభా మాత్రమే ఉన్న తెలంగాణలో 2,083 కాలేజీలు ఉన్నాయి. అంటే ప్రతి పదిలక్షల మందికి 52 కాలేజీలు అందుబాటులో ఉన్నట్లు లెక్క. ఈ టాప్-10 రాష్ట్రాల్లో ప్రతి పది లక్షల మంది జనాభాకు కనీసంగా 30 లేదా అంతకంటే ఎక్కువ కాలేజీలు ఉన్నట్టు నివేదిక తెలిపింది. కాగా ఏ.ఐ.ఎస్.హెచ్.ఈ కింద 328 యూనివర్సిటీలకు చెందిన 45,473 కాలేజీలు రిజిస్టరై ఉన్నాయి. ఇక కోర్సుల వారీగా చూసుకుంటే సాధారణ కాలేజీలు 60 శాతం, ఉపాధ్యాయ విద్యలో 8.07శాతం, ఇంజినీరింగ్ కాలేజీలు 8.1శాతం ఉన్నాయి.ఇక మనదేశంలో పిజి కోర్సు ఆఫర్ చేస్తున్న కాలేజీలు 14,197,పిహెచ్.డి ఉన్నకాలేజీలు 1,063 ఉన్నాయి. ఇక ఉన్నత విద్యలో ప్రవేశం పొందే ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల సంఖ్య రాష్ట్రంలో యేటా పెరుగుతూనే ఉంది. మరీ ముఖ్యంగా అమ్మాయిలు, ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాల ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా పెరుగుతుంది. ఇదే విషయాన్ని ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ సర్వే వెల్లడించింది.2017-18 నుంచి 2021-22 మధ్య ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో మొత్తం నమోదు ఆరుశాతం పెరిగింది.ఇదివరకు 34శాతం ఉండగా ఐదేళ్లలో 40.0శాతానికి చేరింది. వారిలో పురుషుల నమోదు నాలుగు శాతం పెరిగి 34.7శాతం నుంచి 38.5 శాతా



నికి, మహిళల నమోదు ఏకంగా ఏడు శాతం పెరిగి 34.1 శాతం నుంచి 41.56 శాతానికి చేరింది. ఎస్సీల మొత్తం నమోదు శాతం 30.4 శాతం నుంచి 39.2 శాతానికి చేరగా, పురుషుల నమోదు 28.6 శాతం నుంచి 34.6 శాతానికి, మహిళల నమోదు 32.4 శాతం నుండి 42.9 శాతానికి అంటే ఏకంగా పది శాతం పెరిగింది. అలాగే ఎస్టీల నమోదు శాతాన్ని పరిశీలిస్తే మొత్తం నమోదు 28.4 శాతం నుంచి 38శాతానికి చేరగా, పురుషుల నమోదు 30.2 శాతం నుంచి 39.1 శాతానికి,మహిళలను నమోదు 26.6 శాతం నుంచి 36.9 శాతానికి చేరింది. జాతీయ సగటు జి.ఈ.ఆర్ 28.4 శాతం, పురుషులకు జిఈఆర్ 28.3 శాతం, మహిళల జిఈఆర్ 28.5 శాతం మాత్రమే ఉంది. ఎస్సీ,ఎస్టీలసహా మహిళలు ఏకేటగిరిలో తీసుకున్నా తెలంగాణ జాతీయ సగటు కన్నా ఉత్తమంగా ఉండడం విశేషం. రాష్ట్రాల్లో విద్యార్థుల సంఖ్యపరంగా ఉన్నత విద్యలో మొత్తం నమోదు 2017-18 లో 14.19 లక్షలు ఉండగా, 2021-22కు వచ్చే సరికి 15.96 లక్షలకి చేరింది. అంటే 1.77లక్షల నమోదు పెరిగింది. పురుషుల నమోదు 7.35లక్షల నుంచి 7.93లక్షలకు పెరిగితే మహిళల నమోదు 6.83 లక్షల నుంచి 8.03 లక్షలకు చేరింది. ఎస్సీ 2017-18 విద్యార్థుల నమోదు మొత్తం 2.03 లక్షలుంటే 2021-22లో 2.53 లక్షలకు చేరింది. పురుషుల నమోదు 98వేల నుండి 1.19 లక్షలకు చేరితే, మహిళల నమోదు 1.05లక్షల నుంచి 1.34 లక్షలకు చేరింది. ఎస్టీల నమోదు 2017-18 నుంచి 2021-22 మధ్యకాలంలో 1.06 లక్షల నుంచి 1.37 లక్షలకు, పురుషుల నమోదు 57వేల నుంచి 72వేలకు పెరిగింది. అలాగే మహిళల ఎన్రోల్మెంట్ 48వేల నుంచి 65వేలకు పెరిగింది. ఓబిసిల నమోదు 2017-18 నుంచి 2021-22 మధ్యకాలంలో 5.96 లక్షల నుంచి 7.39 లక్షలకు చేరగా పురుషుల నమోదు 3.03 లక్షల నుంచి 3.70 లక్షలకు, మహిళల నమోదు 2.92 లక్షల నుంచి 3.68 లక్షలు పెరిగింది. ఒక రాష్ట్రంలో అత్యధిక కాలేజీలు ఉన్న వాటిల్లో మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్, టాప్5లో నిలువగా, ఆ తర్వాత ఏపి, గుజరాత్, తర్వాత తెలంగాణ 2,395 కాలేజీలతో 8వస్థానంలో ఉంది.ఉన్నత విద్య నమోదులో తెలంగాణతో సహా పలు రాష్ట్రాల్లో పురుషుల వెనక్కినెట్టి మహిళలు దూసుకుపోతున్నారు. కేరళ, తెలంగాణ, హర్యానా, అసోం, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకాశ్మీర్,మేఘాలయ, ఛత్తీస్‌గఢ్‌లలో పురుషుల కన్నా మహిళల నమోదు అధికంగాఉంది. కేంద్ర పాలిత ప్రాంతాలను మినహాయిస్తే అత్యధికంగా నమోదు శాతం గల రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగోస్థానంలో ఉంది. తమిళనాడు 47,హిమాచల్‌ప్రదేశ్ 43.1 శాతం,ఉత్తరాఖండ్ 41.8శాతం, కేరళ 41.3 శాతం, తెలంగాణ 40శాతం వరుస టాప్ 5లో నిలిచాయి. ●

# వచ్చే ఐదేళ్లలో మరింత ప్రగతి

## సుస్థిర అభివృద్ధికి ఆర్థిక విధానాలే అజెండా

## బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి సీతారామన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** భారత్‌లో వచ్చే ఐదేళ్లలో అద్భుత ప్రగతిని సాధించబోతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రకటించారు. సుస్థిర అభివృద్ధి అజెండాగా ఆర్థికవిధానాలుంటా యన్నారు. పార్లమెంటులో గురువారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌నుప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి తన బడ్జెట్‌ప్రసంగంలో ప్రజాస్వామ్యం, భౌగోళిక స్వరూపం, భిన్నత్వంలో ఏకత్వం త్రయానికి దేశప్రజల ఆకాంక్షలను సాకారంచేసే సత్తా ఉంద న్నారు. గడచిన పదేళ్లలో గుణాత్మక మార్పులు వచ్చాయన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంస్కరణలు మంచి ఫలితాలిస్తున్నాయ న్నారు. భవిష్యత్తుపై ఆశతో దేశప్రజలున్నారు. ఉచిత రేషన్ ఇస్తున్నామని, సుమారు 80 కోట్ల మందికి లబ్దిచేకూరుతున్నదని రైతులకు కనీస మద్దతుధర ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచే స్తున్నట్లు తెలిపారు. సామాజిక న్యాయం గతంలో నినాదంగా మాత్రమే ఉందని, మేం దాన్ని అమలుచేసి చూపిస్తున్నట్లు తెలిపారు. వ్యవస్థీకృత అసమానతలు నిర్మూలిస్తున్నట్లు తెలిపారు. పేదలు, మహిళలు,యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టిపెట్టిందని, గడచిన పదేళ్లలో 25కోట్లమందిని పేదరికం నుంచి విముక్తికల్పించామన్నారు. పిఎం స్వనిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు మంజూరుచేసామని, మరో 2.3 లక్షలమందికి కొత్తరుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రత్యక్ష నగదు బదిలీద్వారా జన్‌ధన్‌ఖాతాలకు రూ.34 లక్షలకోట్లు బదిలీచేసామన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2.7 లక్షలకోట్లు ఆదా అయిందని తెలిపారు. స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్లమంది యువకులకు నైపుణ్య శిక్షణ అందించామని, పీఎం ముద్రయోజన కింద 22.5 లక్షలకోట్లు విలువచేసే 43 కోట్లరుణాలు మంజూరుచేసామన్నారు. అదే విధంగా 11.8 కోట్లమందికి ఏటా పిఎం కిసాన్ నిధిద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. పిఎం ఫసల్‌బీమా యోజన కింద నాలుగు కోట్లమంది రైతులకు పంటబీమా సాయం అందుతోందన్నారు.

జాతీయ విద్యావిధానం అమలుకు వచ్చాక మూడువేల ఐటిఐలు,ఏటు ఐఐటిలు, 16 ట్రిపుల్ ఐటిలు, 15 ఎయిమ్స్‌లు, 390 విశ్వవిద్యాలయాలను ఏర్పాటుచేసామని నిర్మలా సీతారామన్ తెలిపారు. గత పదేళ్లలో ఉన్నత విద్యలో మహిళల నమోదు 28శాతం పెరిగిందన్నారు.పన్నుల వ్యవస్థలో తెచ్చిన కీలక సంస్కరణల వల్ల పన్నుచెల్లింపుదారుల సంఖ్య పెరిగిందన్నారు. డిజిటల్ ఇండియా నేడు భారత్ ఆర్థిక వ్యవస్థ సంఘటితం అవడానికి ఎంతోకీలకంగా నిలిచిందన్నారు. మూలధన పెట్టుబడులకు గిఫ్ట్ ఒక ప్రధాన మార్గం అయిం దన్నారు. ద్రవ్యోల్బణం అదుపులోకి వచినచందని, ఆధునిక మౌలిక సదుపాయాలే వికసిత్‌భారత్ విజన్ అని ఆశావహ జిల్లాల అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సాయం చేస్తుందని, తూర్పున ఉన్న రాష్ట్రాలు భారత అభివృద్ధిలో కీలకభూమిక పోషించే విధంగా కృషిజరుగుతున్నదని ఆర్థికమంత్రి వివరించారు.

## 300 యూనిట్ల సోలార్ విద్యుత్ ఉచితం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. డిజిటల్ రూపంలోనే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతా రామన్ ఇది ప్రజల బడ్జెట్ అని, గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ అద్భుత ప్రగతిని సాధించిందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ సార థ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీస్తుం దని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశం లోని ప్రజలందరి అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని, గత పదేళ్లలో భారతదేశ ఆర్థిక పరి స్థితి ఉన్నతస్థాయికి చేరుకుందని నిర్మలా సీతా రామన్ పేర్కొన్నారు. ఇక బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన చేశారు. కరెంట్ కష్టాలులేని దేశ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. దేశంలో కోటి ఇండ్లపై సోలార్ సెటప్స్‌ను ఏర్పాటు చేస్తామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ప్రతి ఇంటికి 300 యూనిట్ల సోలార్ విద్యుత్ ఉచితంగా అందిస్తామని బడ్జెట్ ప్రసంగంలో నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దీని వల్ల ప్రతి కుటుంబానికి ప్రతి సంవత్సరం 15వేల నుంచి 18వేల రూపాయలు ఆదా అవు తుందని ఆమె పేర్కొన్నారు. దేశంలోని ప్రజల కరెంటు కష్టాలను, కరెంటు ఛార్జీల బాదుడును తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటనతో అర్థమవుతుంది. అయితే సోలార్ సెటప్స్ వల్ల ఉత్పత్తి అయిన విద్యుత్తులో ప్రజల అవసరాలకు పోగా మిగిలిన విద్యుత్తును పంపిణీ సంస్థలకు విక్రయించవచ్చు అని నిర్మలా సీతారామన్ తెలిపారు. అంతేకాకుండా గత పదేళ్లలో అందరికీ ఇల్లు, గ్యాస్, నీళ్ల ఇచ్చామని శతాబ్దంలోని అతిపెద్ద సంక్షోభం అయిన కరోనాను ఎదుర్కొన్నామని అభివృద్ధిని సాధించా మని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్ ఇదే తమ మంత్రమని నిర్మలాసీతారామన్ తెలిపారు.

## సర్వైకల్ కేన్సర్‌కు వ్యాక్సినేషన్

## మరిన్ని మెడికల్ కాలేజీలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈసారి పెద్దగా కీలకపథకాల జోలికి వెళ్లని విత్త మంత్రి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించారు. దీంతోపాటు ఆరోగ్య సంరక్షణ రంగానికి సంబంధించి కొన్ని ప్రకట నలు చేశారు. బాలికల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు కొత్తగా మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వైద్యులుగా ప్రజలకు సేవ చేయాలని చాలా మంది యువత ఆశ పడుతున్నారు. అందుకే, ప్రస్తుతమున్న మౌలిక సదుపాయాలను ఉపయోగించుకుని మరిన్ని వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తాం. ఈ అంశాన్ని పరిశీలించి సంబంధిత సిఫార్సులు చేసేందుకు ఓ కమిటీని నియమిస్తాం. 9,14 ఏళ్ల బాలికలు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ బారిన పడకుండా ఉండేలా వ్యాక్సినేషన్‌పై దృష్టి సారిస్తాం. పిల్లల్లో రోగ నిరోధకత పెంచడం కోసం తీసుకొచ్చిన మిషన్ ఇంద్రధనస్సును నిర్వహించేందుకు కొత్తగా ఏర్పాటు చేసిన యు విన్ ప్లాట్‌ఫామ్‌ను దేశవ్యాప్తంగా విస్తరిస్తాం. మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ కోసం అమలు చేస్తున్న పథకాలను సమగ్ర ప్రోగ్రామ్ కిందకు తీసుకొస్తాం. సాక్షమ్ అంగన్‌వాడీ పథకం కింద అంగన్వాడీ కేంద్రాలను ఆధునీకరిస్తాం. చిన్నారుల ఎదుగుదల కోసం పోషకాహార పంపిణీని మెరుగ్గా అందించేందుకు పోషణ్ 2.0 కార్యక్రమాన్ని అప్‌గ్రేడ్ చేస్తాం.

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సంరక్షణ పథకాన్ని ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు విస్తరిస్తాం. ప్రపంచ మహిళా జనాభాలో 16 శాతం మంది భారత్‌లోనే ఉన్నారు. సర్వైకల్ క్యాన్సర్ బారిన పడుతున్న ప్రతి నలుగురిలో ఒకరు మనదేశంలోనే ఉండటం గమనార్హం. ఇక, ఈ వ్యాధి కారణంగా మరణిస్తున్న వారిలో మూడో వంతు భారతీయ మహిళలే. తాజా గణాంకాల ప్రకారం యేటా దేశంలో 80 వేల మంది గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ బారిన పడుతున్నారు. 35 వేల మంది ఈ వ్యాధి కారణంగా మరణిస్తున్నట్లు తేలింది.



# 2024 - కేంద్ర మధ్యంతర బడ్జెట్



గురువారం బడ్జెట్ సమర్పణకు ముందు రాష్ట్రపతి ముర్ముతో ఆర్థికమంత్రి సీతారామన్, శాఖ అధికారులు

## వందే భారత్ స్థాయికి 40వేల సాధారణ కోచ్‌లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు 40వేల సాధారణ బోగీలను వందే భారత్ ప్రమాణాలకు అనుగుణంగా మార్చనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్ 2024ను ప్రవేశపెడుతూ ఆమె ఈ ప్రకటన చేశారు. దేశ ఆర్థికాభివృద్ధికి భారతీయ రైల్వే ఒక చోదక శక్తిగా పేర్కొన్న విత్త మంత్రి, ఆ శాఖను మూడు ప్రధాన ఆర్థిక కారిడార్‌లుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మొదటిది, 'ఇంధన, ఖనిజాలు, సిమెంట్ నడవా' కాగా, రెండోది 'నౌకా అనుసంధాన నడవా', మూడోది 'ట్రాఫిక్ డెన్సిటీ కారిడార్' (రవాణా సాంద్రత నడవా)గా పేర్కొన్నారు. వీటిని ప్రధాని 'గతిశక్తి పథకం' కింద గుర్తించి వివిధ మార్గాల ద్వారా అనుసంధానించనున్నట్లు తెలిపారు. రవాణా సాంద్రత నడవాల ద్వారా ప్యాసింజర్ రైళ్ల కార్యకలాపాలు మెరుగుపరిచి వేగవంతమైన, సురక్షితమైన రైలు సర్వీసులు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇందులో భాగంగా వందే భారత్ వంటి సెమీ-హైస్పీడ్ రైళ్లను ఇప్పటికే రైల్వే శాఖ ప్రవేశపెట్టింది. విడతల వారీగా వీటి సర్వీసులను దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది.

## • మూలధన వ్యయం రూ. 11.11 లక్షల కోట్లు • గత బడ్జెట్ కంటె పెరిగిన కేటాయింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎన్నికల వ్యయం ముందు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం మరోసారి మౌలిక వసతుల కల్పనపై దృష్టిసారించింది. 2024 ఆర్థిక సంవత్స రానికి గాను తాత్కాలిక బడ్జెట్‌లో మూలధన వ్యయాన్ని మరింత పెంచింది. గతేడాదితో పోలిస్తే 11.11 శాతం మేర కేటాయింపులు పెంచి రూ.11.11 లక్షల కోట్లు కేటాయించింది. ఈ మేరకు ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. 2022,23 బడ్జెట్‌లో రూ.7.36 లక్షల కోట్లుగా ఉన్న మూలధన వ్యయం 2023,24లో ఏకంగా 30 శాతం పెంచి రూ.10 లక్షల కోట్లకు చేర్చిన సంగతి తెలిసిందే. రైల్వేను మూడు కారిడార్లుగా అభివృద్ధి చేయనున్నట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఎనర్జీ, మినరల్, సిమెంట్ కారిడార్, పోర్ట్ కనెక్టివిటీ కారిడార్స్, హై ట్రాఫిక్ డెన్సిటీ కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల సరకు రవాణా సామర్థ్యం మెరుగ వడంతో పాటు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. 40 వేల సాధారణ బోగీలను వందే భారత్ స్థాయికి తీసుకురావడం ద్వారా ప్రయాణి కుల భద్రత, సౌకర్యాలు మెరుగుకానున్నాయని చెప్పారు. దేశంలో ఎయిర్‌పోర్టుల విస్తరణ, కొత్త విమానాశ్రయాల అభివృద్ధిని వేగవంతం చేయను న్నట్లు నిర్మలాసీతారామన్ ప్రకటించారు. గత పదేళ్లలో విమానాశ్రయాలు రెట్టింపు చేసి 149కి పెంచినట్లు తెలిపారు. దేశీయ విమానయాన సంస్థలు వెయ్యి కొత్త విమానాలకు ఆర్డర్ పెట్టినట్లు వివరించారు. ప్రపంచంలోనే పౌరవిమానయాన రంగంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఉడాన్ స్కీమ్ ద్వారా 517 కొత్త రూట్లు అందుబాటులో వచ్చాయని, 1.3 కోట్ల మంది ప్రయాణికులు ఆయా మార్గాల్లో ప్రయాణం సాగించారని చెప్పారు. జాతీయరహదారుల కోసం బడ్జెట్‌లో ఈసారి రూ.2.78 లక్షల కోట్లు కేటాయించారు. 2023,24 బడ్జెట్‌లో ఈ మొత్తం రూ.2.70 లక్షల కోట్లుగా ఉంది. ఎన్‌హెచ్ఎఐకి బడ్జెట్‌లో రూ.1.67 లక్షల నుంచి రూ.1.68 లక్షల కోట్లకుకేటాయింపులు పెంచారు.

దేశంలో జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్ వే రహదారుల నిర్మాణ బాధ్యతను ఎన్‌హెచ్ఎఐ, నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు చూస్తుంటాయి. దేశంలో విద్యుత్ వాహనాలకు ఊతం ఇచ్చేందుకు ఛార్జింగ్ మౌలిక వసతుల కల్పన, తయారీని ప్రోత్సహించేందుకు నిర్ణయించింది. ఛార్జింగ్, తయారీ మౌలికవసతులను ప్రోత్సహిం చాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ముఖ్యంగా ప్రజారవాణాకు వినియోగించే ఇ-బస్సులకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు.

## ఎవరికి లాభం ?ఎవరికి నష్టం?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1 :** ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో మధ్యతరగతి రైతులకు సానుకూలంగా ప్రకటనలు వెలువడ్డాయి. కానీ,కొన్ని రంగాల వారికి ఆశించిన ప్రకటనలు రాలేదు.కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. కొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్న వేళ రైతులు, పేదలను ఆకర్షించేలా కేంద్ర పద్దులో కొన్ని ప్రకటనలు వెలువడ్డాయి.పర్యాటకం, హౌసింగ్ రంగాల అభివృద్ధి పద్దుతో ఎవరికి లాభం ఎవరిక నష్టం? ఓ సారి చూద్దాం.బడ్జెట్ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం దక్కింది. సాగులో ప్రైవేటు,ప్రభుత్వ పెట్టుబడులు పెంచే దిశగా, నూనెగింజల ఉత్పత్తిలో స్వాలంబన సాధించేలా కేంద్రం ప్రకటనలు చేసింది. దీంతోపాటు పాడిరైతుల అభివృద్ధి, మత్స్యసం పద పెంచేందుకు పథకాలను తీసుకురానుంది. బస్తీలు, అద్దె ఇళ్లలో నివసించేవారు తమ సొంతింటి కలను సాకారం చేసుకునే దిశగా 'హౌసింగ్ స్కీమ్'ను తీసుకురానున్నారు. సామాన్యులపై విద్యుత్తు బిల్లుల భారం తగ్గించేలా 'రూఫ్ టాప్ సోలారైజేషన్' పథకాన్ని అమలు చేయనున్నారు. పద్దులో పర్యాటక రంగానికి కేంద్రం పెద్ద పీట వేసింది. పర్యటన కేంద్రా లను అభివృద్ధి చేసి,ప్రపంచ స్థాయిలో మార్కెట్ కల్పించేలా రాష్ట్రాలను ప్రోత్సహించనుంది. ఇందుకోసం దీర్ఘకాల వడ్డీ రహిత రుణాలను ఇవ్వ నుంది. మౌలిక వసతుల రంగానికి 11.11శాతం వృద్ధితో ర.11.11 లక్షల కోట్లను కేటాయించారు. అయితే, ఈ రంగంలో ఉన్న సవాళ్లను పరిష్కరించేందుకు ఈ పెట్టుబడులు మరింత పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. దేశంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని మరింత పెంచాలని కేంద్రం భావిస్తోంది. కానీ,ఇందుకు అవసరమైన 1,2 బిలియన్ డాలర్ల సబ్సిడీ ప్రోగ్రామ్ డాలర్ల సబ్సిడీ ప్రోగ్రామ్ ఈ ఏడాది మార్చితో ముగియనుంది. దీని పొడిగింపుపై బడ్జెట్ ప్రకటన చేయలేదు. బంగారం దిగుమతులపై ప్రస్తుతం 15శాతం సుంకం విధిస్తోంది. దీని వల్ల దేశంలోకి పసిడి అక్రమ రవాణా పెరిగిందని.. సుంకాన్ని తగ్గించాలని పరిశ్రమ వర్గాలు డిమాండ్ చేశాయి. కానీ, ఇందుకుఅనుగుణంగా బడ్జెట్‌లో ఎలాంటి ప్రకటనా వెలువడ లేదు. ఈ నేపథ్యంలోనే స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ ఆయా షేర్లు నష్టపోతాయి. పద్దులో వేతన జీవులకు ఊరట లభించలేదు. ఎన్నికల నేపథ్యంలో పన్ను విధానాల్లో మార్పుల జోలికి కేంద్రం వెళ్లలేదు. అయితే, ప్రత్యక్ష పన్నులకు సంబంధించి వివాదస్పద డిమాండ్ నోటీసులు అందుకున్న వారికి ఉపశమనం కల్పించారు.


## వచ్చే ఐదేళ్లలో 2 కోట్ల పక్కాగృహాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** లోక్‌సభ ఎన్నికలకు ముందు మధ్యంతర బడ్జెట్ 2024 ప్రకటనలో అద్దె ఇళ్లలో నివసించే వారితో పాటు మురికివాడలు లేదా అనధికార కాలనీల్లో నివసించే వారి కోసం ప్రభుత్వం గృహనిర్మాణ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించారు. అందరికి హౌసింగ్ మిషన్ కింద ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, అర్బన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన రూరల్ లేదా గ్రామీణ పథకాలు ఉన్నాయి. పిఎంఎవై, రూరల్ కింద 30 మిలియన్ల ఇళ్లను నిర్మించారని, కుటుంబాల సంఖ్య పెరగడం వల్ల తలెత్తే డిమాండ్‌ను తీర్చడానికి వచ్చే ఐదేళ్లలో 20 మిలియన్స్ లేదా 2 కోట్ల ఇళ్లను చేపట్టనున్నట్లు నిర్మలా సీతారామన్ వెల్లడించారు. మధ్య తరగతి ప్రజల కోసం కొత్త గృహనిర్మాణ పథకంపై, అర్హులైన మధ్యతరగతి ప్రజలు స్వంత గృహా లను కొనుగోలు చేయడానికి లేదా నిర్మించడానికి ప్రభుత్వం గృహనిర్మాణ పథ కాన్ని ప్రారంభిస్తుందని కేంద్ర మంత్రి వెల్లడిం చారు. ప్రధానమంత్రి అవాస్ యోజన పథకానికి కేంద్ర బడ్జెట్ 2023లో ఏకంగా రూ.79000కోట్లు కేటాయించింది. ఇది అంతకు ముందు ప్రవేశపెట్టగా బడ్జెట్ కంటే 66 శాతంఎక్కువ. ఇందులో అందరికీ హౌసింగ్ మిషన్‌ను వేగవంతం చేయడానికి పిఎంఎవై, అర్బన్‌కు రూ.25,103 కోట్లు కేటాయించారు. మిగిలిన మొత్తం పిఎంఎవై రూరల్ పథకానికి కేటాయించారు.

## విశాఖ రైల్వేజోన్ డిపిఆర్ సిద్ధం

### ఎపి ప్రభుత్వం భూమి ఇవ్వలేదు: రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

**విజయవాడ, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో రైల్వేస్ అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తి దృష్టితో పనిచేస్తుందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.ఆంధ్రాలో విశాఖ జోన్ ఏర్పాటు సంబంధించి ఇంకా స్థల సమీకరణ పూర్తి కావాల్సి ఉందన్నారు. తాత్కాలిక బడ్జెట్‌లో ఎపిలో రైల్వే అభివృద్ధికి రూ.9.138 కోట్లు, తెలంగాణకు రూ.5,071 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. విశాఖపట్నం రైల్వే జోన్ ఏర్పాటుకు 53 ఎకరాల భూమిని కేటాయించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఇప్పటికే అడిగామని, అయితే ప్రభుత్వం ఇంకా అప్పగించటేదని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. జోన్ ఏర్పాటుకు డిపిఆర్ సిద్ధమైందని. భూమి ఇస్తే



పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారం లోకి రాకముందు 2009 నుంచి 2014 వరకు ఉమ్మడి ఏపీలో రైల్వే అభివృద్ధికి రూ.886 కోట్ల నిధులు ఇవ్వగా ప్రస్తుత బడ్జెట్లో ఒక్క ఎపికే రూ.9,138కోట్లు కేటాయించామని తెలిపారు. ఆంధ్రాలో ఏడాదికి 240 కి.మీ మేర నూతన ట్రాక్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. 98 శాతం లైన్ల విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయ న్నారు. ఇక తెలంగాణలో రైల్వేల కోసం రూ.5,071 కోట్లు కేటాయించినట్లు అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద శాతం విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయన్నారు. గత పదేళ్లలో వివిధ చోట్ల 414 ఫ్లైఓవర్లు అండర్ పాసేజ్‌లు నిర్మించినట్లు తెలిపారు. రైల్వేపై రాష్ట్రంలో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయ న్నారు. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేసినట్లు గుర్తు చేసిన ఆయన, పనులు జరుగుతున్నట్లు చెప్పారు.

## 58 నిమిషాల్లోనే ప్రసంగం పూర్తి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ప్రవేశపెట్టిన బడ్జెట్‌పరంగా ఈసారి ఆర్థిక మంత్రి కొన్ని ప్రత్యేకతలు మూటగట్టు కున్నారు. ప్రత్యేకించి గతంలో ఎన్నడూలేని విధంగా ఆమె బడ్జెట్‌ప్రసంగం 58 నిమిషాల్లోనే ముగించారు. ఆమె బడ్జెట్‌ప్రధాన ప్రసంగాన్ని ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. గంట లోపే ఆమెప్రసంగం ముగించారు. 58 నిమిషాల్లోనే ముగించి అతి స్వల్పవ్యవధి ఉన్న బడ్జెట్ ప్రసంగంచేసిన మంత్రిగా రికార్డు సాధించారు. ఇప్పటివరకూ నిర్మలా సీతా రామన్ ఆరు బడ్జెట్‌లుప్రవేశపెట్టారు.

2023లో ఆమె బడ్జెట్‌ప్రసంగం 87 నిమిషాల పాటు కొనసాగింది. 2017లో రెండు గంటల 17 నిమిషాలు, 2020లో 2.40 గంటలు, 2021లో 1.50 గంటలపాటు ఆర్థికమంత్రి ప్రసంగం జరిగింది. 2022లో 93 నిమిషాలు కొనసాగితే 2023లో 87 నిమిషాలుకొన సాగింది. ఈసారిమాత్రం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో 58 నిమిషాలపాటుమాత్రమే ప్రసంగం నడిచింది. అత్యంత సుదీర్ఘ సమయం భారీ నిడివి ఉన్న బడ్జెట్‌ప్రసంగాన్ని నిర్మలా సీతారామన్ 2020లో 2.40 గంటలపాటు కొనసాగించారు.


## కోనసీమ రైలుకి రూ.300 కోట్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** 2024 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌లో కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్‌కు రూ.300 కోట్లు కేటాయించారు. ఈ చిరకాల రైల్వే ప్రాజెక్టుకి నిధులు కేటాయించిన కేంద్ర బిజెపి ప్రభుత్వానికి కెఆర్ఎస్ఎస్‌తో పాటు రైల్వే సాధన సంఘాలు, ప్రజల నుంచి హర్షాతి రేకాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ మిగిలిన స్థల సేకరణ త్వరగా పూర్తయితే, ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతాయని కోనసీమ రైల్వే సాధన సమితి ఆశాభావం వ్యక్తం చేసింది.

కెఆర్ ఎస్ఎస్ కన్వీనర్ డాక్టర్ ఇఆర్ సుబ్ర హ్మణ్యం, నాయకులు ఎంఎల్సీ కుడిపూడి సూర్యనారా యణ రావు, కె.తాతాజీ, సప్పా నాగేశ్వరరావు, బిఎస్ మూర్తి, ఉప్పుగంటి భాస్కర రావు, తదితరులు ఉన్నారు.

## వ్యవసాయానికి 1.27 లక్షల కోట్లు

### ఎరువులు, రసాయనాలకు రూ.1.68 లక్షల కోట్లు



**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024 మధ్యంతర బడ్జెట్‌లో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది. రైతులపై వరాల జల్లు కురిపించింది. అంతేకాకుండా వ్యవసాయ అనుబంధ రంగాలు, రైతుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా వ్యవసాయం, రైతుల సంక్షేమానికి 1.27 లక్షల కోట్ల రూపాయ లను కేటాయింపులు చేసింది. మద్దతు ధరలు, పెట్టుబడి రాయితీలతో రైతులకు పలు ప్రయోజ నాలు కల్పించింది. పశుపోషణ, మత్స్య సాగు, పాడి పరిశ్రమ రుణాలకు ప్రాధాన్యం ఇచ్చింది. మోదీ సర్కార్ 11.8 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం పరిధిలోకి తెచ్చి ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించింది. అలాగే 4.5 కోట్ల మందికి బీమా సౌకర్యాన్ని ఇప్పటికే కల్పించింది. అలాగే సాగుకు అవసర మైన ఎరువులు, క్రిమి సంహారిక మందులు, రసాయనాల నిమిత్తం 1.68 లక్షల కోట్ల రూపా యలను బడ్జెట్‌లో కేటాయింపులుజరిపింది. నూతన పరిజ్ఞానం, మార్కెట్ వ్యవస్థ అనుసం ధానంతో వ్యవసాయ రంగాలకు కొత్త ఆదాయ మార్గాలకు రూపకల్పన చేసింది. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతను తీసుకొచ్చి పంటల ఉత్పత్తులకు విలువ జోడింపు ద్వారా కొత్త విధానాలను అందుబాటులోకి తీసుకురా నుంది. అంతేకాకుండా వృధాను అరికట్టి రైతు లకు అధిక ఆదాయాన్ని సమకూర్చే పథకాలను అమలు చేయనుంది. వ్యవసాయ ఉత్పత్తుల కోసం గిడ్డంగులు, ప్రాసెసింగ్ కోసం ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు నూనె గింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఒక కొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. ఇదే సమ యంలో వ్యవసాయ అనుబంధ రంగం పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రణాళిక రూపొందిం చింది. రాష్ట్రీయ డెయిరీ ప్రాసెసింగ్, గోకుల్ మిషన్ ద్వారా డెయిరీ ప్రాసెసింగ్‌కు ఆర్థిక సహాయాన్ని అందించనుంది. వికేంద్రీకృత నిల్వ సామర్థ్యాన్ని రైతుల కోసం గోవర్ధన్ పథకం కింద కొత్తగా 500 వేస్ట్ టు వేల్త్ బయోగ్యాస్ ప్లాంట్ లను నిర్మిస్తామని ప్రకటించింది. ఇందు కోసం 10 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. వచ్చే మూడేళ్లలో కోటి మంది రైతులు సేంద్రియ వ్యవసాయం చేసేందుకు వీలుగా 10 వేల బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్లను ఏర్పాటు చేయనుంది.

## లక్షద్వీప్‌తోపాటు పర్యాటకరంగానికి ప్రోత్సాహం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి1:** లక్షద్వీప్‌తో పాటు భారత్‌లో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా లక్షద్వీప్‌పై స్పందించారు.పర్యాటక రంగానికి ప్రోత్సాహాన్ని అందించేందుకు లక్షద్వీప్‌తో సహా ఇతర దీవుల్లో ఫ్లోర్ కనెక్టివిటీ, టూరిజం ఇన్‌ఫ్రా, ఇతర సౌకర్యాల కోసం ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు తెలిపారు. దేశంలో ఆధ్యాత్మిక పర్యాటకానికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ఆర్థిక మంత్రి అన్నారు. పర్యాటక రంగంలోనే అద్భుతమైన అవకాశాలున్నాయని, విదేశీ పర్యాటలను ఆకర్షించేందుకు ఐకానిక్ టూరిస్ట్ సెంటర్ల అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని సీతారామన్ ప్రకటించారు. పర్యాటక రంగంలో విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తామన్నారు. ఇక మూడోసారి బీజేపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుంద విశ్వాసం వ్యక్తం చేశారు.'జులై నెలలో పూర్తి బడ్జెట్‌లో వికసిత భారత్‌కోసం ప్రభుత్వం ఒక వివరణాత్మక రోడ్‌మ్యాప్‌ను అందజేస్తుంది' అన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పడే వరకు మధ్యంతర బడ్జెట్ ఆర్థిక అవసరాలను తీర్చనున్నది. కొత్త ప్రభుత్వంపూర్తి స్థాయిలో బడ్జెట్ పెట్టనుంది.బడ్జెట్ ప్రసంగం ప్రారంభంలో కేంద్ర మంత్రి కేంద్రం తీసుకువచ్చిన విధానాలు మూడోసారి బీజేపీని అధికారంలోకి తీసుకవచ్చేందుకు సహాయపడతాయన్నారు. ఇదిలా ఉండగా .. ఇటీవల భారత్-మాల్దీవుల మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోడీ లక్షద్వీప్‌లో పర్యటించిన తార్వత మాల్దీవులకు చెందిన మంత్రులు ప్రధానితోపాటు భారత్‌పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత చాలా మంది భారతీయులు, సెలబ్రిటీలు మాల్దీవుల పర్యటనను రద్దు చేస్తూ నిర్ణం తీసుకున్నారు. లక్షద్వీప్‌ని సందర్శించాలంటూ పిలుపు నిచ్చారు.

# రూ.7.23 కోట్ల నగదు పట్టివేత

## - నిందితులంతా బంగారు వ్యాపారులు

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త** ఎటువంటి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.7,23,50,000 శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పోలీసు తనిఖీల్లో పట్టుకున్నారు. ఈ తనిఖీల్లో నగదుతో వెళ్తూ పట్టుబడిన వారంతా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో బంగారు నగల దుకాణాల యజమానులు, సిబ్బంది కావడం గమనార్హం. జిల్లాలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ సంఘటన సంబంధించిన వివరాలను నెల్లూరు నగర డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డిలు గురువారం నెల్లూరులో జరిగిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. వారు తెలిపిన సమాచారం మేరకు ప్రభుత్వానికి సక్రమంగా చెల్లించాల్సిన బిల్లులు చెల్లించకుండా అక్రమ మార్గంలో బంగారం వ్యాపారం చేస్తున్న వారిపై నెల్లూరు పోలీసులు నిఘా ఉంచారు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి నెల్లూరు జిల్లా వెంకటాచలం టోల్‌ప్లాజా సమీపంలో జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు నరసరావుపేట నుండి పాండిచ్చేరి వెళ్తున్న ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సులో ముగ్గురు అనుమానస్పద వ్యక్తులు బ్యాగులు తనిఖీ చేయడంతో అందులో రూ.1,40,50,000 నగదు బయటపడింది. పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన షేక్ జిలాని, షేక్ దావూద్, షేక్ హర్షద్‌లు చెన్నైలో బంగారు నగలను కొని ప్రభుత్వానికి బిల్లులు కట్టకుండా చేస్తుంటారని పోలీసుల విచారణలో వెల్లడైంది. అదే విధంగా నెల్లూరు పట్టణ పరిధిలోని ప్రధాన రైల్వే స్టేషన్, పీఎస్ఆర్ బస్టాండ్ ప్రాంతాల్లో అనుమానస్పదంగా తిరుగుతున్న 12 మంది గమణించిన నవాబుపేట పోలీసులు వారి బ్యాగులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో రూ.5,83,00,000 పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈసంఘటన సంబంధించి రాజమహేంద్రవరం చెందిన అచ్చిరెడ్డి అప్పారావు, బొందాడ పవన్, చోరా దుర్గా ప్రసాద్ రెడ్డి, సాయి కృష్ణ, పటాల శివ, బక్క నరసింహం, ఊడిగ సత్యనారాయణ, పసగాడా అరవింద, కాకినాడకు చెందిన తాతారావు, తోట రమేష్, తోట సత్యవేణి, పాల మణికంఠ అదుపులోకి తీసుకున్నారు. వీరంతా బిల్లులు లేకుండా బంగారం కొనుగోలు అమ్మకాలు జరుపుతుంటారని ద్వారా ప్రభుత్వానికి చెల్లించకుండా ప్రభుత్వానికి భారీ నష్టం కలిగిస్తున్నారని పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదును ఆదాయ పన్ను శాఖ అధికారులకు అందజేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. ఈ సమావేశంలో నవాబుపేట సీఐ బాబి, వెంకటాచలం సీఐ అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో కలిసి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రసంగాన్ని తిలకిస్తున్న డిఆర్ఎం వినీత్ సింగ్..

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర రైల్వే ప్రాజెక్టులకు రూ.9,138 కోట్లు

## - సీమ ప్రాజెక్టులకు భారీగా నిధులు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి కోసం గరిష్ట స్థాయిలో రూ.9138 కోట్ల రూపాయలను కేటాయించినట్లు డిఆర్ఎం వినీత్ సింగ్ తెలిపారు. గురువారం స్థానిక డిఆర్ఎం కార్యక్రమంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన అదనపు డిఆర్ఎంలు సూర్యనారాయణ సుధాకర్, సీనియర్ డిసిఎం మనోజ్ రంగరాజన్‌లతో కలిసి మాట్లాడుతూ.. కేంద్ర, ఆర్తిక మంత్రి నిర్మలా సీతారమన్ గురువారం ప్రవేశ పెట్టిన కేంద్ర మధ్యంతర (ఓట్ ఆన్ అకౌంట్) బడ్జెట్‌లో రైల్వేశాఖలో 2024-25 ఆర్తిక సంవత్సరంలో ప్రస్తుతం పనులు జరుగుతున్న ప్రాజెక్టుల నిర్మాణాలకుగాను రూ.02,52,000ల రూపాయలను కేటాయించారని రైల్వే అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. 2024-25 బడ్జెట్ ముఖ్యాంశాలుపై మీడియాతో సమావేశంలో రైల్వేలు, కమ్యునికేషన్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూ ఢిల్లీలోని రైల్ భవన్ నుంచి ఆన్‌లైన్‌లో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన కేటాయింపుల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీ అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సబ్కాసాథ్ సబ్కా వికాస్‌పై దృష్టి సారించినట్లు ఆయన తెలియజేశారు. రైల్వేలో సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 3 ముఖ్యమైన ఎకనామిక్ రైల్వే కారిడార్ ప్రాజెక్టులను అమలు చేస్తామని, ఫలితంగా రాబోవు 6 నుంచి 8 సంవత్సరాల వ్యవధిలో 40వేల కిలోమీటర్ల రైలు మార్గాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపుల గురించి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వేలకు 2024-25 సంవత్సరానికిగాను బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం రూ.9,138 కోట్లు రూపాయలన్నారు. 2009-14 సంవత్సరాల మధ్య ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడిగా బడ్జెట్ కేటాయింపులు సగటున కేవలం రూ.886 కోట్లు మాత్రమే అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్ కేటాయింపులు 2009-14 మధ్యకాలంలో జరిగిన సగటు కేటాయింపుల కంటే ప్రస్తుత సంవత్సరం కేటాయింపులు దాదాపు పది రెట్లు పెరిగాయని అన్నారు. రైల్వే అభివృద్ధికి మొత ం పెట్టుబడి రూ.68,059 కోట్ల రూపాయలన్నారు. రాష్ట్రంలో విద్యుదీకరణ 97 శాతం మ ఏర పూర్తైందన్నారు. 2009-14లో ఏటా 70 కిలోమీటర్ల ట్రాక్ మాత్రమే వేయడం జరిగిందని, కానీ ప్రస్తుతం ప్రతి సంవత్సరం 246కిలోమీటర్ల రైల్వేట్రాక్‌ను వేస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికుల సౌకరార్యర్థం 709 ఆర్‌ఓబిలు, ఆర్‌యూబిలు నిర్మించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైల్వే స్టేషన్‌లో 109కి పైగా వన్‌స్టేషన్ వన్ ప్రాడక్ట్ స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు గౌరవ మంత్రి తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్‌పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దాదాపు 72 రైల్వే స్టేషన్‌ను పునరాభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాయలసీమ జిల్లాలోని తుముకూరు-కళ్యాణదుర్గం-రాయదుర్గం నూతన రైలు మార్గానికి రూ.250 కోట్ల రూపాయలు, మరికుప్పం-కుప్పం నూతన రైలు మ ఆర్గానికి రూ.170 కోట్లు, మాలుగూరు-పాలసముద్రం నూతన రైలు మార్గానికి రూ.20 కోట్ల రూపాయల చొప్పున కేటాయించారు. అలాగే డబ్లింగ్ రైలు మార్గానికి సంబంధించి పెనుకొండ-ధర్మవరం డబ్లిఇంగ్ రైలు మార్గానికి రూ.180.4 కోట్ల రూపాయల మేర కేటాయించారు. సమావేశంలో చీఫ్ కమర్షియల్ ఇన్స్‌పెక్టర్ బాపూజీ రావు, పిఆర్ఐ హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అతి త్వరలోనే 6,100 పోస్టులతో డిఎస్సీ నోటిఫికేషన్

## ఎంపి విజయసాయిరెడ్డి

**అమరావతి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో టీచర్ అభ్యర్థులకు తీపికబురు అందించిందని, 6,100 పోస్టులతో ఒకటి రెండు రోజుల్లో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనుందని రాజ్యసభసభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. సోషల్‌మీడియా వేదికగా గురువారం పలు అంశాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 185 కేంద్రాల్లో 15 రోజులపాటు డిఎస్సీ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ విద్య అమలుకు శ్రీకారం:** విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిన జగన్ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వ పాఠశాల్లో ఐబి 'ఇంటర్నేషనల్ బాకలారేట్) విద్య అమలుకు శ్రీకారం చుట్టిందని విజయసాయిరెడినడ తెలిపారు. ఈమేరకు ఎస్సీఈఆర్టీ ఐబీ బోర్డు ఒప్పందం జరిగిందని తెలిపారు. ఈమేరకు ఈ ఏడాది ఉపాధ్యాయులు, అధికారులకు ఐబీపై శిక్షణ అందించనున్నట్టు తెలిపారు. 2025 సంవత్సరం నుంచి ఒకటో తరగతిలో ఐబీ సిలబస్ ప్రారంభం కానుందని, ఉమ్మడిగా సర్టిఫికెట్ అందించనున్నట్టు తెలిపారు.. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయికి ప్రభుత్వ విద్యను తీసుకెళ్లిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డిదే అని అన్నారు.

**ఇంధన రంగంలో పెట్టుబడుల ప్రవాహం:** రాష్ట్రంలో రాయలసీమ ప్రాంతంలో భారీగా సోలార్, విండ్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయని, ఇంధన రంగంలో రూ,.22,302 కోట్ల పెట్టుబడులతో 5300 మందికి ప్రత్యక్షంగా వేల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని విజయసాయిరెడ్డి తెలిపారు.

# ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో బిజెపి కార్యాలయం ప్రారంభం

## ఎన్నికల్లో బిజెపి విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి: పురందేశ్వరి



. భీమవరం బిజెపి కార్యలయంలో రాష్ట్ర నాయకులు

**భీమవరం ప్రభాతవార్త 1 పిబ్రవరి** రానున్న ఎన్నికల్లో బీజేపీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ నియోజకవర్గల్లో బీజేనీ ఎన్నికల కార్యలయలు ప్రారంభించారు. పశ్చిమగోదావరి జిల్లాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి బీజేపీ కార్యలయంను ప్రారంభించారు. ఏలూరులో బీజేపి కార్యలయంను వర్చువల్‌గా భీమవరం నుండి ప్రారంభించారు. ఎన్నికల శంఖారావం పూరించారు. ఈ కార్యక్రమంలో ఆమే మాట్లడుతూ2024 ఎన్నికల్లో దేశంలో బీజేపీ 350 ఎంపి సీట్లు గలవనుందని విశ్లేషకుల చెబుతున్నారని అన్నారు. 14వ ఆర్థిక సంఘం నిబంధధనల ప్రకారం రాష్ట్రనికి ప్రత్యేక హోదా ఇవ్వడం సాధ్యం కాదని అన్నారు1980లో రెండు పార్లమెంట్ సభ్యులతో ప్రారంభమైన బీజేపి ప్రస్థానం నేడు 303 సభ్యులను ఎన్నుకునే స్థాయికి వచ్చిందని అన్నారు. ఎస్‌సి ఎస్‌టిలకు ఉన్న చట్టబద్ధత లాగనే బిసిలకు చట్టబ్దత కల్పించడం జరిగిందని అన్నారు. ఎస్‌సి వర్గీకరణ ట్రిపుల్ తలాక్, మహిళలకు రిజర్వేషన్ కాశ్మీర్370 ఆర్టికల్ రద్దు అయోద్యలో రామలయం నిర్మాణం వంటి అనేక కార్యక్రమలు బీజేపి నాంది పలికిందని అన్నారు. తల లేని మొండంలా రాజధాని లేని రాష్ట్రంగా ఏపి మిగిలిపోయంది. ఎన్ని ఇళ్ళు కట్టి పేదలకు ఇచ్చారో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. స్టిక్కర్ల ప్రభుత్వంగా ఈ ప్రభుత ్వం మిగిలిపోయిందని అన్నారు. బిల్లులు రాక ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీని దూరం పెడుతు న్నాయని అన్నారు. పోత్తులు కేంద్రం నిర్ణయి స్తుందని, జనసేనతో బీజేపి పోత్తులో ఉందని అన్నారు. బీజేపీ కార్యలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాసవర్మ, జిల్లా బీజేపి అధ్యక్షులు నార్ని తాతాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుకర్ణి, సాగి కాశీవిశ్వనాధరాజు, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గోన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలనుండి భారిగా బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఘనం స్వాగతం పలికారు.

# రైతులను తీవ్ర నిరాశపరచిన కేంద్రబడ్జెట్ : డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురిచేసిందని రాష్ట్రకాంగ్రెస్ మీడియా చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి విమర్శించారు. ఈబడ్జెట్‌లో రైతులకు ఉపయోగపడే పథకాలు ప్రకటిస్తారనుకున్న రైతుల ఆశలు అడియాశలయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు. రైతులకు పియం కిస్సాన్ యోజన ద్వారా ఇస్తున్న ఆర్ధికసాయాన్ని రూ.6వేల నుండి రూ.12వేలకు పెంచుతారని ఆశపడితే నిరాశేమిగిలిందన్నారు. రైతుల రుణాలను మాఫీ చేస్తారని భావించగా రైతులను గాలికి వదలివేసారని కేంద్రంపై మండిపడ్డారు. వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల ఊబిలో మునిగిపోగా ఈబడ్జెట్‌లో రైతులకు కనీస ఉపశమన చర్యలు కూడా కేంద్రం చేపట్టలేదని విమర్శల వర్షం కురిపించారు. వంటగ్యాస్ సిలిండర్ ధరలు తగ్గిస్తారని భావించిన పేవ మద్యతరగతి గృహుణు ఆశలను అడియాశలు చేసారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంటగ్యాస్ సిలిండర్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా 14లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీ ఇస్తుందనుకున్న నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేసారు. కేంద్రబడ్జెట్‌లో మన రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రత్యేకహోదా ప్రసక్తే లేదని, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రత్యేక అభివృద్ధి ప్యాకెజీ అంశం ప్రసంగంలో లేకపోవటం శోచనీయమన్నారు.

విజయవాడ విశాఖ మెట్రో, కడప స్టీలు ప్లాంటు, దుగరాజపట్నం ఓడరేవు, పోలవరం, విశాఖ చెన్నై పారిశ్రామిక క్యారిడార్, కాకినాడ పె ట్రో కెమికల్ కాంప్లెక్స్, తదితర అంశాలను గాలికి వదలివేసారని కేంద్రంపై నిప్పులు చెరిగారు. ఈబడ్జెట్ పరిశీలిస్తే మట్టిముంత ప్రజలకు ఇచ్చి వెండిచెంబు లాక్కున్నట్లు ఉందని ఘాటుగా విమర్శించారు.

# నలుగురిపై ఎలుగుబంట్ల దాడి

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో మళ్లీ ఎలుగుబంట్లు భీభత్సం సృష్టించాయి. నలుగురుపై దాడి చేశాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే వజ్రపుకొత్తూరు మండలం గడూరు, డెప్పూరు ప్రాంతంలో గత కొన్ని రోజులుగా హల్ చల్ చేస్తుండడంతో ప్రజలు అప్రమత్తమయ్యారు. అయినా ఒంకులూరు గ్రామానికి చెందిన మహిళలు, వృద్ధులు ఎలుగుబంటి దాడికి గురవ్వడంతో వారి పరిస్థితి విషమంగా ఉంది. రక్తపు మడుగులో చిక్కుకున్న క్షతగాత్రులను పలాస ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కుమారస్వామి, ఊర్మిళ, నారాయ ణమ్మ, తాతారావులున్నారు. ఎలుగుబంటి దాడితో ముఖమంతా చిధ్రంగా మారింది. వారి పరిస్థితి చూసి వైద్యులు సైతం కలవరపడ్డారు. తీవ్రగాయాలతో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన ఆ ప్రాంతంలో కలకలం సృష్టించింది. వజ్రపుకొత్తూరు మండలంలో జీడి తోటలుండడంతో భల్లోకాలు అక్కడే మకాం వేశాయి. ఎప్పటికప్పుడు జనంపై దాడి చేయడంతో స్థానికులు బెంబేలెత్తుతున్నారు. అటవీ శాఖాధికారులు స్పందించి వాటిని తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్యేలు

**తిరుమల,ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలంగాణా ఎమ్మెల్యేలు ఆదినారాయణ, రోహిత్ తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వీరిరువురూ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సిఎస్‌ను కలిసిన తిరుపతి కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 1 , ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా కలెక్టర్‌గా బాద్యతలు స్వీకరించిన లక్ష్మీశా గురువారం ఉదయం సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి జవ హర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు. తిరుపతిజిల్లా అభివృద్ధిలో ముందుకు సాగాలని ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందాలని జవహర్‌రెడ్డి ఆకాంక్షించారు.

# ఏడుకొండల్లో ధార్మిక సదస్సు ఆరంభం

## - ఆధ్యాత్మిక భావవ్యాప్తికోసమేనంటున్న టిటిడి

**తిరుమల,ఫిబ్రవరి 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలకొండపై మూడురోజులపాటు దేశంలోని 57మంది పీఠాధిపతులు, మఠాధిపతుల పర్యవేక్షణలో జరగనున్న ధార్మికసదస్సుకు తిరుమల తిరుపతి దేవస్థానం సర్వం సిద్ధంచేసింది. ఇందుకోసం తిరుమలలోని ఆస్థానమండపాన్ని పూర్తిగా మరింత అదనపు ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా తీర్చిదిద్దారు. సనాతన హిందూ ధర్మప్రచారం, వ్యాప్తిలో భాగంగా మరింతగా హైందవధర్మాన్ని వ్యాప్తిచేసేందుకు ఈ ధార్మికసదస్సు ఎంతగానో దోహదపడనుంది. దేశవ్యాప్తంగా ఉన్న భక్తుల్లో ఆధ్యాత్మిక భావ వ్యాప్తికోసమే హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో ధార్మికసదస్సు శనివారం ఉదయం నుండి సోమవారం వరకు సాగుతుంది. ఈ సదస్సు జరిగే ఆస్థానమండపాన్ని ఇప్పటికే టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. హిందూ ధర్మప్రచారపరిషత్ ఆధ్వర్యంలో హైందవ ధర్మాన్ని, వేంకటేశ్వరస్వామి వైభవాన్ని వ్యాప్తిచేసేందుకు ,

మతాంతీకరణకు అడ్డుకట్ట వేసేందుకు చిన్న వయసునుండే పిల్లల్లో మానవతా విలువలు పెంపొందించేలా ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యంగా సాగనుంది. మూడురోజులపాటు మఠాధిపతులు, పీఠాధిపతులు సూచనలు, సలహాలు స్వీకరించి మరింతగా ధర్మప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దృష్టి సారించనున్నారు.

# భవిష్యత్ బాగుండాలంటే టిడిపి అధికారంలోకి రావాలి: నారా భువనేశ్వరి

**కొండాపురం(నెల్లూరు),ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ బాగుండాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. నిజం గెలిచింది కార్యక్రమంలో భాగంగా ఆమె గురువారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కొండాపురం మండలం కొమ్మి గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌తో మనస్థాపం చెంది తాడిపత్రి సుధాకర్ మృతి చెందారు. దీంతో నారా భువనేశ్వరి ఆ కుటుంబాన్ని పరామర్శించి 3 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేయించిందన్నారు. ఆ సమయంలో ఎందరో అభిమానులు మనస్థాపానికి గురై గుండెపోటుతో మరణించారన్నారు. ఆ కుటుంబాలను ఆదుకునే బాధ్యత తమపై వుందన్నారు. తప్పనిసరిగా ఆ కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.



01ఎన్ఎల్ఆర్ 01-బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న నారా భువనేశ్వరి)

వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం ఎంతో వెనుకబడిపోయిందన్నారు. తిరిగి రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వుండాలని తెలిపారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. భువనేశ్వరికి స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు ఆమెకు ఘనస్వాగతం పలకడం విశేషం. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ పొన్నుబోయిన చెంచలబాబు యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శాంతకుమారి, తాళ్ళపాక అనురాధతో పాటు స్థానిక టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# గోనుగుంట్ల కారుపై వైస్సార్సీ వర్గం రాళ్ల దాడి

## ఉద్రిక్తంగా మారిన గోనుగుంట్ల అరెస్టు

**ధర్మవరం టౌన్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త** మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ అరెస్టు సంఘటన ఉద్రిక్తతకు దారితీసింది. కనీసం పట్టణంలోకి కూడా పోనివ్వకుండా ఆయనను పట్టణ శివారులోనే పోలీసులు అడ్డుకున్నారన్న వార్త వ్యాపించడంతో పెద్దసంఖ్యలో గోనుగుంట్ల అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతం కేకలు, పోలీసుల, ఎంఎల్ఏ వ్యతిరేక నినాదాలతో మారుమ్రోగింది. దాదాపు రెండు గంటలపాటు పోలీసులు గోనుగుంట్లకు నచ్చచెప్పినా, హెచ్చరించినా పట్టువీడకపోవడంతో ఎట్టకేలకు అరెస్టు చేసేందుకు సన్నద్ధం అయ్యారు. దీన్ని గమనించిన అభిమానులు గోనుగుంట్లకు చుట్టూ వలయంగా ఏర్పడి పోలీసులను దగ్గరికి రానీకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన పెనుగులాటలో పలువురు గాయాలపాలయ్యారు. డిఎస్పి శ్రీనివాసులుకు కూడా స్వల్పంగా గాయం కావడం గమనార్హం. గోనుగుంట్ల అరెస్టుకు పోలీసులు చాలాసేపు విఫలయత్నం చేశారు. చివరకు కార్యకర్తలను పక్కకు ఈడ్చిపారేసి గోనుగుంట్లను కారులోకి ఎత్తుకపోయారు. కారును ముందుకు కదలనీయకుండా అడ్డంగా ఇతర కార్లను అడ్డుపెట్టిన కార్యకర్తలు పోలీసులతో పెద్ద పోరాటం చేశారు. గోనుగుంట్ల సూచనలతో పోలీసుల వాహనంకు దారి ఇచ్చారు. గోనుగుంట్లతో పాటు పలువురిని ద్వితీయ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించి 4 గంటలపాటు ఉంచారు. అనంతరం వారిని పూచీకత్తుపై విడుదల చేశారు. అభిమానించే నాయకునికోసం చిత్తశుద్ధితో పనిచేసే కార్యకర్తలు ఉండడం ఆ నాయకునికి గర్వకారణం.: గోనుగుంట్ల సూర్యనారాయణను ధర్మవరం రానీయకుండా అనంతపురంలోనే గోనుగుంట్ల నివాసంలోనే గృహనిర్బంధం చేయాలన్న పోలీసుల సంకల్పం నెరవేరలేదు. ఇంటివద్దకు వెళ్ళిన పోలీసుల కళ్లుకప్పిన గోనుగుంట్ల ధర్మవరం వచ్చేశారు. దీంతో పోలీసులు ఖంగుతిన్నారు. గోనుగుంట్లను అరెస్టుచేసి తీసుకపోతున్న పోలీసుల కాన్వాయ్‌పై వైసిపి మూకలు రాళ్లు విసిరారు. కళాజ్యోతి సర్కిల్‌లో రోడ్డు పక్కన ఎంఎల్ఏ సమావేశం జరుగుతున్న సమయంలోనే గోనుగుంట్లను అరెస్టు చేసి తరలిస్తున్న వాహనం అక్కడకు చేరుకుంది. దీన్ని గమనించిన అక్కడే ఉన్న వైసిపి మూకలు ఆ కారుపైకి రాల్లు విసిరారు. గోనుగుంట్లను తరలిస్తున్న కారు వెనుక వస్తున్న కార్లపైకి ఈ రాళ్ళుపడడంతో ఇద్దరు గోనుగుంట్ల వర్గీయులు గాయపడ్డారు.



బిజెపి 2: నేలపై కూర్చున్న గోనుగుంట్ల

# ఆటో, మోటార్ సైకిల్ ఢీ - ఇరువురు దుర్మరణం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కొత్తపేట మండలం గంటి- పలివెల రోడ్డులో సత్తెమ్మ తల్లి గుడి వద్ద గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఎస్సై జ్వాలా సాగర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడుకు చెందిన చీమల మాధవరావు తన తండ్రి చీమల నరసింహారావుతో కలిసి మోటార్ సైకిల్‌పై గురువారం కొత్తపేట మండలం వాడపాలెంలోని అత్తారింటికి వెళ్ళాడు. తిరిగి ముమ్మిడివరప్పాడు వస్తుండగా పలివెల శివారు చౌదరి పాలెం సత్తెమ్మ గుడి వద్దకు వచ్చే సరికి ఎదురుగా వస్తున్న ఆటో వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో పక్కనే ఉన్న పంట బోదెలోకి బోల్తా పడగా మోటార్ సైకిల్ నడుపు తున్న చీమల మాధవరావు ( 35), ఆచంట మండలం కొడమంచిలి బోళ్ళ ప్రహద వారి చెరువుకి చెందిన ఆటో డ్రైవర్ బండి మోషే తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందారు.

# 2047 నాటికి అభివృద్ధి భారత్ లక్ష్యంగా కేంద్ర బడ్జెట్

## రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్యం సాధించి 2047 నాటికి 100 ఏళ్ల పూర్తిచేసుకునే సమయానికి దేశాన్ని అభివృదినధ చెందిన దేశంగా తీర్చిదిద్దేలా కేంద్ర బడ్జెట్ ఉందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. బడ్జెట్ నిర్ణయాలు ఆ లక్ష్యసాధన దిశగా ఉన్నాయి ఆయన కొనియాడారు.. మౌలిక రంగానికి, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వటం మంచి పరిణామమని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.. దేశ గతిని మార్చే మౌలిక రంగానికి 11 లక్షల కోట్లు కేటాయించటంతోపాటు 1.40 కోట్ల మంది యువతకు స్కిల్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని అములు చేయాలనుకోవటం హర్షణీయమని అన్నారు. 2014-2019 మధ్యకాలంలో నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగాల కల్పనలో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న విషయాన్ని ఈసందర్భంగా గుర్తుచేశారు. 2024లో ఏపి పునర్విభజన చట్టానికి 10 ఏళ్ల కాలపరిమితి ముగుస్తున్నా రాష్ట్రానికి నిధుల సాధనలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత 5 ఏళ్లలో వైకాపా నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రం అన్నిరంగాల్లో తీవ్రంగా నష్టపోయిందన్నారు. 29 మంది ఎపిలు ఇస్తే కేంద్ర మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని చెప్పిన జగన్‌రెడ్డి 31 మంది ఎంపీలను పెట్టుకుని రాష్ట్రానికి ఏం తెచ్చారో చెప్పాలన్నారు. విభజన చట్టంలో కేటాయించిన 11 జాతీయ విద్యా సంస్థలను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొస్తే వాటికి నిధులు కూడ తేలేకపోవటం జగన్‌రెడ్డి వైఫల్యంకాదా? అని ప్రశ్నించారు.. కేంద్ర ప్రాయోజిక పథకాలకు రాష్ట్ర వాటా నిధులు కూడ ఇవ్వలేక వేల కోట్ల కేంద్ర నిధులను నిరుపయోగం చేయటం తప్ప జగన్‌రెడ్డి చేసింది శూన్యం అన్నారు.

# కాఫర్ డ్యామ్ వ్యర్థాలు తొలగించకపోవడంతో కుంగిన బ్యారేజీ!

## మేడిగడ్డ కుంగుబాటు అధ్యయనం కోసం

## నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజన్సీ సహాయం

## విజిలెన్స్ విచారణలో వెల్లడైన

## లారెన్స్ అండ్ టూబ్రో బాధ్యతారాహిత్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు విచారణలో నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్యం, నిర్మాణసంస్థ లారెన్స్ అండ్ టూబ్రో కంపెనీ బాధ్యతారాహిత్యం కళ్లకు కట్టినట్లు విజిలెన్స్ అధికారులకు గోచరించింది. మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటు కారణాలను అధ్యయనం చేయడానికి విచారణకు వెళ్ళిన విజిలెన్స్ శాఖ ఇంజనీరు నిపుణులకు అనేక నిర్మాణ తప్పిదాలు, కాలానుగుణం చేయాల్సిన తనిఖీలు చేయకపోవడం, సరైనరీతిలో ప్రాజెక్టు నిర్వహణజరగపోడం వల్ల కలిగిన అనర్థాలు వెలుగులోకి వచ్చాయి. అక్టోబర్ 21 మేడిగడ్డ కుంగుబాటు జరుగగా ఇప్పటికి ఇరిగేషన్ శాఖ, కాంట్రాక్టుకంపెనీ అనేక అంశాలను గోప్యంగా పెట్టడంతో విచారణ ఒక కొలిక్కి రాకుండా అడ్డుపడు తోంది. దీనితో విజి లెన్స్ అధికారులు నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ సహకారం తీసుకో వడాని నిర్ణయించు కున్నట్లు తెలిసిది. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి నిర్మాణం తరువాత కాఫర్‌డ్యామ్ పూర్తిగా కూల్చివేయాల్సి ఉండాల్సింది. దానిని కూల్చివేయలేదు. మరోవైపు నీటి పారుదలశాఖ అనుమతిలేకుండానే బ్యారేజి దిగువవైపు డిజైన్ మార్పు చేసి సిమెంట్ కాంక్రిట్ దిమ్మెలను ఏర్పాటు చేయడం కూడా భారీ మూల్యం చెల్లించుకొనే పరిస్థితితులు తలెత్తేలా చేశాయని విజిలెన్స్ విచారణలో వెల్లడైనట్లు సాంకేతిక నిపుణులు అంటున్నారు. బ్యారేజిలోకి నీరు సాఫిగా ప్రవహించేందుకు వీలుగా కాఫర్‌డ్యామ్ వ్యర్థాలను పేరుకుపోయిన మట్టిని తొలగించి ఆప్రాంతం మొత్తం నీటి నిల్వకు ఎగువ నుంచి వచ్చే నీటి ప్రవాహ వేగంకు అనుకూలంగా అక్కడ డ్రెడ్జ్ చేయాల్సి వుండాల్సింది. అక్టోబర్ నెలలో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజి కుంగిపోవడంతో జనవరి 9న విజిలెన్స్ విచారణ వేయగా విజిలెన్స్ డైరెక్టర్ రాజీవ్‌రతన్ తన బృందంతో క్షేత్ర పరిశీలకు వెళ్ళారు. అక్కడ లారెన్స్ అండ్ టూబ్రో కంపెనీ బ్యారేజి నిర్మాణం కోసం ముందస్తుగా నది ప్రవాహం అడ్డుకోవడానికి ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక నిర్మాణలు కాపర్ డ్యామ్ అవశేషాలు పూర్తిగా నది గర్భం నుంచి తొలగించలేదు. నీటి ప్రవాహదారుల వెంట అవి అలాగే వుండటం విజిలెన్స్ అధికారులు ఒకింత అదరిపోయి ఆశ్చర్యంకు గురైనారు.

మూసీ రివర్ ఫ్రంట్ ఏరియా

# అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధికి ప్రణాళికలు

## సిఎం రేవంత్‌తో న్యూడెవలప్‌మెంట్ బ్యాంకు

## డైరెక్టర్ జనరల్ డాక్టర్ డిజె పాండియన్ సమావేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 1:** న్యూ డెవలప్మెంట్ బ్యాంకు డైరెక్టర్ జనరల్ డాక్టర్ డిజె పాండియన్ గురువారం నాడు బిఆర్ ఆంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ఏరియాను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధికి ప్రణాళికలు వేసినట్లు తెలిపారు. నదిని సంరక్షిస్తూ, నదీ జలాలను సుస్థిరంగా ఉంచటం దీని ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనం ఉండే విధంగా ఈ ప్రాజెక్టును మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దే విధంగా పనులు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి అన్నారు.

అలాగే మూసీ నది అభివృద్ధిలో పర్యావరణాన్ని కాపాడుతూ,కాలుష్య రహితంగా, సహజ వనరులకు విఘాతం కలగకుండా అభివృద్ధి చేస్తామని సిఎం అన్నారు.

సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే హైదరాబాద్‌లో రెండవ దశలో చేపట్టే మెట్రో రైల్ ప్రాజెక్టుకు,రాష్ట్రంలో శిక్షణ,సాంకేతిక నైపుణ్యాలు అందించే శిక్షణ సంస్థలు ఏర్పాటుకు సహకరించాలని, హాస్పిటల్స్ నిర్మాణానికి,విద్యా సంస్థల హాస్టల్ బిల్డింగ్స్ నిర్మాణానికి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే గృహ నిర్మాణాలకు అలాగే వేస్టేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్‌ను ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించాలని అన్నారు. అనంతరం పాండియన్ మాట్లాడుతూ... రాష్ట్ర పురోభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణరావు, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి,బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

# టాలీవుడ్ డ్రగ్స్ కేసు.. 8లో 6 కేసులు కొట్టివేత

**హైదరాబాద్,ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టాలీవుడ్ డ్రగ్స్ కేసు వీగిపోయింది. రాష్ట్ర ఆబ్కారి శాఖ పరువు పోగొట్టుకుంది. సరైన సాక్ష్యాధారాలను రాష్ట్ర ప్రభుత్వం చూపించలేకపోయినందున నమోదు చేసిన 8 కేసుల్లో 6 కేసులను నాంపల్లి అబ్కారి కోర్టు కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువరించింది. నమోదు చేసిన ఈ కేసుల్లో నిబంధనలను ప్రభుత్వం పాటించలేదని, సాక్ష్యాలను ప్రవేశ పెట్టడంలో ప్రభుత్వం విఫలమైందని కోర్టు తప్పుబట్టింది. సినిమా నటులు విచ్చలవిడిగా డ్రగ్స్ వినియోగి స్తున్నారనే ఆరోపణలపై 12 మంది తెలుగు సినీనటులపై 2018 లో ప్రభుత్వం 8 కేసులు నమోదు చేసింది. కేసు దర్యాప్తుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్ ) ను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా దర్యాప్తు చేసింది. పూరి జగన్నాథ్, తరుణ్ , శంకర్, నవదీప్, రవితేజ, శ్యాం కె నాయుడు, తనీష్, ముమైత్ ఖాన్, చార్మీ తదితరులపై కేసులు నమోదు చేసింది. నెలల తరబడి వారిని విచారించింది. పలువురి గోర్లు, వెంట్రుకలను సేకరించింది. ఇక సినీనటులకు జైలు శిక్షలు తప్పవేమోనని హడావుడి చేసింది. తీరా.., పూరి జగన్నాథ్, తరుణ్ శాంపిళ్లను మా త్రమే ఫోరెన్సిక్‌సైన్స్ లేబరేటరీ (ఎఫ్ఎస్ ఎల్)కు పంపింది. వారిద్దరు డ్రగ్స్ తీసుకున్నట్లు ఎటువంటి ఆధారాలు దొరకలేదు. ఈ విష యాలనే అధికారులు కోర్టుకు అందజేశారు. 6 కే సుల్లో ఎలాంటి ఆధారాలు దొరక నందున కేసు లను కొట్టివేస్తూ గురువారంతీర్పు ప్రకటించింది.

### డ్రగ్స్ కేసులో జాంబియా యువతికి జైలుశిక్ష

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** డ్రగ్స్ సరఫరా చేస్తున్నా కేసులో జాంబియా దేశానికి చెందిన యువతకి రంగారెడ్డి జిల్లా కోర్టు శిక్ష విధించింది. శంషాబాద్ విమానాశ్రయంలో రూ.55.32 కోట్ల విలువచేసే డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. డ్రగ్స్‌తో పట్టుబడిన కేసులో పోలీసులు యువతని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. పోలీసుల విచారణ అనంతరం డ్రగ్స్ కేసులో పట్టుబడిన యువతీని రంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి ఆమెకు 14 సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు సమాచారం.

# ప్రజాభవన్ ముందు ఆటో తగలబెట్టిన డ్రైవర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 1,ప్రభాతవార్త:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఉపాధి కోల్పోతున్నామని డ్రైవర్లు గగ్గోలు పెడుతున్నారు. తమను ఆదుకోవాలని కోరినప్పటికీ స్పందన లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవర్లు ఆందోళన ఉధృతం చేస్తున్నారు.

ఈ క్రమంలో ఓఆటోడ్రైవర్ కఠిన నిర్ణయం తీసుకున్నాడు. తనబతుకు బండిని నడిపించే ఆటోకు నిప్పు పెట్టుకున్నాడు. గురువారం సాయంత్రం ప్రజాభవన్ వద్దకు వచ్చిన ఆటోడ్రైవర్ తన ఆటో తగులబెట్టాడు. అనంతరం అక్కడే ఆందోళన చేపట్టాడు.

ఇది గమనించిన పోలలీసులు వెంటనే ఆటో డ్రైవర్‌ను అదుపు లోకి తీసు కున్నారు. ఆటోకు అంటు కున్న మంటలు అర్పే ప్రయత్నం చేశారు. సదరు ఆటోడ్రైవర్ మహబూబ్‌నగర్‌కు చెందిన దేవ్లా (45)గా పోలీసులు గుర్తించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాని పూట గడవటం లేదని అందుకే తన ఆటో తగలబెట్టినట్లు దేవ్లా వెల్లడించారు.

# లొంగిపోయిన మావోయిస్టు దంపతులు

## జనజీవన స్రవంతిలోకి

## రండి.. అండగా ఉంటాం

## : ములుగు ఎస్పీ శబరీష్



**ములుగు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఓఎస్‌డి అశోక్ కుమార్ ల ముందు మావోయిస్టు పార్టీకి చెందిన దంపతులు బుధవారం లొంగిపోయారు. భద్రాద్రి జిల్లా చర్ల మండలం బూర్గంపాడు గ్రామానికి చెందిన నుపభీమ అలియాస్ సంజు, అతని భార్య ముచ్చకి దుల్గో అలియాస్ సోని దంపతులు మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు విసిగిపోయి లొంగిపోయినట్లు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు. సంజు అనే వ్యక్తి బూర్గుపాడు గ్రామంలో కూలీగా పనిచేసేవాడని, ఈ క్రమంలో సోడి జోగా మిలిషియా కమాండర్ తన అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని పార్టీలో చేరేందుకు ప్రేరేపించాడని అన్నారు. పార్టీలో చేరి చర్ల ప్రాంతంలో మిలీషియా సభ్యునిగా పనిచేశాడు. ఆ తరువాత అతడు మూడు సంవత్సరాలు పనిచేసి సెక్షన్ కమాండర్ గా పదోన్నతి పొందాడు. అతని భార్య ముచ్చకి దుల్డో అలియాస్ సోని కూడా 2018 లో అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లింది. ఆమెకు కుటుంబం లేనందున మావోయిస్టు పార్టీకి చెందిన రమేష్ మాటల కారణంగా ఆమె పార్టీలో చేరి 2022 లో పీపీసీవాసీఎం పదోన్నతి పొందింది. వీరిపై బీజాపూర్ జిల్లా ఎల్మిడి పి.ఎస్ పరిధిలో బెచ్చిరాకు మడుగులో జరిగిన ఎదురుకాల్పుల సంఘటన బీజాపూర్‌లో బాసగూడ పిఎస్ పరిధిలో తిమ్మాపూర్ పుట్కేల్ దాడిలో ఇద్దరు పోలీసులు మరణించిన సంఘటనతో పాటు పలు కేసుల్లో నిందితుడని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నక్సల్స్ జనజీవన స్రవంతిలో కలిసి పోయి ప్రశాంత జీవనం సాగించాలని తెలిపారు. లొంగిపోయిన నక్సల్స్‌కు ప్రభుత్వం తరపున పునరావాస చర్యలు తీసుకుంటామని, వారికి పోలీసులు అండగా ఉంటామని అన్నారు. నక్సల్స్ పార్టీ సిద్ధాంతానికి

# ముందస్తు బెయిల్ మంజూరు చేయండి

## హైకోర్టులో పంజగుట్ట

## మాజీ సిఐ దుర్గారావు పిటిషన్

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ప్రజాభవన్ బారికేడ్లను డీ కొట్టిన బోధన్ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ కొడుకు సొహైల్ కేసులో తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని అభ్యర్థిస్తూ పంజగుట్ట మాజీ సిఐ సస్పెన్షన్‌కు గురైన దుర్గారావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. తనను అకారణంగా కేసులో ఇరికించారని, కేసును కొట్టి వేయాలని తన పిటిషన్‌లో దుర్గారావు కోర్టును అభ్యర్థించారు. డిసెంబర్ 24 న రాత్రి షకీల్ కొడుకు సొహైల్ నిర్లక్ష్యంగా కారు నడుపుతూ ప్రజాభవన్ బారి కేడ్లను డీకొట్టి విధ్వంసం సృష్టించిన కేసుకు సంబంధించి సొహైల్ ఎ1 నిందితుడుగా పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే కొడుకు సొహైల్ తప్పించుకుని పారిపోయేందుకు పంజగుట్ట సిఐగా ఉన్న సమయంలో సహకరించారని దుర్గారావును నిందితుడిగా చేర్చారు. కేసులో ఇప్పటి వరకు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు.

# విద్యార్థినుల ఆరోగ్యానికి ప్రత్యేకచర్యలు

## కంటివెలుగు, చిరునవ్వుతో వారికి ఆరోగ్యబాట

## ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు తరచు పాఠశాలల్లో సందర్శించాలని సిఎం జగన్ ఆదేశం

విజయవాడ. ఫిబ్రవరి1,ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సీఎం జగన్ స్పష్టం చేసారు. బాలికల వ్యక్తిగత భద్రత స్వేచ్ఛ కార్యక్రమం అమలుపై ఆయన అధికారులతో కీలకంగా చర్చించారు. ఇందుకు సంబంధించిన కార్యచరణ తదితరంశాలపై అప్డేట్ నివేదికలు తీసుకున్నారు. వారిలోని అనారోగ్యసమస్యలు, ముఖ్యంగా రక్తహీనత సమస్య నియంత్రణ చర్యలు, పౌష్టికాహార అందజేత తదితరంశాలపై పలు సూచనలు చేసారు. బాలికల వ్యక్తిగత పరిశుభ్రతపై చర్యలువ్యక్తిగత భద్రతతో పాటుగా వారికి పౌష్టికాహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంది. కిశోర్ బాలికల వ్యక్తిగత శారీరక పరిశుభ్రత కోసం కీలకంగా శ్రద్ధపెట్టింది. దాంతో పాటు వారిలో రక్తహీనత తదిర సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా బి12 ఇతరట్యాబ్లెట్లు అందిస్తోంది. విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టింది. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల పట్ల ప్రభుత్వం పూర్తి శ్రద్ధను కన్పరుస్తోంది. తరచు ఆరోగ్యకార్యకర్తలు. ఎఎన్ఎంలు విద్యాసంస్థలను తనిఖీ చేయాలి. వారికి అవసరమైన వైద్యపరీక్షలు. ఆరోగ్య సమస్యలు పరిష్కరించాలని సీఎం జగన్ సమగ్ర అవగాహనతో ప్రాథమిక వైద్యఆరోగ్య శాఖ వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలను నిత్యం తనిఖీ చేసే దిశలో వైద్యఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థుల్లో విటమిన్ లోపాలు, కంటి. దంత సమస్యలుంటే గుర్తించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. కంటి వెలుగు, చిరునవ్వు కార్యక్రమాల ద్వారా దృష్టిలోప నివారణకు మన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అనుగుణంగా కార్యచరణ చేపట్టాలన్నారు. బాలిక ఆరోగ్య సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వేసవి తీవ్రత ఇతరంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అభివృద్ధి సలహామండళ్ళు విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్యఆరోగ్యసేవలపైన. ఇతర సంక్షేమ కార్యక్రమాలపైన సంబంధిత అధికారులకు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విద్యాసంస్థల్లో ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమగ్ర సమాచారాన్ని ఆరోగ్య సిబ్బంది ప్రత్యేకంగా తీసుకోవాలన్నారు. ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు పాఠశాలలను తరచుగా సందర్శించాలన్నారు. అక్కడి పరిస్థితులపై అవగాహనతో పాటుగా ఆరోగ్య భద్రత విషయంలో ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. దేశంలో కరోనా కొత్త వెరెంట్ ఉందనే కథనాల నడుమ. ప్రతి పాఠశాలల్లో విద్యార్థులు మాస్కులు ధరించి వస్తున్నారా లేదా. శానిటైజేషన్, భౌతిక దూరం పాటిస్తున్నారా లేదా అన్న అంశంపై శ్రద్ధ పెట్టాలన్నారు. వీటితో పాటు విద్యార్థుల సాధారణ ఆరోగ్య పరిస్థితులు, వారికి ఆరోగ్యవంతమైన, నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందుతున్నది లేనిది గమనించాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఎఎన్ఎంలు తరచు విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీల్లో విద్యార్థులకు పోషకాహారం అందుతున్న లేని గమనించాలన్నారు. సంపూర్ణ పోషణ్ ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందుతుంది లేనిది గమనించాలన్నారు.. బాలికలకు పౌష్టికవంతమైన ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న 7 నుంచి 12 తరగతుల విద్యార్థినిలకు బ్రాండెడ్ కంపెనీ శానిటరీ నెప్‌కిన్స్‌ను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బాలికల ఆరోగ్యంపై మరింత శ్రద్ధను వహించాలని సీఎం జగన్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, గురుకుల పాఠశాలల విద్యార్థినులకు శానిటరీ నెప్‌కిన్స్‌ను పంపిణీ చేయాలన్నారు.. సీఎం జగన్ అధికారుల వివరణ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలా ఉచితంగా శానిటరీ నేప్‌కిన్స్ పంపిణీ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. నెలకు 10 చొప్పున ఏడాదికి 120శానిటరీ నేప్‌కిన్స్ పంపిణీ చేయనున్నట్లు సీఎం జగన్ తెలిపారు. ఇదే సందర్భంలో చేయూత కిరాణా దుకాణాల ద్వారా తక్కువ ధరకే శానిటరీ నేప్‌కిన్స్ అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. చేయూత దుకాణాల్లో అందించే నాప్‌కిన్స్ బ్రాండెడ్ కంపెనీలకు చెందినవి ఉంటాయన్నారు. ఇందుకు అనుగుణంగా వీటి తయారీలో అత్యుత్తమ కంపెనీలుగా గుర్తింపు పొందిన వాటితో మెప్మా. సెర్ప్ ఎంఓయూ చేసుకుంటాయన్నారు. విద్యార్థినిలు పోటీ పరీక్షలను సునాయాసంగా రాసేందుకు వీలుగా ప్రభుత్వ పాఠశాలల్లో వారికి అత్యుత్తమ శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. అమ్మఒడి పథకంలో లాప్‌టాప్‌లు కావాలనుకునే వారికి తొమ్మిదవ తరగతిలో ఆప్షన్ ఇస్తామన్నారు. లాప్‌టాప్‌లను వారు అత్యుత్తమ శిక్షణ పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. ల్యాప్‌ట్యాప్‌లు తప్పని సరిగా తీసుకోవాలన్న నిబంధన లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో పరిశుభ్రమైన టాయిలెట్లు ఉండాలన్నారు.

టాయిలెట్లు లేకపోవడం, ఉన్నవాటిని సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల చాలా వరకు పిల్లలు పాఠశాలలకు వెళ్ళలేని పరిస్థితి నెలకొందన్నారు,

దాంతో మరుగుదొడ్ల నిర్వాహణను ప్రాధాన్యంతశంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. పాఠశాలల్లో ఆరోగ్యకరమైన పరిస్థితులను తీసుకురావడానికి టాయిలెట్ ఫండ్‌ను ఏర్పాటు చేసామన్నారు,

తద్వారా వాటిని పరిశుభ్రంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# లోక్‌సభ బరిలో నిలవడానికి కాంగ్రెస్‌లో 35 మంది దరఖాస్తు

## రెండురోజులుగా 42 దరఖాస్తులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల బరిలో నిలవడానికి గురువారం కొత్తగా 34 మంది కాంగ్రెస్ నాయకులు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్రంలో 17 లోక్‌సభ నియోజకవర్గాలకు వచ్చే రెండు నెలలలో ఎన్నికలు జరిగే అవకాశం వుండటంతో కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాలను ఎంపిక చేసుకొనే పనిలో పడింది. ఎవరైతే ఔత్సాహికులు ఉన్నారో వారి నుంచి ముందుగా దరఖాస్తులు స్వీకరించి వారి అభ్యర్థిత్వంపై సర్వేచేయించి చివరకు ఏఐసిసికి నివేదిస్తారు. అందులో భాగంగా దరఖాస్తుల స్వీకరణ చేస్తున్నారు . తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క జీవితసహచరిణి నందిభట్టీ కూడా గురువారం దరఖాస్తు చేశారు. వి.హనుమంతరావు ఖమ్మం నుంచి పోటీ చేయడానకి దరఖాస్తుచేశారు. ఖమ్మంనుంచి 3, తుమ్మనాగేశ్వరారావు కుమారుడు తుమ్మల యుగేంధర్ కూడా దరఖాస్తు చేశారు. ఇదిఇలా ఉండగా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాడ దుర్గాప్రసాద్ నందినికి అవకాశంకల్పించాలని కోరారు. వివిసి రాజేంద్ర పసాద్ అనే వ్యాపారవేత్త కూడా దరఖాస్తు చేసుకున్నారు. మహబూబాబాద్ నుంచి 9, నాగర్‌కర్నూల్ నుంచి కె.నగేష్ ,మంద జగన్నాతం తోపాటు 8మంది, వరంగల్ నుంచి 6, భువనగిరి నుంచి చామల కిరణ్ తోపాటు ఆరు దరఖాస్తులు వచ్చాయి. నిజామాబాద్ నుంచి 3 అందాయి. అందులో ఆకుల లలిత కూడా దరఖాస్తు చేసినవారిలో ఉన్నారు. మొత్తంగా 41 దరఖాస్తులు వచ్చాయి.

# కృష్ణానది జలాలు చెరిసగం పంచాలి

## కృష్ణాబెసిన్ అవసరాలు తీర్చాకే పొరుగు ప్రాంతాలకు నీరు తరలించాలి

## జలశక్తి సెక్రటరీకి రాహుల్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** కృష్ణాబేసిన్ అవసరాలు తీర్చిన తదరుపరి పొరుగు బేసిన్‌లకు నీరు తరలించాలని తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌కు చెరిసగం జలాలు పంచాలని ఇరిగేషన్‌అండ్ సిఏడి డిపార్టుమెంట్ సెక్రటరీ రాహుల్‌బొజ్జ తెలిపారు. కేంద్ర జలశక్తి సెక్రటరీకి తెలంగాణ ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జ లేఖ రాసినారు. బచావత్ ట్రిబ్యునల్ -1 ప్రకారం 811 టిఎంసి నీటి ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించారని వాటిని రెండు రాష్ట్రాలకు చెరిసమానంగా పంచడానికి జస్టిస్ బ్రిజెస్‌కుమార్ నేతృత్వంలోని కృష్ణ ట్రిబ్యునల్ -2కు బాధ్యతలు అప్పగించాలని ఆయనకోరారు. 811 టిఎంసిలలో తెలంగాణకు 405.5 టిఎంసిల నీటి వాటా వస్తుందని స్పష్టంచేశారు. శ్రీశైలం ప్రాజెక్టు ఆపరేషన్ ప్రోటోకాల్ లో 264 టిఎంసిలు జలవిద్యుత్ ద్వారా నాగార్జునసాగర్‌కు విడుదల చేయాలని 1962లో ప్లానింగ్ కమీషన్ పేర్కొందని కనీసం 830 అడగులు తీసుకోవాలని, పోతిరెడ్డినుంచి ఎస్ఆర్‌బిసి ద్వారా మొత్తం 34నాలుగు టిఎంసిలు మించి తరలించకుండా కట్టడిచేయాలని ఆయన పేర్కొన్నారు. బేసిన్ వెలుపలికి తరలించకుండా నియంత్రించాలని కోరారు. నీటి సంవత్సరంలో వాడుకోని మిగులు కోటాను వచ్చే సంవత్సరం బదిలీ చేసుకొనేందుకుఅనుమతించాలని కోరారు. తాగునీటివినియోగాన్ని ట్రిబ్యునల్ ప్రకారం 20శాతంగా లెక్కించాలని స్పష్టం చేశారు.

# కన్న తల్లిని కడతేర్చిన కసాయి

**పెద్దమందడి, ఫిబ్రవరి 1 ,ప్రభాత వార్త :** జన్మనిచ్చిన తల్లిని కడతేర్చిన ఘటన వనపర్తి జిల్లా పెద్దమందడి మండల పరిధిలోని అమ్మపల్లి గ్రామం,బండకాడి తండాలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం బండకాడి తండా కు చెందిన వత్తేవత్ చిన్నమ్మ (50) ను తన పెద్ద కుమారుడు వత్తేవత్ రాజు (35) కిరాతకంగా కత్తి పీటతో తల్లి గొంతు కోసి హత్య చేశాడు, సమాచారం అందుకున్న ఎస్సై హరిప్రసాద్ సంఘటన స్థలం చేరుకొని వివరాలు సేకరించి. విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యులు, స్థానికుల ఆధ్వర్యంలో వత్తేవత్ చిన్నమ్మ మృత దేహం ను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ... హైదరాబాద్ లో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న రాజు అనారోగ్యంతో ఇంటికి వచ్చాడని, కుటుంబ కలహాల కారణంగా, తాగిన మైకంలో తన తల్లిని హతమార్చినట్టు ప్రాథమిక విచారణలో తెలిందని, నిందితుగు రాజు నాయక్ పరారీలో ఉన్నాడని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని సీఐ రత్నం, ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

# ఉద్యోగులకు 1నే అందిన వేతనాలు

## విడతల వారీ బాధలకు చెక్

## హామీ నిలబెట్టుకున్న సిఎం రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** ఉద్యోగులు సంబరాలు చేసుకుంటున్నారు. గతంలో విడుతల వారీగా వేతనాలకు జిల్లాల వారీగా వేచి చూస్తూ ప్రతీనెలా 20 వరకు నిరీక్షించే వేతన జీవులకు ప్రభుత్వం 1తేదీనే వేతనాలు జమ చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి జనవరి 1న ఉద్యోగులకు హామీనిచ్చినట్లుగానే జవనరి వేతనం ఫిబ్రవరి 1నే జమ చేశారు. దీంతో ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతీనెలా 5లోగా వేతనాలు చెల్లించాలని సర్కార్ నిర్ణయించింది. అయితే ఫిబ్రవరి 1నే ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలు క్రెడిట్ చేసి తన మాట నిలుపుకుంది. సంక్షేమ పథకాలు ఆలస్యమైనా సరే కానీ ఉద్యోగులకు ఇక్కట్లు కల్పించొదునద అని సీఎం రేవంత్‌రెడ్డి డిసైడ్ అయ్యారు.

ఈ క్రమంలో ట్రెజరీలకు ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసి 28లోగా వేతన బిల్లులను తెప్పించుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఉద్యోగులు ఎంతగానే కృషి చేశారని ప్రభుత్వం భావిస్తోంది. గత ప్రభుత్వం ఉద్యఓగులకు వేతనాలను తీవ్ర జాప్యం చేయడంతో అనేక ఫిర్యాదులు, ఆరోపణలు వెల్లువెత్తడాన్ని గుర్తించిన ప్రభుత్వం మరోసారి అటువంటి ఆరోపణలు పునరావృత్తం కాకుండా ముందసునత చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే సరైన సమయంలో జీతాలు, పెన్షన్లు వేయాలని నిర్ణయించి గురువారం ఖాతాల్లో జమ చేసింది. సరైన సమయంలో జీతాలిస్తే ఉత్సాహంగా సేవలందిస్తారని భావించి ప్రతీ నెల 5లోగా వేతనాలు, పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించింది.

1నే ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలు జమ కావడం హాట్ టాపిక్‌గా మారింది. చాలా కాలం తర్వాత తెలంగాణ ఉద్యోగులు 1నే జీతాలు అందుకున్నారు. దీంతో ఉద్యోగ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తుండగా ఉద్యోగుల పెండింగ్ డీఏలు, పీఆర్సీపై కూడా వచ్చే ఆర్థిక ఏడాదిలో కీలక చర్యలు ఉంటాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఉద్యోగుల సమస్యలు తీరే సమయం వచ్చిందని, కొతనత ప్రభుత్వంలో డిమాండ్లకు పరిష్కారం దక్కనుందని ప్రభుత్వ ఎంప్లాయీస్ చర్చింకుంటున్నారు. ఇకపై ప్రతీనెల 1నే వేతనాలు, పెన్షన్ల జారీ ఉంటుందని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. వేతనాల బిల్లుల్లో జాప్యం ఉంటే తప్ప ప్రభుత్వంనుంచి ఎటువంటి వ్యతిరేకత లేదని అధికారులు వెల్లడించారు.

సాధారణంగా ప్రతీనెల సీఎఫ్ఎంఎస్ ద్వారా 31 అర్ధరాత్రినుంచే వేతనాలు బ్యాంకు అకౌంట్లలో పడే ఆనవాయితీ గత కొన్నేళ్లుగా నిల్చిపోయింది. గడచిన పదేళ్లలో ఉద్యోగులు పలు నెలల్లో తీవ్రంగా వేచి చూడాల్సిన పరిస్థితి తలెత్తిన సందర్భాలు అనేకం ఎదురయ్యాయి. దీంతో పిల్లల చదువులు, రుణాల ఈఎంలపై ప్రభావం పడేది. దీంతో కొంత కాలంగా ఉద్యోగులు, పెన్షనర్లు 1నే జీతాల కోసం అనేక ఫిర్యాదులు చేశారు. విడతల వారీ జీతాలపై యూనియన్లలో చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. అయినా గడచిన రెండేళ్లుగా ఉద్యోగులకు పెద్దగా ఓదార్పు లభించలేదు. కాగా తెలంగాణలో ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో మొదటి నెలలో జనవరి 2న జీతాలు ఖాతాలలో పడ్డాయి. తాజాగా ఫిబ్రవరి 1న వేతనాలు ఖాతాలలో జమయ్యాయి.

# శేఖర్ కమ్ముల దర్శకత్వంలో...



అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అద్భుతమైన చిత్రాలను రూపొందించటంలో మంచి పేరుతెచ్చుకున్న సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల ప్రస్తుతం సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జునతో మల్టీస్టారర్ చేస్తున్నారు. నారాయణ్ దాస్ కె.నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వరసినిమాస్ ఎల్ఎల్పి (ఏషియన్‌గ్రూప్ యూనిట్) బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ప్రొడక్షన్ హౌస్ తమ కొత్త చిత్రాన్ని ప్రకటించింది.. నాగచైతన్య , సాయిపల్లవితో క్లాసిక్ లవ్‌స్టోరీ ప్రస్తుతం జరుగుతునన డిఎన్ఎస్ తర్వాత ఈ మాగ్నమ్ ఓపస్ మూవీ ఎస్వీసిఎల్ఎల్పితో శేఖర్ కమ్ముల థర్నడ కొలాబరేషన్ శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పి , అమిగోస్ క్రియేషన్స్ ప్రై.లి సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి.. సోనాలి నారంగ్ సమర్పిస్తున్నారు. ఈ కొత్త చిత్రం లార్జర్ దేన్ లైఫ్‌గా ఉండబోతోంది.. ప్రస్తుతం ప్రీపొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. మరిన్ని వివరాలను త్వరలో మేకర్స్ తెలియజేయనున్నారు.

# రామ్‌చరణ్ తదుపరి చిత్రం సంగతులు



గ్లోబల్ స్టార్‌రామ్‌చరణ్.. బుచ్చిబాబు సాన, వెంకట సతీష్ కిలారు, వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ పాన్‌ఇండియా ఫిల్మ్ ఆర్‌సి 16 అత్యంత భారీ బడ్జెట్ భారీస్థాయిలో వెంకట సతీష్‌ను ఎమ్మెల్యే నిర్మించున్నారని తెలిపారు. గ్లోబల్ స్టార్‌డమ్ తన తదుపి చిత్రం ఆర్‌సి 16 కోసం ఉప్పెన లాంటి బ్లాక్‌బస్టర్ డెబ్యూ యంగ్ టాలెంటెడ్ దర్శకుడు బుచ్చిబాబు సానతో జతకట్టనున్నారని అన్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పిస్తోంది.

# హర్షచెముడు 'సుందరం మాస్టర్' రెడీ



ఆర్ టి టీం వర్క్స్, గోల్డెన్ మీడియా పతాకాలపై మాస్‌మహారాజా రవితేజ, సుధీర్‌కుమార్ కుర్రు నిర్మిస్తున్నచిత్రం సుందరం మాస్టర్.. ఈచిత్రంలో హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రలు పోషించారు.. అల్‌రెడీ ఇది వరకు వదిలిన కంటెంట్ అందరిలోనూ ఆసక్తికల్గించింది.. ఒక గ్రామంలో కష్టపడే ఉపాధ్యాయుడి చుట్టూ సుందరం మాస్టర్ కథ ఉంటుంది. మిర్యాల మెట్ల అనే మార్మూల గ్రామంలో ఇంగ్లీషు టీచర్‌గా సుందరం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అన్ని వయసులవారు ఇంగ్లీషు నేర్చుకోవటానికి విద్యార్థులుగా నమోదుచేసుకుంటారు. సుందరం మాస్టారు వాళ్లందరికీ భాషని ఎలా బోధిస్తారనే దాన్ని వినోదాత్మక చిత్రంగా రూపొందించారు. ఈచిత్రాన్ని ఈనెల 23న విడుదల చేయనున్నట్టు గురువారం ప్రకటించారు. నూతన దర్శకుడు కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం మిర్యాలమిట్ట విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కామెడీ డ్రామా. మాస్ మహారాజ్ రవితేజ ఈచిత్రాన్ని నిర్మిస్తుండటంతో ఈచిత్రానికి మంచి బజ్ ఏర్పడింది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.






న్యూ ఫోటో లుక్: ప్రియాంక జవాల్కర్

# 'బిగ్‌బాస్' అమర్‌దీప్, సుప్రిత జంటగా...

బిగ్‌బాస్ ఫేమ్ అమర్‌దీప్‌చౌదరి హీరోగా, నటి సురేఖావాణి కుమార్తె సుప్రీత హీరోయిన్‌గా నూతన చిత్రం ప్రారంభమైంది.. మహర్షి కూండ్ల సమర్పణలో ఎం3 మీడియా బ్యానర్‌పై మహా మూవీస్‌తో కలిసి ప్రొడక్షన్ నెంబ 2గా మహేంద్ర నాథ్ కూండ్ల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. గురువారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. తొలి సన్నివేశానికి బసిరెడ్డి క్లాప్ ఇచ్చారు. ఏఎం రత్నం కెమెరా స్విచ్చాన్‌చేశారు.. వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు.. నిర్మాత మహేంద్రనాద్ కూండ్ల మట్లాడారు.. ఎం.3 బ్యానర్‌పై ప్రొడక్షన్



నెంబ2గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు.,. అమర్‌దఈప్ చౌదరి, సుప్రిత జంటగా నటి స్తున్నారని తెలిపారు. ఇండియన్ సినిమాలో ఇంతవరకు ఎవరూ టచ్ చేయని పాయింట్ అన్నారు.. ఈచిత్రాన్ని మా దర్శకుడు ఎలా తీస్తాడు?.. సినిమా ఎలా ఉంటుంది? తర్వాత మాట్లాడతామని, కానీ సినిమా మాత్రం చాలా కొత్త పాయింట్‌తో ఉంటుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మల్యాద్రి రెడ్డి మాట్లాడుతూ, మా లాంటి కొత్తవాళ్లని ఎం3 మీడియా ఎంతో ప్రోత్సహించిం దన్నారు. ఇంకా మాలాంటి కొత్తవాళ్లని, యంగ్ టాలెంట్ ఉన్నవాళ్లని ఎంకరేజ్ చేస్తూనే ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో అమర్ చౌదరి, సుప్రిత, సీనియర్ హీరోయిన్ తేజస్వీ, గౌతమ్ కృష్ణ, సురేఖావాణి, కమెడియన్ రఘు, నటుడు, దర్శకఉడు తల్లాడ సాయికృష్ణ తదితరులు మాట్లాడారు.

# రొమాంటిక్ కామెడీతో 'మిస్ పర్ఫెక్ట్'

బిగ్‌బాస్ ఫేమ్ అభిజిత్ నటించిన వెబ్ సిరీస్ మిస్ పర్ఫెక్ట్ .. ఈ వెబ్‌సిరీస్‌లో లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా నటించింది. అభిజ్ఞ ఉతలూరు మరో కీరోల్ చేశారు.. ఈ వెబ్‌సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకత్వం వహించారు.. ఫిబ్రవరి 2 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో మిస్ పర్ఫెక్ట్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.. ఈ సందర్భంగా ఈసిరీస్ హైలెట్స్‌ను హీరో అభిజీత్ అందించారు.. మిస్ పర్ఫెక్ట్ వెబ్‌సిరీస్‌లోతాను రోహిత్ అనే క్యారెక్టర్‌లో నటిస్తున్నానని తెలిపారు. చాలా లేజీ పర్సన్‌గా కన్పిస్తానని, జీవితంలో ఎలాంటి లక్ష్యమంటూ ఉండదు. ఏదో డబ్బుకోసం ఉద్యోగం చేస్తుంటాడు కానీ, అదీ సీరియస్‌గా తీసుకోడని తెలిపారు. రోహిత్‌కు ఇష్టమైన విషయం ఒక్కటే వంట చేయటం అనానన‌రు. అది మాత్రం శ్రద్ధగా చేస్తుంటాడని అన్నారు. రియల్ లైఫ్‌లో రోహిత్ లాంటి క్యారెక్టర్స్‌ను చాలా మందిని చూశానని, నా ఫ్రెండ్స్ కూడ అలాంటి వాళ్లు ఉన్నారని తెలిపారు. ఉద్యోగంలో ఇష్టంతో ఉండలేక .. బయటకు వచ్చిన బిజినెస్‌తో రిస్క్ చేయలేక ఈ సంఘర్షణలో ఉండిపోతారని అన్నారు. ఎవరైనా ఉద్యోగం కాదని వేరే పనిచేయాలనుకంటే అది 30-36 ఇయర్స్‌లోనే చేయాలన్నారు. 40 దాటిన తర్వాత రిస్క్ చేయాలన్నాచేయలేరన్నారు. అపుడు ఇంకా బాధ్యతలు పెరిగిపోతాయన్నారు. నా రియల్ లైఫ్‌లో రోహిత్ తో కొంత పోల్చుకుంటూ గానీ, యాక్టర్‌గా నా కెరీర్ విషయంలో మాత్రం సీరియస్‌గా బాధ్యతలు పెరిగిపోతాయన్నారు. కార్యక్రమంలో నటి లావణ్య త్రిపాటి తదితరులు మాట్లాడారు.



# 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు'కు విజయ్ దేవకొండ అభినందన

సుహాస్ హీరోగా నటించిన అంబాజీపేట మ్యారేజి బ్యాండును జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్ ధీరజ్‌మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఈచిత్రం ఈనెల 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా బిగ్ టికెట్ రిలీజ్‌ను స్టార్ హీరో విజయ్ దేవరకొండ చేతులమీదుగా నిర్వహించారు.. ఈ




సినిమాను చూసిన ఆయన చాలా బాగుందంటూ అభిందనలు తెలిపారు. ఇదొక స్పెషల్ మూవీ అని, తప్పకుండా ఘనవిజయం సాధిస్తుందని తెలిపారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, బిగ్‌టికెల్ లాంచ్ చేయటం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మంచి సినిమా ప్రమోషన్‌లో భాగమవటం హ్యాపీగా ఉందన్నారు. ఈసినిమా టీజర్ దగ్గర నుంచి ఒక ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తూ వచ్చిందన్నారు. ఈ మూవీ టీంలోని ప్రతి ఒక్కరూ నాకు దగ్గరి వాళ్లన్నారు.

**గీతానంద్, నేహా సోలంకి జంటగా దయానంద్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం గేమ్ ఆన్.. సీనియర్ నటుడు మధుబాల, ఆదిత్యమీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రలు పోషించారు.. కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై , రవికస్తూరి ఈసినిమాను నిర్మించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ఫిబ్రరి 2న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల అవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ , ట్రైలర్, పాటలకు మంచి స్పందన వస్తోంది.. సినిమా రిలీజ్ సందర్భంగా హీరో గీతాసింగ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**



ఇదొక యూనిక్ స్టోరీ.. రెగ్యులర్‌గా కాకుండా డిఫరెంట్‌గా చేయాలని ప్రయత్నించాం.. హీరో లూజర్ నుంచి విన్నర్‌గా ఎలా మారాడు.. అనేది ఆసక్తికరంగా ఉంటుంది. దీనిలో భాగంగా ఉండే టాస్కులు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి.. డైరెక్టర్ దయానంద్ మా

## గొప్ప హిట్ అవుతుంది.

తమ్ముడు కావటంతో స్క్రిప్టు విషయంలో ఇద్దరం బాగా డిస్కస్ చేసుకునే వాళ్లం.. మేమిద్దం కలసిచాలా షార్ట్‌ఫిల్మ్ చేశాం... తమ్ముడు స్టోరీ రాస్తే నేను యాక్ట్ చేసేవాడిని. అలా మా ఇద్దరి మధ్య మంచి బాండింగ్‌తోపాటు సింక్ ఉడేద.. ఈసినిమా విషయంలో మాకు ఆ ఎక్స్‌పీరియన్స్ బాగా ఉపయోగపడింది. రియల్ టైం సైకలాజికల్‌గా సాగే ఈసినిమాతో ప్రేక్షకులు గేమ్ వర్డ్‌లోకి వెళ్లిపోతారు.. యాక్షన్ సీక్వెన్స్‌లు కూడ చాలా కొత్తగాఉంటాయి.. నేహా సోలంకి, నాకు మధ్య ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ బాగుంటుంది.. ఆమె కూడా ఇందులో కీరోల్ చేసింది.. సీనియర్ ఆర్టిస్టులు మధుబాల గారు, శుభలేఖ సుధాకర్, ఆదిత్యమీనన్ వంటివార్లు ఇందులో నటించటం సినిమా నెక్స్ట్ లెవల్‌కు వెళ్లింది.. మధుబాల గారు ఇప్పటివరకు కన్పించని కొత్త క్యారెక్టర్‌లో కన్పిసానతరు. ఇందులో క్రేజీ బ్యాక్ స్టోరీ ఉంటుంది.. ప్రేక్షకరులు ఎవరూ ఊహించలేరు అనేతంగా ఉంటుంది.. ఆదిత్యామీనన్ గారు గ్రేషేడ్‌లో కన్పిస్తారు.. శుభలేఖ సుధాకర్‌గారు మా తాత పాత్రలో ఇన్‌స్పైరింగ్ చేయనున్నారు.గత మూడు రోజులుగా వేస్తున్న ప్రీమియర్స్‌కు మంచి స్పందన వస్తోంది.. యంగ్ ఏజ్ నుంచి

# 'మార్కెట్ మహాలక్ష్మి' పోస్టర్

కేరింత..మూవీ ఫేమ్ హీరో పార్వతీశం, నూతన పరిచయం హీరోయిన్ ప్రణీకాన్వికా జంటగా నటిస్తున్నచిత్రం మార్కెట్ మహాలక్ష్మి... వీఎస్ ముఖేష్ యువ దర్శకత్వంలో , ప్రొడ్యూసర్ అఖిలేష్ కలారు నిర్మించారు. బి2పి స్టూడియోస్ ద్వారా తెరకెక్కిన ఈచిత్రంలో హర్షవర్ధన్, మహబూబ్ బాషా, ముక్కు అవినాష్ నటించారు. ఈమూవీ కాన్సెప్ట్ పోస్టర్‌ను దర్శకుడు, రైటర్ బివిఎస్ రవి ట్విట్టర్ ద్వారా డిజిటల్ లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గతగంలో



హీరో పార్వతీశం తన మూవీస్‌లో ప్రేక్షకులను అలరించారని తెలిపారు. ఈచిత్రం మంచి సక్సెస్ అందుకోవాని టీంకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. దర్శకుడు వీఎస్ ముఖేష్ మాట్లాడుతూ, సినిమా ఇండస్ట్రీకి కొత్తవాళ్లు ఎవరు వచ్చినా మొదటగా వెల్కమ్ చెప్పి ప్రోత్స హించేవారిలో బివిఎస్ రవిగారు ఒకరు అని అనానన‌రు. మా కాన్సెప్ట్ మోషన్ పోస్టర్ రిలీజ్ చేయమని అడగ్గానే, ఒకే చెపఇ్ప మా టీమ్‌కు బ్లెస్సెస్ చెప్పింనందుకు చాలా సంతోషం అన్నారు.



# టోనర్ తగినదేనా ?

**స్కిన్ కేర్ రొటీన్‌లో ఇది ఉండాల్సిందే. అంటూ టోనర్ గురించి చాలామంది తారలు చెబుతోంటే విన్నా కదూ! లోతుగా శుభ్రం చేయడమే కాదు..చర్మ ఆరోగ్యాన్నీ సంరక్షిస్తుంది. అందుకే దీనికీ ప్రాధాన్యం అయితే.. తగినది ఎంచుకుంటేనే లాభాలు ఎక్కువ.**

- మీది పొడి చర్మమైతే.. తేమను అందించే రకాలను ఎంచుకోవాలి. వీరు పెప్టైడ్స్, రోజ్‌హిప్ సీడ్ ఆయిల్, జొజోబా ఆయిల్, డైమెథికాన్, గ్లైకాలిక్ యాసిడ్ రకరాలను ఎంచుకోవాలి.
- జిడ్డు చర్మం ఉన్నవారు తాజాదనాన్ని కలిగించే వాటికే ఓటెయాలి. అందుకని ఆల్కహాల్ ఉన్నవి ఎంచుకుంటే చర్మానికి హాని చేస్తాయి. కాబట్టి.. వీరికి సాలిసలిక్ యాసిడ్, విచ్ హాజల్, ఆల్ఫాహైడ్రాక్సీ యాసిడ్‌లు ఉన్నవి మేలు.
- సున్నితత్వమైతే.. కలబంద, చామంతి గుణాలున్నవి ఎంచుకోవాలి. ఇవి చర్మని న శాంతపరిచి అలర్జీలు, ఎరుపెక్కడం వంటివి రాకుండా కాపాడతాయి.
- అయితే.. చర్మతత్వమేదైనా నీటి ఆధారిత రకాలనే ఎంచుకోవాలి. అలాగే.. ఆల్కహాల్, పారాబెన్స్, బెంజైల్ పెరాక్సైడ్ వంటివి స్కిన్‌కి హాని చేస్తాయి. ఇవి లేకుండానూ చూసుకోవాలి.

# కేన్సర్ నుంచి కోలుకునేలా చిరుధాన్యాలు..




**ఇంట్లో ఇద్దరు క్యాన్సర్ బాధితులు. వాళ్లకి ధైర్యం చెబుతూ, బలమైన ఆహారం అందించే క్రమంలో చిరుధాన్యాల శక్తి గురించి చాలా విషయాలే తెలుసుకున్నారు బెల్లంకొండ సుప్రియ. తనుపడ్డ బాధ మరొకరు పడకూడదని ఫ్యాక్టరీ స్థాపించి.. రెస్టరెంట్లకి చిరుధాన్యాలతో చేసిన దోశ, ఇడ్లీ పిండిని పెద్ద ఎత్తున సరఫరా చేస్తూ లాభాలబాట పట్టారు. ఆ విశేషాలను తెలుసుకుందాం..**

ఇంట్లో ఒకరికి అనారోగ్యం అంటేనే తట్టుకోవడం కష్టం. అలాంటిది మా ఇంట్లో అమ్మ, మామగారు ఇద్దరికీ క్యాన్సర్. ఇక మా పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి. ఈ పరిస్థితుల నుంచి మాకు ఊరటనిచ్చినవి చిరుధాన్యాలే. మాది విశాఖపట్నం. అమ్మ నాగవల్లి, నాన్న నారాయణమూర్తి బిహెచ్ఇఎల్‌లో పనిచేసి రిటైర్ అయ్యారు. బిటెక్ మెకానికల్ చదివి ఇన్ఫోటెక్‌లో రెండేళ్లు పనిచేశా. మావారు అంజనీ కుమార్ ఐటి ఉద్యోగి. పెళ్లి తర్వాత జెనీవా వెళ్లిపోయాం. అంతా బాగానే ఉంది అనుకొనే సమయానికి.. మామగారికి క్యాన్సర్ అని తెలిసింది. ఇండియా వచ్చేశాం. ఆయనకి చికిత్స అందిస్తున్నప్పుడే, అమ్మకీ రొమ్ముక్యాన్సర్ అని తెలిసింది. మా ఇద్దరికీ ఏం చేయాలో పాలుపోలేదు. వాళ్లకి ఏ చెడు అలవాట్లూ లేవు. ఆరోగ్యపంపట్ల శ్రద్ధ ఉంది. మరి ఎందుకిలా? సమాధానం లేదు. డాక్టర్లు రసాయనాల్లేని ఆహారమే ఇవ్వమన్నారు. అప్పుడు మొదలైంది. స్వచ్ఛమైన ఆహారం కోసం మా వెతుకులాట. ఆ క్రమంలోనే చిరుధాన్యాలపై పనిచేస్తున్న ఖాదర్‌వలీ వీడియోలు దొరికాయి. క్యాన్సర్ బాధితులకు ఆయన సూచించే డైట్‌తో ప్రయోజనం ఉంటుందనిపించింది. దాంతో ఇంట్లో వాళ్లకి వాటినే ఓపిగ్గా వండి పెట్టేదాన్ని. కొన్నాళ్లకి ఇద్దరికీ చికిత్స గుణం కనిపించింది. వాళ్లు కోలుకోవడానికి మిల్లెట్స్ సహకరించాయని నమ్మా. ఐదేళ్లవుతోంది. వాళ్లు ఆరోగ్యంగా ఉన్నారు. నేను కాస్త తెరిపినపడ్డాక.. నాకు తెలిసినవారంతా ఏం తింటున్నారో దృష్టి పెట్టా. ఆకలంటే పిల్లలకి బేకరీ ఆహారమో, ఫాస్ట్‌ఫుడ్డో ఇవ్వడం బాధనిపించింది. ఆ తీరు మార్చాలనుకున్నా. అందుకే 2019లో హైదరాబాద్‌లో మిల్లెట్స్‌తో చిన్న వ్యాపారాన్ని మొదలుపెట్టాం. ఇంతలో కొవిడ్...

**కొవిడ్ చేసిన సాయం...** ముందుగా స్ట్రీట్‌ఫుడ్ తయారీదారుల్లో మార్పు తీసుకురావాలనుకున్నా. మైదాకి బదులుగా మిల్లెట్స్ ప్రత్యామ్నాయం గురించి చెప్పా. ఒక్కరూ వినలేదు. ఒప్పించడం కష్టమైంది. ఆశలు వదలుకుంటున్న సమయంలో కొవిడ్ మాకు వరమైంది. ఎందుకంటే అందరూ వ్యాధినిరోధకశక్తిపై దృష్టిపెట్టారు. నావంతుగా ఒక షాప్ పెట్టి మిల్లెట్స్‌తో గుంటపొంగనాలు, దోసె, ఇడ్లీలు వేసిచ్చేదాన్ని. నా ప్రయత్నం విజయవంతమై, చాలామంది ఇవి తినడానికి ఆసక్తి చూపించారు. ఆ ఉత్సాహంతోనే స్ట్రీట్‌ఫుడ్ దుకాణాలకీ, రెస్టరంట్లకీ దోసె, ఇడ్లీ పిండిని అందిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన చేశా. ఎవరి భాగస్వామ్యంతో అయినా చేద్దాం అంటే ఒక్కరూ ముందుకు రాలేదు. చివరికి నేనూ, మావారు కలిసి 2021లో నిజాంపేట్‌లో బ్యాంకు రుణంతో ఫ్యాక్టరీని మొదలుపెట్టాం. పాలిష్ పట్టని అరికెలు, సామలు, కొర్రలు, రాగులతో చేసిన ఇడ్లీ, దోసెపిండిని తయారు చేసేదాన్ని. రుచీ, నాణ్యత బాగుండటంతో.. ఆర్డర్లు పెరిగాయి. ఇంట్లో పిల్లలు ఆకలి అంటే జంక్‌ఫుడ్ వైపు చూడకుండా ఫ్రిజ్‌లో మిల్లెట్ బేటర్ రెడీగా ఉండాల్సింది నా కల. ప్రస్తుతం రోజుకి 500 కేజీల పిండిని రెస్టరంట్లకి అందిస్తున్నాం. ఏడాదికి రూ. కోటి వ్యాపారం చేస్తున్నాం. అనంతపురం, తమిళనాడు, మహారాష్ట్ర రైతుల నుంచి వీటిని కొనుగోలు చేస్తున్నాం. ఓ రెస్టరంట్‌నీ ప్రారంభించాం. ఇదీ లాభాల బాటలోనే ఉంది. మా వద్ద 130 మంది ఉపాధి పొందుతున్నారు. తీరిక చిక్కినప్పుడల్లా.. చిరుధాన్యాల శక్తి గురించి ప్రచారం చేస్తున్నాం. ఎగ్జిబిషన్లలో ప్రదర్శనలూ ఇస్తున్నా. బస్టాండుల్లో మా కియోస్క్‌లను ఏర్పాటు చేసుకొనే అవకాశం దొరికింది. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలకూ దోసె, ఇడ్లీ పిండిని అందించనున్నాం. నా కృషికి గుర్తింపుగా గత ఏడాది తెలంగాణ ప్రభుత్వం నుంచి ఉత్తమ వ్యాపారవేత్త అవార్డుని అందుకోవడం సంతోషంగా అనిపించింది.



# పండంటి పాపాయి కోసం..



**ఆరోగ్యకరమైన బిడ్డ పుట్టాలని ప్రతి తల్లీ కోరుకుంటుంది. అయితే ఆహార నియమాలతోపాటు ఆమె ఎదుర్కొనే పరిస్థితులు కూడా బిడ్డ మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపిస్తాయి.** ఎందుకంటే వివక్ష, పక్షపాతం, భిన్న సంస్కృతిలో జీవించటం.. వంటివన్నీ మహిళల మెదడుపై ప్రతికూల ఫలితాలు చూపిస్తాయట. అంతేకాదు కుంగుబాటు, దిగజారిన సామాజిక, ఆర్థిక పరిస్థితులు, ఒత్తిడి, బాల్యంలో హింసను ఎదుర్కోవడం.. వంటివి వాళ్లను తీవ్రంగా కలచివేస్తుంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఉన్నస్త్రీలకు పుట్టిన శిశువుల మెదడులో నాడులమధ్య అనుసంధానం బలహీనంగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఇవి భవిష్యత్తులో అనేక మానసిక సమస్యలకు దారితీస్తాయట. అందుకే ఎలాంటి గడ్డు పరిస్థితిలోనైనా గర్భిణులు ధ్యానం, వ్యాయామం చేయడం వంట వాటిద్వారా మనసును ఎంత ప్రశాంతంగా ఉంచుకోగలిగితే పాపాయి అంత ఆరోగ్యంగా ఉంటుంది.

# మెరిపించే అంజీరా !

**ఆరోగ్యకరమైన చర్మం, ఒత్తైన జుట్టునీ ఇష్టపడని అమ్మాయిలుండరు. అందుకోసం వాడే రసాయనిక ఉత్పత్తులూ ఎన్నో. వాటితో కొన్నిసార్లు దుష్ఫలితాలూ తప్పవు. అలాకాకుండా ఎన్నో పోషకాలున్న ఎండుఫలం అంజీరాని తిని చూడండి. మార్పు మీకే తెలుస్తుంది.**

**చర్మం కోసం ...** నానబెట్టిన అంజీరాని క్రమం తప్పకుండా తీసుకంటే. ఇందులో పుష్కలంగా ఉండే విటమిన్లూ యాంటీ ఆక్సిడెంట్లూ ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి ఆరోగ్యకరమైన, మెరిసే చర్మాన్ని అందిస్తాయి. ఇవి చర్మానికి తేమను అందించి ముఖంపై మచ్చలు, ముడతలను తగ్గిస్తాయి. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్లు, పాలీఫెనాల్స్ చర్మాని ఎండనుంచి కాపాడటమేగాక, పాడయిన చర్మ కణాలను బాగుచేస్తాయి. పొడిచర్మం ఉన్నవారు తీసుకుంటే సహజ మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ,ఇ, జింక్‌లు వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి. రోజూ రెండు మూడు అంజీరా తింటే పిగ్మెంటేషన్ తగ్గి, స్కిన్‌టోన్ మెరుగుపడుతుంది. సున్నితమైన చర్మం ఉన్న వాళ్లకి ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల వల్ల ఆయా సమస్యలు తగ్గుతాయి.



**శిరోజాల కోసం..** అంజీర్లో పుష్కలంగా ఉండే ఐరన్ రక్త ప్రసరణను మెరుగుపరచటం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. ఇందులో ఉండే కాల్షియం మెగ్నీషియంలు గోళ్ల పెళుసు బారి, మిరగకుండా చూస్తాయి.

# గుండె ఆరోగ్యానికి ఈ జాగ్రత్తలు..



**ప్రత్యేకించి మహిళలు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే నెలసరి సమస్యల్ని** తగ్గించుకోవడం, పిసిఓఎస్‌ను అదుపు చేసుకోవడంతో పాటు మరికొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలంటున్నారు నిపుణులు.

వ్యాయామం ఎలాంటి సమస్యకైనా విరుగుడుగా పనిచేస్తుంది. ఎక్సర్‌సైజ్ చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. తద్వారా గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం తగ్గయి అని కొన్ని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. అందుకే క్రమం తప్పకుండా వర్కవుట్‌ను రొటీన్‌లోన భాగం చేసుకోవడం మంచిది. రోజూ కనీసం పది వేల అడుగులు వేయడం, మెట్లెక్కడం, భోజనం తర్వాత కాసేపు నడవడం.. ఇలా శరీరానికి కాస్త శ్రమ కలిగించినా చక్కటి ఫలితం ఉంటుంది.

- గుండె ఆరోగ్యంగా ఉండాలంటే బరువును అదుపులో ఉంచుకోవడం కూడా కీలకమే. ఈ క్రమంలో ఎత్తును బట్టి ఎంత బరువు (బిఎంఐ) ఉండాలో నిర్ధారించుకోవాలి. మీ బిఎంఐ ఎంతో తెలుసుకొని.. మీరు బరువు పెరగాలా, తగ్గాలా, దానికోసం ఎలాంటి ఆహార నియమాలు పాటించాలి. ఎలాంటి వ్యాయామాలు చేయాలి? వంటి విషయాలనీనన నిపుణులను అడిగి తెలుసుకుంటే మంచిది. ఇలా బిఎంఐని లఅదుపులో ఉంచుకోవడం వల్ల గుండె సమస్యలు వచ్చే అవకాశం 32 శాతం తగ్గుతుందట.
- రక్తంలో చక్కెర స్థాయులు బిపి ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవడం వల్ల ఏమైనా హెచ్చుతగ్గులుంటే డాక్టర్ సలహా మేరకు వాటిని అదుపు చేసుకోవచ్చు.
- చిరుతిండ్లు నూనె సంబంధిత పదార్థాలంటే ఎవరికైనా ఇష్టమే! కానీ వాటిని



అమితంగా తీసుకుంటే మాత్రం బరువు పెరిగిపోయి తద్వారా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. కాబట్టి ఇలాంటి ఆహార పదార్థాలను మితంగా తీసుకోవడం లేదా వీటిని పూర్తిగా పక్కన పెట్టేయడం మంచిదంటున్నారు నిపుణులు.

- శరీరానికి తగిన పని చెప్పకుండా గంటల తరబడి ఒకేచోట కూర్చుండిపోయే వారిలో గుండె జబ్బులు, మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువని చెబుతున్నాయి అధ్యయనాలు, కాబట్టి శరీరానికి తగినంత వ్యాయామం అందేలా జాగ్రత్తపడాలి.
- మానసిక సమస్యలు కూడా గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. కాబట్టి మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ధ్యానం, యోగా, శ్వాస సంబంధిత వ్యాయామాలు సహకరిస్తాయి.ఇలా మనం తీసుకునే జాగ్రత్తలన్నీ గుండె ఆరోగ్యాని మెరుగుపరచమేకాదు .. ప్రత్యుతనపత్తి వ్యవస్థలో లోపాలు, నెలసరి సమస్యలు, ఇతర అనారోగ్యాల నుంచి కూడా విముక్తి కలిగిస్తాయి. కాబట్టి వీటిని గుర్తుపెట్టుకొని గుండె ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు.

**చెలి చిట్కా**

**బియ్యం పురుగుల పట్టి పాడవుతుంటే ఒక కిలోబియ్యానికి రెండు స్పూన్‌ల బోరిక్‌పౌడర్‌ను కలిపివుంచితే పురుగులు చేరవు. అయితే తిరిగి వాటిని వంటకు వాడేముందు ఎక్కువ సార్లు కడిగి బోరిక్‌పౌడర్ వదిలిన తర్వాతే వంటకు ఉపయోగింపవలెను.**

# బేకింగ్ సోడాతో..



**వంటల్లో వాడే బేకింగ్ సోడా.. అందాన్ని కాపాడటంలోనూ, ఇంటిని శుభ్రంగా ఉంచడంలోనూ, మొక్కలు ఆరోగ్యంగా పెరిగేందుకూ, తోట పనిముట్ల శుభ్రతకూ చక్కగా ఉపయోగపడుతుంది.**

- తోటను శుభ్రపరచడానికి వాడే పరికరాలకు పట్టిన దుమ్మూధూళినీ, తుప్పునీ తొలగించడానికి బేకింగ్‌సోడా ఉపయోగపడుతుంది. దీన్ని పేస్టు చేసి రుద్ది కడిగితే సరి.
- ఇంటితోటను పెంచేవారిలో కొందరికి జలగలు విసుగు తెప్పిస్తాయి. ఇవి మొక్కలను నాశనం చేస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే అవి తిరిగే చోట కాస్త వంటసోడాను చల్లితే సమస్య తీరుతుంది.
- చిటికెడు తినే సోడాతో దంతాలను రుద్దితే.. గారపోయి మిలమిలలాడతాయి.
- ఫ్లాస్క్ వాసన వస్తుంటే.. అందులో చెంచా వంటసోడా వేసి రోజంతా వదిలేయండి చాలు.
- దుస్తులు ఉతికే నీళ్లల్లో కప్పు బేకింగ్ సోడా కలిపితే సాఫ్ట్‌నర్‌గా ఉపయోగపడు తుంది. కొత్తదనం కోల్పోకుండా ఉంటాయి.

# గుర్తింపు రావాలంటే..

**ఆరునెలల్లో మనమేంటో తెలిసిపోతుంది. వ్యక్తిగత లేదా వృత్తి జీవితాల్లో నలుగురిలో ప్రత్యేకంగా ఉండాలని కోరుకోని అమ్మాయి ఉంటుందా! ఈ గుర్తింపు రావాలంటే ఈ సూత్రాలు పాటించాల్సిందే..**

**ఆహార్యంతో:..** పుట్టుకతో వచ్చిన ఛాయ, రూపం.. వంటి వాటిని మార్చలేం. కానీ ఉన్నదాంట్లోనే ఉత్తమంగా కనిపించే అవకాశం మన చేతుల్లోనే ఉంది. అలాగని ఖరీదైన బ్రాండెడ్ దుస్తులు, వస్తువులు వేసుకోవాలనే కాదు. మనం ఏది ధరించినా అందులో మన వ్యక్తిత్వం ప్రస్ఫుటించాలి. హుందాతనాన్ని మరింత పెంచేలా ఉండాలి. ఎవరు ఎంత చెప్పినా సరే.. ఒక మనిషిని చూడగానే ఎదుటివారు మొదట గమనించేది మన ఆహార్యాన్నే.. కాబట్టి దానిమీద శ్రద్ధపెట్టడం చాలా ముఖ్యం.




**నువ్వు నీలా ఉంటేనే..** కొందరు నలుగురు మెప్పు పొందాలని.. లేని అలవాట్లు, పద్ధతులను అనుసరిస్తుంటారను. ఈ ధోరణి సరికాదు. ఎందుకంటే మనం ఎంత దాచిపెట్టినా మన వ్యక్తిత్వం ఎదుటి వారికి 6 నెలల్లోపే తెలిసి పోతుందట. దాన్ని ఎక్కు రోజులు ఎవరి దగ్గరా దాచలేమనేది అందరికీ తెలిసిన సత్యమే. ముందు మనం మనలా, నిజాయి తీగా ఉండాలి. మన నమ్మకాలను, విలువలను, వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా ఉండాలి. అప్పుడే మనకు స్నేహితులు, బంధువులు ఎవరి వద్దయినా గౌరవం ఉంటుంది.

**వినటం నేర్చుకుంటే..** ఒక్కోసారి మన ఎదుటివారు చెప్పే విషయాలను శ్రద్ధపెట్టి వినం. అలాంటప్పుడు మనం తిరిగి సమాధానం చెప్పాల్సివస్తే ఏం చెప్పాం? అందుకే ఇతరులు చెప్పే విషయాల్ని శ్రద్ధగా విని, ఆలోచించి స్పందిస్తే వారిని మనం గౌరవించినట్లే. అప్పుడు వాళ్లూ మనల్ని తిరిగి గౌరవిస్తారు. అదే విధంగా మనం రకరకాల వ్యక్తులతో కలిసి పనిచేస్తుంటాం. ఒక్కొక్కరి ఆలోచన, అభిప్రాయాలు భిన ్నంగా ఉంటాయి. తొందరపడి వాళ్లపైన మీరు ఇది అనే ముద్ర వేయకుండా చెప్పింది వినాలి. అది మన అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచటమే కాకుండా, వారితో మన అనుబంధాన్నీ బలపరుస్తుంది. దాంతో పాటు గౌరవాన్నీ ఇస్తుంది.

# పరమ గురువు

**మన సనాతన మతాన్ని** వేదమతం అంటారు. ద్వైతులైనా, అద్వైతులైనా, విశిష్ట అద్వైతులైనా, వైష్ణవులైనా, శైవులైనా, మరెవరైనా వేదాలపై ఆధారపడినవారే. అందుకే వేదరక్షణ అత్యంత ప్రాముఖ్యమైనది. అందువల్ల పరమగురువు చంద్ర శేఖరేంద్ర సరస్వతీస్వామివారు ఒకసారి ఇలా చెప్పారు. బ్రాహ్మణుడు వేదరక్షణకై దివిటీని ధరించాలి. ఈ దీపపు వెలుగులను నలుమూలలా ప్రసరింపచేయాలి. మీ నుండి ధనాన్ని తీసుకోవటం వల్ల నేను హితోపదేశం చేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. కనకాభిషేకాలు, పీఠారోహణ ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. ఇక వేదమే లేకపోతే మతం ఎక్కడ? మఠాధిపతి ఎందుకు? వీటిని చేయడానికి బదులు వేదరక్షణకై ఎలాంటి పనులు చేయాలో ఆలోచించండి. అటి కార్యక్రమాలే నాకు నిజమైన కనకాభిషేకం. నగరాలలో భజన కార్యక్రమాలు, జీర్ణాయాలు ఉద్ధరణలు, పురాణ ప్రవచనాలు బాగా సాగుతున్నాయి. అన్నిటికీ మూలమైన వేదమనే వేరును రక్షించకపోతేఎలా? వేదంలోఉన్న వేదాంతానికే చూసి ఆశ్చర్యపడుతున్నారు. పరిశోధనలు చేస్తున్నారు. ఈ సంస్కృతి, ప్రపంచ సంస్కృతికి గల పోలికలను చూసి ఇది అన్ని సంస్కృతులకు మూలమని తెలియపరుస్తున్నారు. అట్టి దీనిని నిర్లక్ష్యం చేస్తే ఎలా? దీనివల్ల స్వామి వారికి వేద రక్షణ పట్ల ఉన్న శ్రద్ధ అర్థమవుతుంది కదా. జన్మనిచ్చిన మాతను, భూమితను, గోమాతను, వేదమాతను అన్నిటినీ నిర్లక్ష్యం చేస్తున్నాం. చివరకు ఏమవుతుందో! దైవమే రక్షించుగాక !



**- రాచమడుగు శ్రీనివాసులు.**

**ఆధ్యాత్మికం**

# మొక్కలకు టీ, కాఫీ !

**తోట లేదా బాల్కనీలో అప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న మొక్క ఒక్కసారిగా ఎదుగుదల ఆగిపోతుంది. ఆకులన్నీ పసుపుగా మారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. ఏమైందో అర్థం కాదు.. నిజానికి ఈ లక్షణాలన్నీ పోషకాలు అందకపోవ డానికి సూచికలు. సహజంగా వాటినెలా అందించొచ్చంటే..**

కాఫీ గింజల్లో నైట్రోజన్, పొటాషియం ఉంటాయి. మొక్క ఎదుగుదల తగ్గుతున్నట్లు గుర్తిస్తే కాస్తంత కాఫీ పొడిని నీటిలో కలిపి మొక్క చుట్టూ చల్లాలి. పొడిని మొదళ్లలో చల్లి కాస్తంత మట్టి కప్పినా సరిపోతుంది. కాఫీ పొడి కీటకాలు దరిచేరకుండానూ కాపాడుతుంది.



**తొక్కలతో..** కూరగాయలు, పండ్ల తొక్కల్లో పొటాషియం, ఇతర మినరల్స్ మెండుగా ఉంటాయి. వీటిని కొద్దిరోజులు మట్టిలో ఉంచి తరచూ కలుపుతుండాలి. ఎరువుగా మారాక కొద్దికొద్దిగా మొక్కకు అందిస్తే సరి. ఆరోగ్యంగా పెరగడమే కాదు.. పూల పరిమాణంలోనూ మంచి మార్పు కనిపిస్తుంది. అలానే, పాడైపోయాయని సోయా చంక్స్‌ని పడేస్తుంటాం కదా! ఈ సారి వాటిని పొడి చేసి మొక్కకు అందించండి. ఆరోగ్యంగా ఎదుగుతుంది.

**టీ పొడితో..** టీ వడకట్టగా వచ్చిన టీ పొడిని పడేయకుండా నీటితో కడిగి ఆరబెట్టాలి. పూర్తిగా ఆరిన తర్వాత పొడి సీసాలో భద్రపరచు కోవాలి. రెండు వారాలకొకసారి చెంచా చొప్పున పొడిని మొక్కకు అందిస్తే చాలు. ఇందులో పుష్కలంగా ఉండే నైట్రోజన్ మొక్కకు అందుతుంది. అలాగే చేపలు, చికెన్‌ను శుభ్రం చేసిన నీటిని చెట్లకు పోసినా మంచిదే మొక్కలు తిరిగి ఏపుగా ఎదుగుతాయి.



# నేటినుంచి విశాఖలో రెండోటెస్ట్



**న్యూఢిల్లీ:** ఐదు టెస్టుల సిరీస్‌లోభాగంగా విశాఖ వేదికగా శుక్రవారంనుంచి భారత్ ఇంగ్లండ్ రెండోటెస్టు మొదలవుతోంది. సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేస్తుందనుకున్న టీమిండియాకు తొలిటెస్టులో బిగ్‌షాక్ తగిలింది. సీనియర్ ఆటగాళ్లు కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా గాయాలతో రెండోటెస్టుకు దూరం అయ్యారు. ఈక్రమంలో యువ బ్యాటర్లతో రోహిత్‌శర్మ జట్టు ఆటతీరుపై ఆసక్తిపెరిగింది. సీనియర్ మాజీక్రికెటర్ హర్భజన్‌సింగ్ రెండోటెస్టులో భారత తుదిజట్టును అంచనావేసాడు. రజత్ పటీదార్‌ను కాకుండా సర్ఫరాజ్‌ఖాన్ జట్టులోకి వస్తాడని అన్నారు. జడేజాస్థానంలో వాషింగ్టన్‌సుందర్ తుదిజట్టులో చోటు సాధిస్తాడన్నాడు. కోహ్లీస్థానంలో రజత్, రాహుల్‌ప్లేస్‌లో సర్ఫరాజ్, జడేజా స్థానంలో సుందర్, సౌరభ్‌కుమార్‌లు జట్టులోకి వచ్చారు. హర్భజన్ అంచనాజట్టులో రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్‌ఖాన్, వాషింగ్టన్‌సుందర్, కెఎస్‌భరత్, అక్షర్‌పటేల్, రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్‌బుమ్రా, కుల్దీప్ యాదవ్,మ హ్మద్‌సిరాజ్‌లుగా అంచనావేసాడు. అయితే భారత్ సెలక్షన్‌కమిటీ జట్టు ప్రకారంచూస్తే రోహిత్‌శర్మ జైస్వాల్, రజత్‌ఫటీదార్, శుబ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సర్ఫరాజ్‌ఖాన్, కెఎస్‌భరత్, ధృవ్‌జురెల్, వాషింగ్టన్‌సుందర్, సౌరభ్‌కుమార్, కుల్దీప యాదవ్, అక్షర్‌పటేల్, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్‌సిరాజ్, జస్‌ప్రీత్‌బుమ్రా, ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్‌లుంటారు.

## ప్రోలీగ్ హాకీ టోర్నీకోసం
# భారత్ హాకీటీమ్ రెడీ




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ హాకీ ప్రోలీగ్‌కోసం హాకీ ఇండియా శక్తివంతమైన టీమ్ తయారుచేసింది. భువనేశ్వర్, రూర్కెలాలో జరిగే ఈ టోర్నీకోసం 24 మందితోకూడిన పురుషుల బృందాన్ని ఎంపిక చేసింది. ఇద్దరు గోల్‌కీపర్లు, ఏడుగురు డిఫెండర్లు, ఎనిమిది మంది మిడ్‌ఫీల్డర్లు, ఏడుగురు ఫార్వర్డ్స్‌తో కూడినస్క్వాడ్‌ను గురువారం ప్రకటించింది. హర్మన్‌ప్రీత్‌సింగ్ కెప్టెన్‌గా, హార్థిక్‌సింగ్ వైస్ కెప్టెన్‌గా ఉన్న ఈ బృందంలో హరిజీత్‌సింగ్ హుందాల్, విష్ణుకాంత్‌సింగ్‌లు చోటు దక్కించుకున్నారు. లీగ్‌లో టీమిండియా బలమైన స్పెయిన్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, ఐర్లాండ్‌తో తలపడనుంది. పారిస్ ఒలింపిక్స్ నేపథ్యంలో నెదర్లాండ్స్‌కు చెందిన హెర్మన్ క్రూయిస్ ఈమధ్యే హైపెర్ఫార్మెన్స్‌కోచ్‌గా నియమించారు. పూర్తి జట్టుపరంగాచూస్తే గోల్ కీపర్లుగా శ్రీజేష్‌పరట్టు రవీంద్రన్, కృష్ణన్ బహుదూర్‌పాఠక్‌లుంటారు. డిఫెండర్లుగా జర్మన్‌ప్రీత్‌సింగ్, సుమత్ జుగ్‌రాజ్‌సింగ్, అమిత్ రోహిదాస్, హర్మన్‌ప్రీత్‌సింగ్, వరుణ్‌కుమార్, సంజయ్, విష్ణుకాంత్‌సింగ్‌లుంటారు. మిడ్ ఫీల్డర్లుగా హార్థిక్‌సింగ్, వివేక్‌సాగర్‌ప్రసాద్, మన్‌ప్రీత్‌సింగ్, నీలకంఠ శర్మ, షంషేర్‌సింగ్; రాజ్‌కుమార్‌పాల్, రవిచంద్రసింగ్‌లుంటారు. ఫార్వార్డ్స్‌గాఈ లలిత్‌కుమార్ ఉపాధ్యాయ్, మందీప్‌సింగ్, గుర్జంత్‌సింగ్, సుఖ్‌జీత్‌సింగ్, అభిషేక్, ఆకాశ్‌దీప్‌సింగ్, అరైజీత్‌సింగ్‌లు ఎంపికయ్యారు. తొలి ఎడిషన్‌లో భువనేశ్వర్‌లో ఫిబ్రవరి 10నుంచి 16వ తేదీవరకూ మ్యాచ్‌లు జరుగుతాయి. తొలిమ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్‌సేన స్పెయిన్‌తో ఉంటుంది. తర్వాత ఫిబ్రవరి 19 నుంచి రూర్కెలలో టోర్నీ ఉంటుంది. ఫిబ్రవరి 25న ఫైనల్ మ్యాచ్‌జరుగుతుంది.




## టెస్ట్‌సిరీస్‌లో టీమిండియాకు
# గాయాల బెడద

### మూడోటెస్టుకు అయినా జడేజా రాక కష్టమే!

**న్యూఢిల్లీ:** స్వదేశంలో ఇంగ్లండ్‌తోజరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియాకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. గాయాలకారణంగా కీలక ఆటగాళ్లు ఒక్కొక్కరుగా ఈ సిరీస్‌కు దూరం అవుతున్నారు. తొలి టెస్ట్ సందర్భంగా గాయపడిన స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా మూడో టెస్టుకు కూడా దూరం అవుతున్నట్లు తెలుస్తోంది. జడు గాయం తీవ్రమైనదని పూర్తిగా కోలుకునేందుకు కనీసం నాలుగునుంచి ఎనిమిది వారాల సమయం పడుతుందని తెలిపింది. జడ్డూ ఒకవేళ రాంచీలో జరిగే నాలుగోటెస్టునాటికి కోలుకుంటే అది అద్భుతమేనని చెపుతున్నారు. మరోవైపు మూడోటెస్ట్‌నుంచ ఇ అందుబాటులో ఉంటాడనుకున్న స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీనుంచి కూడా ఇప్పటివరకూ ఎలాంటి సమాచారం లేదనితెలుస్తోంది. కోహ్లీప్రస్తుతం విదేశాల్లో ఉన్నట్లు వినవస్తోంది. విరాట్‌నుంచి సమాచారం లేకనే మూడుటెస్టులకోసం టీమిండియా జట్టు ప్రకటన వాయిదాపడింది. స్టార్‌పేసర్ మహ్మద్ షమీ రికవరీపైనా అప్‌డేట్‌లేదు. పరిస్థితినిచూస్తే షమీ మొత్తం సిరీస్‌కే అందుబాటులో వచ్చేలా లేదు. చికిత్సకోసం షమీ లండన్‌లో ఉన్నాడు. తొలిటెస్టులో గాయపడిన ఆటగాడు కెఎల్‌రాహుల్ మాత్రం మూడో టెస్టునుంచి అందుబాటులోకి వస్తున్నట్లు ఎన్సీఏ వర్గాలుచెపుతున్నాయి. రెండో టెస్టుకు వేదిక అయిన వైజాగ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుందని అంచనావేస్తున్న భారత్ ఈ మ్యాచ్‌లో భారీ ప్రయోగాలకు శ్రీకారంచుడుతోంది. ఈమ్యాచ్‌లో టీమిండియా నలుగురు స్పిన్నర్లతో బరిలోకి దిగనుంది. ఇదే జరిగితే టీమిండియా బుమ్రా ఒక్కడితో బరిలోకి దిగి సిరాజ్‌ను బెంచ్‌కు పరిమితంచేస్తుంది.



## అండర్19 ప్రపంచకప్‌లో
# యువభారత్ రికార్డ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా గడ్డపై జరుగుతున్న అండర్ 19 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు దూసుకుపోతోంది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోమూడు విక్టరీలు సాధించింది. 200 పరుగుల తేడాతోనే మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గింది. దాంతో టోర్నీ చరిత్రలో ఈఫీట్‌సాధించిన తొలిజట్టుగా యువభారత్ రికార్డుసాధించింది. సూపర్‌సిక్స్‌లోభాగంగా న్యూజిలాండ్‌పై ముషీర్‌ఖాన్ వరుసగా రెండో సెంచరీతో చెలరేగాడు. అనంతరం బౌలర్లు సైమీకకుమార్ పాండే 19 పరుగులిచ్చి నాలుగు వికెట్లు, రాజ్ లింబ్లానీ 17 పరుగులిచ్చి రెండు వికెట్లుతో విజృంభిం చడంతో కివీస్‌ను 214 పరుగుల తేడాతో మట్టికరిపించింది. అండర్19 ప్రపంచకప్‌లో ఉదయ్ సహారన్ నాయకత్వంలోని భారత జట్టు ఆల్‌రౌండ్‌షోతో రఫ్ఫాడిస్తోంది. తొలుత బ్యాటుతో బాదేసి తర్వాత బంతితో ప్రత్యర్థిజట్లపనిపడుతోంది. ఐర్లాండ్‌పై 201 పరుగుల తేడాతో గెలిచింది. పసికూన అమెరికాను ఒక ఆట ఆడేసింది. 201పరుగుల తేడాతో గెలిచింది. ఫేవరేట్ కివీస్‌పై విజయంతో టీమిండియా గ్రూప్ ఏలో టాప్‌లో ఉంది. ఇక శుక్రవారం జరిగే పోరులో ఉదయ్ సహారన్‌సేన నేపాల్‌ను ఢీకొంటోంది. ఆమ్యాచ్‌లో గెలిస్తే ఎనిమిది పాయింట్లతో సెమీస్‌కు మరింత చేరువైంది. ఇక నాలుగు మ్యాచ్‌లో మూడు సెంచరీలు, ఒక అర్థసెంచరీ బాదిన ముషీర్‌ఖాన్ 325 పరుగులతో టోర్నీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కెప్టెన్ ఉదయ్ సహరన్ 208 పరుగులతో ఐదోస్థానంలో ఉన్నాడు. ఇక బౌలర్ల జాబితాలో స్పిన్నర్ సౌమీ పాండే 12 వికెట్లతో అగ్రస్థానంలో నిలిచాడు.

## బడ్జెట్‌ప్రసంగంలో ప్రజ్ఞానంద్ ప్రస్తావన



**న్యూఢిల్లీ:** యువతక్రీడల్లో కొత్త అధ్యాయాలు సృష్టిస్తున్నందుకు దేశం గర్విస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2023లో ప్రస్తుతప్రపంచ చెస్ ఛాంపియన్ కార్ల్‌సన్‌కు భారత్‌నంబర్‌వన్ ఆటగాడు ప్రజ్ఞానంద గట్టిపోటీ నిచ్చాడని కొనియాడారు. మధ్యంతర బడ్జెట్ నప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి క్రీడారంగంపై పలు విషాలు మాట్లాడారు. మనయువత క్రీడల్లో కొత్త రికార్డులు నెలకొల్పుతున్నందుకు దేశం గర్విస్తోందని 2023లో ఆసియా ఆసియా పారాగేమ్స్‌లో మన ఆటగాళ్లు అత్యధిక పతకాలు సాధించారని అన్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నదని ప్రపంచ చెస్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌లో ప్రజ్ఞానంద మాగ్నస్ కార్ల్‌సన్‌కు గట్టిపోటీ ఇచ్చారు. 20109లో దేశంలో చెస్ గ్రాండ్‌మాస్టర్లు 20 మంది ఉండగా 2023లో ఆ సంఖ్య 80కి చేరిందని కేంద్ర మంత్రి అన్నారు. 2024లో టాటా స్టీల్‌చెస్ టోర్నీలో చైనా ఆటగాడు లిరెన్‌ను ఓడించిన ప్రజ్ఞానంద విశ్వనాథన్ ఆనంద్‌ను అధిగమించి భారత నెంబర్‌వన్ ర్యాంకు ఆటగాడిగా నిలిచాడు. 12 ఏళ్లకే గ్రాండ్‌మాస్టర్ అయిన ఆతడు ప్రపంచంలో రెండో అతిపిన్న వయస్కుడైన గ్రాండ్ మాస్టర్‌గా రికార్డుసాధించాడు. భారతక్రీడాకారులు 2023 ఆసియాగేమ్స్‌లో 107 పతకాలు ఆసియా పారాగేమ్స్‌లో 111 పతకాలను సాధించి సత్తాచాటాడు.

# పన్ను శ్లాబులు యధాతథం..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎన్నికల ముందు తాత్కాలిక బడ్జెట్‌లో పన్ను విధానాల్లో మార్పుల జోలికి ఆర్థిక మంత్రి వెళ్లలేదు. ఆదా యపు పన్ను కొత్త విధానంలో వారికి రూ.7 లక్షల వరకు ఎటువంటి పన్ను ఉండదని పునరుద్ఘాటించారు. ఇది 2013-14లో రూ.2.2 లక్షలుగా ఉందని గుర్తుచేశారు. కార్పొరేట్ పన్నును దేశీయ కంపెనీలకు 30శాతం నుంచి 22 శాతానికి, కొన్ని రకాల తయారీ రంగ సంస్థలకు 15శాతానికి తగ్గించినట్లు వెల్లడించారు. ప్రజల సగటు వాస్తవిక ఆదాయం 50శాతం పెరిగినట్లు చెప్పారు. ప్రత్యక్ష పన్నులకు సంబంధించి వివాదాస్పద డిమాండ్ నోటీసులు అందు కొన్న వారికి ఊరటనిచ్చారు. 2009-10 మధ్య రూ.25వేల వరకు విలువైన డిమాండ్ నోటీసులను ఉపసంహరిచుకొన్నారు. 2010-11 నుంచి 2014-15 ఆర్థిక సంవత్సరాల మధ్య రూ.10వేల వరకు చెల్లించాలని జారీ అయిన నోటీసులను రద్దుచేశారు. దీంతో



దాదాపు కోటి మంది లబ్ధి పొందనున్నట్లు ఆమె తెలిపారు. వ్యాపారాలను సరళతరం చేయడానికి ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ఆదాయపు పన్ను రిఫండ్ సమయాన్ని తమ ప్రభుత్వం గణనీయంగా తగ్గించిందని ఆర్థిక మంత్రి వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పన్ను వసూళ్ల రూ.26.02 లక్షల కోట్లుగా అంచనా వేసినట్లు నిర్మలమ్మ తెలిపారు. జీఎస్‌టి పన్ను బేస్ రెండింతలు పెరిగిందని, ఈ యేడాది జీఎస్‌టి నెలవారీ సగటు వసూళ్ల దాదాపు రెట్టింపు పెరిగి రూ.1.66 లక్షల కోట్లకు చేరుకుందని సీతారామన్ తెలిపారు. దిగుమతి సుంకాలతో సహా ప్రత్యక్ష, పరోక్ష పన్నులలో పన్ను రేట్లలో ఎటువంటి మార్పులు ఉండబోవని పేర్కొన్నారు. చివరిగా సామాన్య పన్ను చెల్లింపుదారులు ఎన్నాళ్ల నుంచో ఎదురుచూస్తున్న పన్ను మినహాయింపు పెంపు అంశాన్ని నిర్మలమ్మ తోసిపుచ్చారు. ఆదాయపు పన్ను శ్లాబులు యధాతథంగా కొనసాగుతాయని తేల్చి చెప్పారు. అయితే పన్ను చెల్లింపు విధానాన్ని రానున్న కాలంలో మరింత సులభతరం చేస్తామని వెల్లడించారు.

# మార్కెట్లపై ప్రభావం లేని బడ్జెట్

### సెన్సెక్స్, నిఫ్టీలకు తప్పని నష్టాలు



**ముంబయి, ఫిబ్రవరి 1:** ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ప్రభావం స్టాక్ మార్కెట్లపై ఎంతమాత్రం చూపించలేదు. బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు స్వల్పనష్టాలనే చవిచూసాయి. పార్లమెంటులో ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత బ్యాంకింగ్, ఆర్థిక, బీమారంగాల షేర్లు పెరుగుతాయని భావించారు. కానీ అంతంతమాత్రంగానే నడిచాయి. నిఫ్టీ 21,700 స్థాయికి దిగువననే నమోదుకాగా ఒకదశలో 21,832.95 పాయింట్లవద్ద నడిచింది. ఫిబ్రవరి ఫ్యూచర్స్ ఆప్షన్స్ సిరీస్ పరిమితులు ముగుస్తుండటంతో సెన్సెక్స్ 106.81 పాయింట్లు నష్టపోయి 71,645.30 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 28.25 పాయింట్లు నష్టానికి 21,697.45 పాయింట్ల మధ్య ముగిసింది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచి 0.40శాతం, స్మాల్‌క్యాప్ సూచి 0.22 శాతం నష్టపోయింది. మొత్తంగా చూస్తే మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంక్ సూచి 3.11 శాతం పెరిగింది. నిఫ్టీ ఆటో సూచి 0.53శాతం, నిఫ్టీ బ్యాంకు సూచి 0.42శాతం నిఫ్టీ 50 సూచీల్లో పెరుగుదల నమోదుచేసాయి. అలాగే మీడియా సూచి 1.09శాతం, మెటల్ సూచి 1.03శాతం, నిఫ్టీ రియాల్టీసూచి 0.94శాతం నష్టపోయాయి. బడ్జెట్‌లో ఆర్థిక లోటు 5.1శాతంగా ఉంటుందని అంచనా వేసారు. అంతేకాకుండా మార్కెట్ల నుంచి 14.13లక్షల కోట్లు సమీకరించాలని, నికరంగా 11.75 లక్షల కోట్లు సమీకరించాలని బడ్జెట్‌లో పొందుపరిచారు. అలాగే క్యాపెక్స్‌పై 11 లక్షల కోట్ల వరకూ ఖర్చు చేయాలని నిర్ణయించడం వల్ల నిరుద్యోగ సమస్యకు విరుగుడు కనిపిస్తుందని, ఉపాధి కల్పన పెరిగి మౌలికవనరుల రంగం వృద్ధిలోకి వస్తుందని చెపుతున్నారు. మొత్తంగాచూస్తే కేవలం తాత్కాలిక బడ్జెట్ కావడం వల్లనో ఏమో కానీ నిర్మలమ్మ బడ్జెట్ ఇన్వెస్టర్లు, కార్పొరేట్లకు అంతగా రుచించలేదని తెలుస్తోంది.

# ప్రపంచమార్కెట్లతో పోటీకోసం ఎంఎస్ఎంఇకి శిక్షణ

**ముంబై, ఫిబ్రవరి 1:** ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా ఎంఎస్ఎంఇలకు శిక్షణ అందించాలని కేంద్రం నిర్ణయించింది. ఇది చిన్నపరిశ్రమల ఆదాయ వృద్ధిని సులభతరం చేయడం ముఖ్యమని సీతారామన్ అన్నారు. పెట్టుబడి అవసరాలను తీర్చడానికి, ప్రభుత్వం ఆర్థిక రంగాన్ని సిద్ధం చేస్తుందని నిర్మలమ్మ పేర్కొన్నారు. ఇదే క్రమంలో అంగన్‌వాడీలు, ఆశావర్కర్లకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వర్తింపచేస్తున్నట్లు నిర్మలమ్మ పేర్కొన్నారు. అలాగే 9-18 యేళ్ల బాలికలు సర్వైకల్ కేన్సర్ బారినపడకుండా ఉచితంగా టీకా సౌకర్యాన్ని అందిస్తామని పేర్కొన్నారు. అలాగే రూఫ్ టాప్ సోలార్ పాలసీ కింద కోటీ ఇళ్లకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. రానున్న 5 యేళ్లలో పిఎం ఆవాస్ యోజన కింద 2 కోట్ల నూతన ఇళ్లను నిర్మించనున్నట్లు నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.




స్టార్టప్ ఇండియా కార్యక్రమం ద్వారా యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల్లో ఒడుదుడుకులు ఉన్నప్పటికీ, భారత్ స్థిరత్వాన్ని కొనసాగిస్తోందని నిర్మలమ్మ పేర్కొన్నారు. 50యేళ్ల వడ్డీరహిత రుణ సాంకేతిక పరిజా'నంతో కూడిన వృద్ధితో రూ.1లక్షల కోట్ల కార్పస్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది దీర్ఘ కాలానికి రుణాలను తక్కువ వడ్డీ, నిల్ వడ్డీరేట్లకు అందించబడుతుందని వెల్లడించారు. ఇది సూర్యోదయ డొమైన్‌లలో పరిశోధన, ఆవిష్కరణలను గణనీయంగా పెంచడానికి ప్రైవేట్ రంగాలను ప్రోత్సహిస్తుందన్నారు.

# అదానీ నికరలాభం రూ.1,888 కోట్లు


**ముంబై, ఫిబ్రవరి 1:** అదానీ ఎంటర్‌ప్రైజెస్ మూడోత్రైమాసికంలో నికరలాభాలు 1888 కోట్ల రూపాయలుగా నమోదయింది. రాబడులు కూడా 6.5శాతం పెరిగాయి. మూడో త్రైమాసికంలో నికరలాభాలు రెండురెట్లు పెరిగాయని కంపెనీ ప్రకటించింది. బొగ్గుట్రేడింగ్, కొత్త ఎనర్జీ డివిజన్లపరంగా లాభాలు నమోదయ్యాయి. కంపెనీ సమిష్టి నికరలాభం 1888 కోట్లుగా ఉంది. అంతకు ముందు ఏడాది ఇదే కాలంలో 8.2 బిలియన్ డాలర్లుగా నమోదు చేసింది. రాబడులపరంగాచూస్తే, పన్నులు,తరుగుదలకు ముందు దాని బొగ్గు ట్రేడింగ్ బిజినెస్ 70శాతం పెరిగి 1464 కోట్లకు చేరింది. అదానీన్యూ ఎనర్జీ ఎబిడిటా 194 శాతం పెరిగి 673 బిలియన్ రూపాయలుగా నమోదయింది. భారీ మార్జిన్లు, పరిమాణంపరంగా బొగ్గుపరంగానే ఎక్కువవచ్చాయి. మొత్తం వ్యయంకూడా ఒకటిశాతం పెరిగాయి. రాబడులపరంగా చూస్తే 6.5శాతం పెరిగి 28,336 కోట్ల రూపాయలుగా నమోదయ్యాయి. అదానీఎంటర్‌ప్రైజెస్‌తో కూడిన అదానీ గ్రూప్‌కంపెనీలు హిండెన్‌బర్గ్ సర్వే నివేదికల తర్వాత భారీగా పెరిగాయి. కంపెనీ రాబడులు అంతకు ముందు 147బిలియన్ డాలర్లు ఆవిరిఅయినప్పటికీ మార్కెట్‌విలువలపరంగా వెంటనే రికవరీఅయ్యాయి. కంపెనీ షేర్లు ఇప్పటి కీ దిగువనే ఉన్నాయి.

# గోద్రెజ్ కన్స్యూమర్ షేర్లు జంప్

**ముంబై, ఫిబ్రవరి 1:** ప్రముఖ ఎఫ్‌ఎంసిజి మేకర్ అయిన గోద్రెజ్ కన్స్యూమర్‌ప్రోడక్ట్స్ షేర్లు గురువారం భారీగా పెరిగాయి. దాదాపు 11శాతం పెరిగి ఆల్‌టైమ్‌గరిష్టానికి చేరుకున్నాయి. ప్రస్తుతం రూ.1,299 వద్ద ట్రేడయ్యాయి. కంపెనీ డిసెంబర్ త్రైమాసిక ఫలితాలు బాగా ఉండడంతో షేర్లలో పెరుగుదల కనిపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. కంపెనీ తన ఆర్థిక ఫలితాలను బుధవారం విడుదల చేసింది. భారతీయ వ్యాపారంలో బలమైన వాల్యూమ్ పెరుగుదల కారణంగా గత యేడాది కాలంలో రూ.546 కోట్ల నుంచి 2024లో దాని ఏకీకృత నికర లాభం రూ.581 కోట్లకు పెరిగింది. అంటే 6.41శాతం వృద్ధి సాధించింది. కన్సాలిడేటెడ్ వాల్యూమ్ 8శాతం వృద్ధి నమోదు చేసింది. భారత దేశ వ్యాపార విభాగంలో గణనీయమైన పరిమాణంలో 12శాతం పెరుగుదల కనిపించింది. అమ్మకాలలో సంవత్సరానికి 9శాతంవృద్ధి నమోదుచేసింది. ఇండోనేషియాలో వాల్యూమ్, అమ్మకాలు వరుసగా 9శాతం, 8శాతం పెరిగాయి. లాటిన్ అమెరికా, సార్క్‌లలో అమ్మకాలు 45శాతం క్షీణించాయి.

# బడ్జెట్ సహా భారత్ ఆర్థిక వ్యవస్థ ఓకే: ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన బడ్జెట్ ప్రవేశపెట్టే అంకం పూర్తైంది. గతంలో మాదిరిగా కాకుండా కేవలం గంట వ్యవధిలోనే కేంద్ర ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని ముగించారు. అయితే దీని ప్రారంభానికి ముందు భారత ఆర్థిక వ్యవస్థపై ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశావహ కామెంట్స్ చేశారు. కొవిడ్-19 ప్రభావాన్ని ఇండియా పూర్తిగా అధిగమించినట్లు ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్, భారత ప్రభుత్వ మాజీ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ కెవి సుబ్రమణియన్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఆయా దేశాలు చేసిన ఖర్చు వల్ల ద్రవ్యోల్బణ సమస్య ఏర్పడినట్లు గుర్తుచేశారు. దీనికి తోడు వడ్డీరేట్లు తగ్గించడం వల్ల గ్లోబల్ ఎకానమీ ఇంకా కోలుకోలేదన్నారు. అయితే ఇండియా మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేస్తున్నట్లు చెప్పారు. 2024-25 బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ కనుక పెద్దమొత్తంలో మార్పులు ఉండకపోవచ్చన్నారు.



7.3 శాతం వృద్ధి రేటుకు అవకాశంతో ఆర్థిక వ్యవస్థ మంచి స్థితిలో ఉంది. కాబట్టి ప్రభుత్వం ఇప్పటి వరకు అనుసరించిన విధానాలవైపేమొగ్గుచూపుతుందని భావిస్తున్నట్లుతెలిపారు. అయితే మహిళల కోసం ఏవైనా చర్యలు తీసుకుంటే బావుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ధరలు దిగిరావచ్చు. ద్రవ్యలోటు తగ్గుముఖం పడుతోంది. కరెంట్ ఖాతా లోటు మంచి స్థితిలో ఉంది. ద్రవ్యోల్బణం కూడా అదుపులోనే ఉంది.

# వాణిజ్యం

## ఖాతాల్లో ఉన్న డబ్బుపై ఎలాంటి ప్రభావం ఉండదు: పేటిఎం

**ముంబై, ఫిబ్రవరి 1:** వినియోగదారుల నుంచి డిపాజిట్లు స్వీకరింకుండా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విధించిన ఆంక్షల వల్ల తమ వార్షిక కార్యకలాపాల లాభంపై రూ.300-500 కోట్ల మేర ప్రభావం ఉంటుందని పేటికం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ (పిపిబిఎల్) గురువారం వెల్లడించింది. అయినప్పటికీ రానున్న కాలంలో కంపెనీ లాభదాయకతను మెరుగుపరిచేందుకు చేస్తున్న కృషి కొనసాగుతుందని తెలిపింది. తాజా వ్యవహారంపై పేటిఎం బ్రాండ్ మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ వివరణ ఇచ్చింది. (ఒసిఎల్) ఆర్థిక సేవల సంస్థగా ఒసిఎల్ కస్టమర్లకు వివిధ చెల్లింపుల సాధనాలను అందిస్తోంది. అందుకోసం పేటిఎం పేమెంట్స్ సహా పలు బ్యాంకులతో కలిసి పనిచేస్తోంది. తాజా ఆంక్షల నేపథ్యంలో మా పథకాలు, ప్లాన్లనన్నింటినీ ఇతర భాగస్వామ్య బ్యాంకులకు బదిలీ చేస్తాం. ఇకపై పిపిబిఎల్‌తో కాకుండా కేవలం ఇతర బ్యాంకులతో మాత్రమే పని చేస్తాం అని తెలిపింది. ఆర్‌బిఐ ఆదేశాలను అమలు చేసేందుకు పిపిబిఎల్ అన్ని రకాల చర్యలు తీసుకుంటోంద ని వెల్లడించింది.



ఆర్‌బిఐ తాజా ఆంక్షల వల్ల పొదుపు ఖాతాలు, వ్యాలెట్లు, ఫాస్టాగ్, ఎన్‌సి ఎంసి ఖాతాల్లో ఉన్న డిపాజిట్లపై ఎలాంటి ప్రభావం ఉండదని ఒసిఎల్ స్పష్టం చేసింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న సొమ్మును నిస్సంకోచంగా వినియోగించుకోవచ్చని తెలి పింది. ఆన్‌లైన్‌లో వ్యాపారులకు సేవలందించే పేటిఎం పేమెంట్ గేట్‌వే బిజినెస్ ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగుతుందని వెల్లడిం చింది. పేటిఎంక్యూఆర్, పేటిఎం సౌండ్‌బాక్స్, పేటిఎం కార్డ్ మెషీన్ కార్యకలాపాలు కూడా యధావిధిగా కొనసాగుతాయని పేర్కొంది. రుణ మంజూరు, బీమా పంపిణీ, ఈక్విటీ బ్రోకింగ్ సేవలతో పిపిబిఎల్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు 2024 ఫిబ్రవరి 29 తర్వాత నుంచి డిపాజిట్లను స్వీకరించకూడదని ఆర్‌బిఐ ఆదేశించిన విషయం విదితమే. వినియోగదార్ల ఖాతాలు, ప్రీ పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్‌లు, వాలెట్‌లు, ఫాస్ట్‌ట్యాగ్‌లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్‌సిఎంసి) కార్డులు తదితరాల్లో క్రెడిట్ లావాదేవీలు లేదా టాప్‌అప్‌లు కూడా అప్పటి నుంచి చేయకూడదని స్పష్టం చేసింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.